PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 266 | విజయవాడ, శనివారం 29 ఏప్రిల్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Saturday 29 April 2023 | Rs

మడ అడవులకు రక్షణ కరువు

- కాకినాడలో ఇళ్ల స్థలాల కోసం 58 ఎకరాల ధ్వంసం
- పునరుద్ధరించాలన్న ఎన్‌జిటి ఆదేశాలు బేఖాతరు

లోపలి పేజీలో..

న్యాయం జరిగే వరకు వెనక్కితగ్గం

- రెజ్లర్లు స్పష్టం
- రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు
- సోషల్ మీడియాలో పెరుగుతున్న మద్దతు

లోపలి పేజీలో..

చిన్న పరిశ్రమలకు
గడ్డుకాలం



- ప్రోత్సాహకాలకు తిలోదకాలు
- రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకుంటున్న ఎంఎస్ఎంఇలు

కార్పొరేట్లు కోట్లు కొల్లగొట్టి విదేశాలకు పరారవుతున్నా మోడీ ప్రభుత్వంలో చలనం కనిపించటంలేదు. మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా ఇలా పేర్లు మారుస్తూ కాలాన్ని దాటేస్తోంది. సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు కేంద్రం మాత్రం చేయూత నివ్వటంలేదు. కరోనాకు ముందు.. కరోనా తర్వాత చిన్నపరిశ్రమలు మరింతగా చితికిపోతున్నాయి. ఎంతో మేథోశక్తి ఉండి కూడా తమ సంస్థలను నడుపుకోలేక మూసివేసుకోవాల్సిన దుస్థితి. కేంద్రంలోని బిజెపి సర్కారు మాత్రం ప్రోత్సాహకాలు..అదిగో..ఇదిగో అంటూ మభ్యపెడుతోంది. యువపారిశ్రామిక వేత్తల్ని నిరాశ పరుస్తోంది. దీంతో.సుమారు 70వేలకు పైనే ఎంఎస్ఎంఈ లు రద్దు చేసుకున్నాయి.

న్యూ ఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. చిన్న పరిశ్రమలను పెద్ద మనస్సుతో చూస్తున్నామని.. భారీగా ప్రోత్సాహకాలు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగులుతున్నాయి. వెంటాడుతోన్న ఆర్థిక మాంద్యం భయాలకు తోడు చిన్న పరిశ్రమల ప్రోత్సాహకాలకు కేంద్ర ప్రభుత్వం తిలోదకాలిస్తోంది. ఫలితంగా వేలాది సంస్థలు మూతపడుతున్నాయి. దేశంలో 6.3 కోట్ల మంది ఎంఎస్ఎంఇలపై ఆధారపడి జీవిస్తున్నారు. జిడిపిలో ఈ రంగం దాదాపు 33 శాతం వాటా కలిగిఉంది. దేశంలోని మొత్తం శ్రామికశక్తిలో 23 శాతం మందికి ఉపాధిని కల్పిస్తోంది. ఇంత ప్రాధాన్యత కలిగిన ఎంఎస్ఎంఇలకు చేయూత నివ్వకుండా కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపుతోందని పలు గణాంకాలు తెలియజేస్తున్నాయి.

ఎంఎస్ఎంఇల రిజిస్ట్రేషన్, ఆర్థిక మద్దతును అందించడానికి వీలుగా కేంద్రం 2020 జులైలో ఉద్యమ్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఇది ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి), వస్తు సేవల పన్ను నెట్‌వర్క్ (జిఎస్‌టిఎన్) తోనూ అనుసంధానమై ఉంటుంది. ఉద్యమ్ పోర్టల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దేశంలో దాదాపు 73,576 ఎంఎస్ఎంఇలు తమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకున్నాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) శాఖ సహాయ మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ ఇదే విషయాన్ని ఇటీవల రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వంగా తెలిపారు.

మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. మొత్తం 1,57,89,528 ఎంఎస్ఎంఇలు పోర్టల్‌లో నమోదయ్యాయి. ఇందులో దాదాపు 1,52,18,776 యూనిట్లు సూక్ష్మ, 4,60,858 చిన్న, 41,078 మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో రిజిస్టర్ అయిన ఆయా సంస్థలు కోట్లాది మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. ఎక్కువగా తయారీ, సేవా రంగాల్లోని సంస్థలు ఉన్నాయి. ఇవి మూలధన లభ్యత సవాళ్లను ఎదుర్కొంటున్నాయి.

తొక్కేస్తున్న కార్పొరేట్ సంస్థలు

ఉద్యమ్ పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ల ఉపసంహరణలు ఆందోళన కలిగించే అంశమని భారత ఎంఎస్ఎంఈ ఫోరమ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు చిన్న సంస్థలను తొక్కేస్తున్నాయని, ప్రమాదపుటంచులకు నెట్టివేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలసీలు పెద్ద కంపెనీలకే అనుకూలంగా ఉన్నాయన్నారు. యూనిట్ల, యాజమాన్యంలో మార్పునకు తోడు ప్రభుత్వం నుంచి పెద్ద ప్రయోజనాలు లేకపోవడంతో అనేక సంస్థలు తమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకుంటున్నాయని ప్రైమస్ పార్ట్‌నర్స్ కో-ఫౌండర్ కనిష్క్ మహేశ్వరి పేర్కొన్నారు. సమస్యలను గుర్తించి ఈ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నిర్దిష్ట జోక్యం చాలా అవసరమన్నారు.

ఎంఎస్ఎంఈలు అధికంగా రద్దు లేదా ఉపసంహరణలో మహారాష్ట్ర టాప్‌లో ఉంది. ఆ రాష్ట్రం నుంచి 17,574, తమిళనాడు 6,570, ఉత్తరప్రదేశ్ 6,265, గుజరాత్ 6,115, రాజస్థాన్ 5,260 చొప్పున లైసెన్సులు రద్దయ్యాయి. ఎంఎస్ఎంఈలు పెద్ద సంస్థల డిమాండ్లను తీర్చడానికి నిరాకరిస్తే వాటితో కలిసి పనిచేయాలని బెదిరిస్తున్న దాఖలాలు ఉన్నాయి. 2022-23 బడ్జెట్‌లో మోడీ సర్కార్ ఎంఎస్ఎంఇ రంగానికి దాదాపు రూ.22,140 కోట్లు కేటాయిం చింది. క్రితం ఏడాదితో పోల్చితే 42 శాతం అదనం అయినప్పటికీ.. వాటిని ఖర్చు చేయడంలో, మద్దతును అందించడంలో విఫలం అయ్యిందనే విమర్శలున్నాయి. ఆర్థిక వ్యవస్థకు దన్నుగా ఉన్న ఎంఎస్ఎంఇలకు మద్దతును ఇవ్వడం ద్వారా దేశ వృద్ధికి దోహదం చేయవచ్చని నిపుణులు సూచిస్తున్నప్పటికీ.. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయం.

జూన్ 1 నుంచి కాలేజీలు ప్రారంభం

- ఇంటర్ అకడమిక్ క్యాలెండరు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు జూన్ 1 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన అకడమిక్ క్యాలెండరును ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరిబాబు అన్ని జూనియర్ కళాశాలలకూ సర్క్యులర్ ద్వారా శుక్రవారం పంపారు. మే 31తో ప్రస్తుత విద్యాసంవత్సరం వేసవి సెలవులు ముగుస్తాయని పేర్కొన్నారు. కొత్త విద్యాసంవత్సరంలో మొత్తం 302 రోజులుంటాయని, ఇందులో 75 రోజులు సెలవులుగా పేర్కొన్నారు. మొత్తం 227 రోజులు పనిదినాలుగా ఉంటాయన్నారు. అక్టోబరు 19 నుంచి 25 వరకు దసరా సెలవులు ఉంటాయని తెలిపారు. సంక్రాంతి సెలవులు 2024 జనవరి 11 నుంచి 17 వరకు ఉంటాయని పేర్కొన్నారు. ప్రీఫైనల్ పరీక్షలు జనవరి 19 నుంచి 25 వరకు, ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి రెండో వారంలో ఉంటాయని తెలిపారు. పబ్లిక్ పరీక్షలు మార్చి మొదటి వారంలో ఉంటాయని వెల్లడించారు. 2024 మార్చి 28 చివరి పనిదినంగా పేర్కొన్నారు. మార్చి 29 నుంచి మే 31 వరకు వేసవి సెలవులుంటాయని, కొత్త విద్యాసంవత్సరం 2024 జూన్ 1 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.





ఎన్టీఆర్‌కు విగ్రహానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు, రజనీకాంత్, బాలయ్య

ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

అప్పటివరకు పోరాడాలి • శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావుకు భారతరత్న బిరుదు ఇవ్వాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. ఈ అంశంపై తీర్మానం చేసి ఢిల్లీకి పంపిస్తామని చెప్పారు. నిరంతరం ఈ డిమాండ్‌పై పోరాటం చేస్తామన్నారు. ఎన్‌టిఆర్ శత జయంత్యుత్సవాల సభ ఎన్‌టిఆర్ జిల్లా పోరంకిలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా సినీనటులు రజినీకాంత్, బాలకృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వెంకటనారాయణ హాజరవ్వగా, ముఖ్యఅతిథిగా చంద్రబాబు హాజరై ప్రసంగించారు. ఎన్‌టిఆర్ పేరు శాశ్వతంగా గుర్తుండేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్టాచ్యూ ఆఫ్ ప్రైడ్ పేరుతో ఆయన విగ్రహం, మెమోరియల్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. ఆయన స్వగ్రామం నిమ్మకూరును పర్యాటక కేంద్రంగా మారుస్తామన్నారు. వచ్చే మహానాడులో ఇందుకు సంబంధించిన ప్రణాళికను ప్రకటిస్తామన్నారు. ఎన్‌టిఆర్ వ్యక్తి కాదని శక్తి అని, దేశం గర్వించదగిన నేత అని కొనియాడారు. బడుగు, బలహీనవర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. రాజకీయాల్లో ఆయన నుంచే తాను క్రమశిక్షణ నేర్చుకున్నానన్నారు. పేదల కోసం రూ.2లకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టారని, మహిళలకు ఆస్తిలో వాటా కల్పించారని చెప్పారు.

రజినీకాంత్ మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఎన్‌టిఆర్ టిడిపిని స్థాపించారని చెప్పారు. రాజకీయాల్లో చాలా కష్టపడ్డారని తెలిపారు. తనపై ఎన్‌టిఆర్ ప్రభావం మిగతా 7లో

'సుప్రీం' మార్గదర్శకాలకనుగుణంగా
పోలీస్ మాన్యువల్ తాజాపరచాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సుప్రీం కోర్టు మార్గదర్శకాలకనుగుణంగా ఎపిలో పోలీస్ మాన్యువల్‌ను తాజా పరచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులపై వచ్చిన ఫిర్యాదులను విచారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐఎఎస్, ఐపిఎస్‌లతో కమిటీ వేయడాన్ని కంటితుడుపు చర్యగా ఆయన అభివర్ణించారు. పోలీసులపై ఫిర్యాదులను స్వీకరించి, విచారించి, చర్యలు తీసుకోవాలన్న చిత్తశుద్ధే ఉంటే, హైకోర్టు సిట్టింగ్, లేదా రిటైర్డు న్యాయమూర్తితో కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఆ కమిటీకి చట్టబద్ధత కల్పించాలన్నారు. రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఏమి చెబితే, అదే పోలీసులు చేస్తున్నారని విమర్శించారు. ధర్నాలు, నిరసనలు తెలిపేందుకు ఎలాంటి అనుమతులూ ఇవ్వడం లేదని, 144 సెక్షన్ వంటి ఆంక్షలు వంటివి అమలులో ఉంటాయని దుయ్యబట్టారు. చిన్నచిన్న కార్యక్రమాలకు కూడా కేసులు నమోదు చేయడం, ముందస్తు నోటీసులు ఇచ్చి బెదిరింపు చర్యలకు పోలీసులు ఒడిగడుతున్నారని విమర్శించారు.



అర్ధరాత్రి మహిళల ఇళ్లకెళ్లి బెదిరిస్తూ భయకంపితం చేస్తున్నారని అన్నారు. జిఓ నెంబర్ 1తో నిరంకుశ చర్యలకు పాల్పడుతున్నారని, 1861 నాటి బ్రిటిష్ చట్టాన్ని ఇంకా అనుసరిస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా న్యాయవాదులు, పౌరహక్కుల సంఘాలు, రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నా, దాన్ని ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు.

మోడీ, షా ప్రకటనలపై వైసిపి, టిడిపి, జనసేన వైఖరి స్పష్టం చేయాలి

'ఉచితాలు వద్దని ప్రజా సంక్షేమాన్ని, ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేస్తామని రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. అయినా వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు స్పందించటం లేదు. ప్రధాని మోడీ విధానాలన్నింటినీ తాను ఏకీభవిస్తానని, ఆయన విజన్ తనకు నచ్చిందని టిడిపి అధినేత చంద్రబాబు అంటున్నారు. మరోవైపు ప్రధాని మోడీ వ్యతిరేకిస్తున్న ఉచితాలను మిగతా 2లో



తాడోపేడో తేల్చుకుంటాం

- ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలకు పరిష్కారం
- తుది దశ పోరాట షెడ్యూల్ రేపు విడుదల
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

లోపలి పేజీలో..

9న 'జగనన్నకు చెబుదాం'

ఇళ్ల లబ్ధిదారులకు పావలావడ్డీ రుణాలు
కుటుంబ స్థాయిలో గ్రీవెన్సులు
అన్ని స్థాయిల్లోనూ మానిటరింగ్ యూనిట్లు
స్పందనపై సిఎం సమీక్ష



సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మే 9న ప్రారంభించనున్నామని, ఈ పథకం అత్యంత ప్రతిష్టాత్మకమైందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. స్పందన కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ఇప్పటికే అనేకసార్లు సమీక్ష చేశామని, స్పందనకు మరింత మెరుగైన రూపమే ఈ కార్యక్రమమని వివరించారు. వ్యక్తిగత ఫిర్యాదుల పరిష్కారంపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఒకసారి ఫిర్యాదు రిజిస్టర్ చేస్తే దాన్ని అత్యంత జాగ్రత్తగా పరిష్కరించాలని, క్వాలిటీ పెంచాలని, ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తేనే అది సాధ్యమవుతుందని వివరించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వలంటీర్లు ప్రతి ఇంటినీ సందర్శించి 1902 హెల్ప్‌లైన్ గురించి అవగాహన కల్పించాలన్నారు. సిఎం కార్యాలయం నుంచి మండల కార్యాలయం వరకూ ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఉంటుందని, దీనికి సీనియర్ అధికారులు ప్రత్యేకాధికారులుగా ఉంటారని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా ఆయా జిల్లాలను వారు సందర్శించి పర్యవేక్షిస్తారని తెలిపారు. 15 రోజులకోసారి సంబంధిత జిల్లాలను సందర్శించి పర్యవేక్షిస్తారని చెప్పారు. ప్రజలకు నాణ్యంగా సేవలు అందించాలన్నదే దీని లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి కలెక్టరుకు మూడుకోట్ల రూపాయలను తక్షణ నిధులను ప్రభుత్వం ఇస్తుందని వివరించారు. అవసరమైన చోట ఈ డబ్బును ఖర్చు చేయొచ్చుని వివరించారు. వాటిని ఖర్చు చేసే అధికారం కలెక్టర్లకు ఇస్తున్నామని చెప్పారు. పేదలందరికీ ఇళ్ల కార్యక్రమానికి సంబంధించి నిధులకు ఎటువంటి లోటులేదని వివరించారు. 2022-23 సంవత్సరంలో రూ.10,203 కోట్లు ఖర్చు చేశామని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,810 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడా బకాయిలు లేవని వివరించారు. ఇళ్ల నిర్మాణం వల్ల ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, దీన్ని చురుగ్గా ముందుకు తీసుకెళ్లాలని వివరించారు. వేయికిపైగా ఇళ్లు నిర్మిస్తున్న కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇళ్ల లబ్ధిదారులకు పావలావడ్డీ రుణాలు ఇప్పించేలా ముమ్మర చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల లబ్ధిదారులకు పావలా వడ్డీ రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికి 10.03 లక్షల లబ్ధిదారులకు రూ.3,534 కోట్లకు పైగా రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. కలెక్టర్లు, బ్యాంకులతో మాట్లాడి రుణాలు ఇప్పించే కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు. ప్రతి శనివారమూ హౌసింగ్‌డేలా పరిగణించాలన్నారు. ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల్లో 48 వేలమంది పేదలకు సిఆర్‌డిఎ పరిధిలో మే రెండోవారంలో మిగతా 2లో

దిక్కుతోచని అన్నదాతలు

- ఆన్‌లైన్లో కనిపించని పేర్లు
- ఆఫ్‌లైన్లో సేకరించిన ధాన్యానికి చెల్లింపులపై స్పష్టత కరువు



పెదపారుపూడి మండలం పాములపాడు ఆర్‌బికెకి తాళం వేసి అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు (ఫైల్)

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానంతో ధాన్యం అమ్మకాలకు రైతులు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. లక్ష్యం పూర్తయిందనే కారణంతో మిల్లర్లతో ఆఫ్‌లైన్లో కొనుగోలు చేయించిన ధాన్యానికి నగదు చెల్లింపులపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావడం లేదు. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలు ఏప్రిల్ ఒకటో తేదీ తర్వాత ఆన్‌లైన్లో కనిపించడం లేదు. దీంతో, తమ వద్ద మిగిలిన ధాన్యాన్ని ఎలా విక్రయించుకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడికక్కడ నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వంలో స్పందన కానరావడం లేదు. ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయిందనే కారణంతో ఫిబ్రవరి మూడో తేదీ నుంచి మార్చి మూడో తేదీ వరకు నెల రోజులపాటు జిల్లాలో ధాన్యం సేకరణను నిలిపివేసింది. ఆర్‌బికెల్లో ధాన్యం సేకరణ వివరాల నమోదును నిలిపివేసి రైతులు ఆఫ్‌లైన్లో మిల్లులకు తోలుకోవాలని సూచించారు. 15 వేల టన్నుల ధాన్యం ఆఫ్‌లైన్లో మిల్లులకు చేరింది. ఆఫ్‌లైన్ ధాన్యానికి మిల్లర్లే రైతులకు నగదు చెల్లింపులు చేయాలని జిల్లా అధికారులు చెబుతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యానికి ధర లేదనే కారణాన్ని చూపుతూ మిల్లర్లు మద్దతు ధరలో కోత పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం మద్దూరులో 118 మంది రైతులు 850 టన్నులను ధాన్యాన్ని ఆఫ్‌లైన్లో మిల్లులకు తోలారు. 75 కిలోల బస్తాకు రూ.1,530 మద్దతు ధర ఉండగా మిల్లర్లు రైతుకు రూ.1400 మాత్రమే చెల్లించగలమని తహశీల్దార్ సమక్షంలోనే తేల్చి చెప్పారు. బస్తాకు రూ.130 వరకు నష్టపోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. మరికొన్ని గ్రామాల్లో బస్తాకు రూ.200 కోత పెడుతున్నా గత్యంతరంలేని పరిస్థితుల్లో మిల్లర్లు ఇచ్చిన సొమ్మునే రైతులు తీసుకుంటున్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని ఇటీవల మద్దూరుతోపాటు బాపులపాడు మండలం కానుమోలు రైతులు ఆర్‌బికెలకు తాళాలువేసి నిరసన తెలిపారు. కొత్త ఆర్థిక సంవత్సరంలోకి వచ్చామనే కారణంతో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 21వ తేదీ వరకు ధాన్యం సేకరణను ప్రభుత్వం నిలిపివేసింది. ఆ తర్వాత లేట్ ఖరీఫ్ ధాన్యం సేకరణకు సంబంధించి జిల్లాకు లక్ష్యాన్ని మరో 20 వేల టన్నుల వరకు అదనంగా పెంచింది. ఈ క్రమంలోనే గతంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్లో ధాన్యం విక్రయించిన రైతుల పేర్లు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ధాన్యం సేకరణ సైట్లో కనిపించడం లేదు. దీంతో, మిగిలిన ధాన్యం ఎలా అమ్మాలో తెలియక ఆర్‌బికెల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

రబీ ధాన్యం సేకరణపై స్పష్టత కరువు

కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతులు చేయాలనే కారణాన్ని చూపి రబీలో దాళ్వా వరి సాగుకు ప్రభుత్వం నీటి విడుదలను నిలిపివేసింది. వ్యవసాయ బోర్లు, విద్యుత్ మోటర్ల కింద 28 వేల ఎకరాల్లో రైతులు దాళ్వా వరి సాగు చేశారు. రబీ వరి నూర్పిళ్లు మొదలైనా ఈ ధాన్యం సేకరణకు సంబంధించి ప్రభుత్వం నుంచి మిగతా 7లో

ఫిర్యాదు లేకున్నా కేసులు

- విద్వేష ప్రసంగాలపై రాష్ట్రాలకు సుప్రీం ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో ద్వేషపూరిత ప్రసంగాల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫిర్యాదు అందకపోయినా.. కేసులు నమోదు చేయాలని ఆయా రాష్ట్రాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. ద్వేషపూరిత ప్రసంగాలు లౌకికతత్వంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. ద్వేషపూరిత ప్రసంగాల కేసులను నమోదు చేయకపోతే కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని జస్టిస్ కెఎం జోసఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది. గతేడాది అక్టోబర్‌లో ద్వేషపూరిత ప్రసంగాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం ధర్మాసనం నేరస్థులపై సుమోటోగా చర్యలు తీసుకోవాలని ఢిల్లీ, యుపి, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలను ఆదేశించింది. తాజాగా న్యాయస్థానం ఈ ఆర్డర్ పరిధిని పొడిగించింది. విచారణను మే 12కు వాయిదా వేసింది.



అరెస్టును ఆపలేం

- అవినాష్‌రెడ్డి కేసులో తెలంగాణ హైకోర్టు వెల్లడి
- 'బెయిల్'పై విచారణ జూన్5కు వాయిదా

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి అవినాష్‌రెడ్డిపై అరెస్టుతో సహా కఠిన చర్యలు తీసుకోవద్దని సిబిఐని ఆదేశాలివ్వలేమని తెలంగాణ హైకోర్టు తేల్చి చెప్పింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో అలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని, ఇప్పటికిప్పుడు వాదనలు విని ఉత్తర్వులు ఇవ్వడం వీలుకాదని న్యాయమూర్తి జస్టిస్ సురేంద్ర స్పష్టం చేశారు. శనివారం నుంచి హైకోర్టుకు వేసవి సెలవులు ఉన్నందున విచారణను జూన్ 5కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అవినాష్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం కూడా హైకోర్టులో వాదనలు కొనసాగాయి. అవినాష్‌రెడ్డిని సిబిఐ అరెస్టు చేసే అవకాశముందని, వేసవి సెలవుల్లో పనిచేసే ప్రత్యేక కోర్టులో విచారణ జరపాలని న్యాయమూర్తిని అవినాష్‌రెడ్డి తరుపు న్యాయవాది నిరంజన్‌రెడ్డి అభ్యర్థించారు. విచారణ అత్యవసరం అనుకుంటే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరాలని జస్టిస్ సురేందర్ సూచించారు. వేసవి సెలవుల ప్రత్యేక కోర్టులో విచారణకు అనుమతించాలని హైకోర్టు సిజె జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను అవినాష్ తరుపు న్యాయవాది కోరగా, హడావుడిగా నిర్ణయం తీసుకోలేమన్నారు. విచారణకు అనుమతిపై వేసవి సెలవుల ప్రత్యేక కోర్టునే కోరాలని సిజె సూచించారు. అంతకుముందు వివేకా కుమార్తె సునీత తరుపున అడ్వకేట్ సిద్ధార్థ లూథ్ర వాదనలు వినిపిస్తూ, హత్యా స్థలంలో రక్తపు మరకలు తుడిచివేయాలని అవినాష్‌రెడ్డే చెప్పినట్లు ఓ సాక్షి సిబిఐకి వాంగ్మూలం ఇచ్చారని, వివేకా గుండెపోటుతో చనిపోయారని చెప్పాలని సిఐని అవినాష్ బెదిరించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అవినాష్‌రెడ్డిపై గతంలో హత్యాయత్నం కేసు ఉందని చెప్పారు. వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డి విచారణకు సహకరించడంలేదని, కేసు విచారణ ఆలస్యానికి ఆయనే కారణమని సిబిఐ తరుపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. అవినాష్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. అవినాష్ తరుపు న్యాయవాది మాట్లాడుతుండగా ఇప్పటికిప్పుడు వాదనలు పూర్తి చేసి నిర్ణయం తీసుకోలేమని, విచారణను జూన్ 5కు వాయిదా వేస్తున్నామని న్యాయమూర్తి జస్టిస్ సురేందర్ ప్రకటించారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి- కళ్యాణదుర్గం (అనంతపురం)



పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేదని ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాల్టీ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఒంటిమిద్ది గ్రామానికి చెందిన సునీత, వెంకటరెడ్డి దంపతులకు ముగ్గురు పిల్లలున్నారు. మౌనిక (17) పెద్దకూతురు. ఈమె అనంతపురం నారాయణ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో గణితం సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు. అప్పటి నుంచి ఆమె తీవ్ర మనస్తాపానికి లోనయ్యారు. గురువారం రాత్రి తన గదిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం ఉదయం ఎంతసేపటికీ గది నుంచి కుమార్తె బయటకు రాకపోవడంతో తల్లిదండ్రులు లోపలికెళ్లి చూశారు. అప్పటికే ఆమె విగతజీవిగా పడి ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

తిరుమల ఆస్పత్రి చర్యలు

- మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పెందుర్తి తిరుమల ఆస్పత్రి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయని వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కిడ్నీ మోసాలపై పూర్తి స్థాయిలో నిఘా పెట్టామని, తిరుమల ఆస్పత్రి ఘటన తమ దృష్టికి రాగానే విచారణకు ఆదేశించామని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కిడ్నీ రాకెట్ వెనుక ఎవరున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. వైజాగ్ కలెక్టరు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారని, ఆస్పత్రికి అనుమతులు లేని సంగతిని గుర్తించారని, ఆస్పత్రిని సీజ్ చేశారని పేర్కొన్నారు. తిరుమల ఆస్పత్రి వ్యవహారంలో మధ్యవర్తులుగా వ్యవహరించారనే ఆరోపణలున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలకు తావు లేకుండా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని వేస్తామన్నారు.

ఇంటర్ ఫెయిలైనవారికి ప్రత్యేక తరగతులు : బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ శాఖల ఆధీనంలో పనిచేస్తున్న కళాశాలల్లోని విద్యార్థుల సౌలభ్యం కోసం నిర్వహిస్తామన్నారు. అవసరమైన నిధులను జిల్లా కలెక్టర్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అవసరమైనచోట రెసిడెంటల్ సెంటర్స్ కూడా స్టార్ట్ చేసి మే 1 నుంచి పరీక్షలు పూర్తయ్యే వరకు నిర్వహిస్తామని ప్రకటించారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చెట్ల నరికివేతపై పిల్ డిస్మిస్

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా చెట్ల నరికివేతపై నిషేధం విధించాలన్న పిల్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. చెట్లను ఎవరు కొట్టేస్తున్నారో లేకుండా పిల్ వేయడాన్ని తప్పుపట్టింది. అందరూ చెట్లు కొట్టేస్తున్నట్లు పిటిషన్ ఉందని ఆక్షేపించింది. పిల్‌ను కొట్టేస్తూ చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ నైనాల జయసూర్యతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో విచక్షణారహితంగా చెట్లను నరికేస్తూ డిపోలకు తరలిస్తున్నారంటూ సామాజిక కార్యకర్త ఎ సోమయాజుల రామగణపతి శాస్త్రి వేసిన పిల్‌ను కొట్టేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది.

భూ ఆక్రమణల కేసులో నోటీసులు

నెల్లూరు నగరంలోని కస్తూరిదేవి విద్యాలయ భూములు ఆక్రమణలపై తీసుకున్న చర్యలను నివేదించాలని దేవాదాయశాఖను హైకోర్టు ఆదేశించింది. ఆక్రమణలను ఎందుకు అరికట్టలేకపోయారని ప్రశ్నించింది. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టరు, కస్తూరిదేవి విద్యాలయం ఇఒ, జిల్లా విద్యాశాఖాధికారి, నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్‌లకు నోటీసులు జారీ చేసింది. కస్తూరిదేవి విద్యాలయానికి చెందిన 17 ఎకరాల భూముల్లో 10 ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయంటూ పొన్నలూరు పురంధర్‌రెడ్డి, నీలం మల్లికార్జునరావు, రాయి నర్సింహారావు వేసిన పిల్‌ను హైకోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

తాడోపేడో తేల్చుకుంటాం

- ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలకు పరిష్కారం
- తుది దశ పోరాట షెడ్యూల్ రేపు విడుదల
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని ఉద్యోగ సంఘాలతోపాటు సిఐటియు, ఎఐటియుసి సంఘాలను కలుపుకుని ఐక్య ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని ఎపి జెఎసి అమరావతి నిర్ణయించింది. విజయవాడ లెనిన్ సెంటర్‌లోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, ప్రజా సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ప్రభుత్వం ఉద్యోగ సంఘాలను విభజించు-పాలించు విధానాన్ని అవలంభిస్తోందని, ఈ నేపథ్యంలో అన్ని సంఘాలతో కలుపుకుని తమ సమస్యల పరిష్కారం కోసం తుది దశ ఉద్యమానికి శ్రీకారం చుట్టడంతోపాటు ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మే 3న ఎఐటియుసి నిర్వహించనున్న రాస్తారోకోకు మద్దతివ్వాలని, జాతీయస్థాయి పోస్టల్ అసోసియేషన్‌లో కొన్ని సంఘాలను కేంద్ర ప్రభుత్వం గుర్తింపు రద్దు చేయడాన్ని ఎపిజెఎసి అమరావతిగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు.

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు ముఖ్యంగా అదానీకి అనుకూలంగా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. 20 ఏళ్లయినా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా ఏ ప్రభుత్వమైనా.. ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. విద్యుత్ కార్మికులకు పిఆర్‌సి అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికులు, ఉద్యోగులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ గంగవరం, కృష్ణపట్నం పోర్టులను అదానీకి ఎందుకు అప్పజెబుతున్నారని నరసింగరావు ప్రశ్నించారు. ఐక్య ఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై చావో రేవో తేల్చుకుంటామన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికుల మధ్య అభిప్రాయబేధాలు కల్పించేలా ప్రభుత్వమే పరిస్థితులను క్రియేట్ చేస్తోందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలన్నింటినీ కలిపి ఐక్యపోరాటం ద్వారా ఉద్యమించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ ఈ తొమ్మిదేళ్ల కాలంలో సుమారు రూ.21 లక్షల కోట్లు అదానీకి దోచిపెట్టారని ఆరోపించారు.

ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉద్యమానికి అన్ని వర్గాలు మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. 29న గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ధర్నా చేయనున్నట్లు పేర్కొన్నారు. ర్యాంకింగ్ ప్రకారం వారు కోరుకున్న చోట పోస్టింగులు ఇచ్చి ఉంటే ఇప్పుడు సాధారణ బదిలీలకు సమస్య వచ్చేది కాదన్నారు. ఎపి ఎన్‌జిఒ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ విధానాన్ని స్పష్టంగా చెప్పడం లేదన్నారు. 12వ పిఆర్‌సిలో గతంలో పోగొట్టుకున్న బెనిఫిట్స్‌ని రాబట్టేందుకు పోరాటాలు చేయాల్సి వస్తోందన్నారు. మే మొదటి వారంలో సమావేశంలో చర్చించి ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని, ఉపాధ్యాయులు, కార్మికులను ప్రశ్నించకుండా చేస్తోందన్నారు. ఉపాధ్యాయ సంఘాలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఉద్యోగుల్లో నమ్మకం కలిగించే ప్రయత్నం జెఎసిలుగా కృషి చేయాలన్నారు.

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు మినహా మరోమార్గం లేదన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయాలన్నారు.

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేశు మాట్లాడుతూ.. ఉద్యోగులకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తోందన్నారు. సమావేశంలో ఎపి జెఎసి అమరావతి సెక్రటరీ జనరల్ దామోదరరావు, ఎపి ఎన్‌జిఒ ప్రధాన కార్యదర్శి కెవి శివారెడ్డి, ఎపి ఎన్‌జిఒ సెక్రటరీ జనరల్ హృదయరాజు, ఎల్‌ఐసి నగర నాయకులు సుధాకర్, ఎఐటియుసి మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బాలయ్య, సిఐటియు నాయకులు కోటేశ్వరరావు, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ, విఒఎల సంఘం రాష్ట్ర ప్రధాన

భర్తతోపాటు చితిపైకి...

- బంధువులు ఓదార్చడంతో వెనక్కి
- జవాన్ అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి - చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మృతిచెందిన ఓ జవాన్ అంత్యక్రియలు శుక్రవారం తలపెట్టగా అక్కడా విషాదకర ఘటన చోటుచేసుకుంది. భర్త చితిపై చేరి తానూ మరణిస్తానని భార్య చెప్పడం, ఏడుస్తూ చితిపైకి వెళ్లి పడుకోవడం.. పలువురిని కలచివేసింది. ఇటీవల దంతెవాడ జిల్లా అటవీ ప్రాంతంలో మందుపాతర పేలిన ఘటనలో పది మంది డిఆర్‌జి జవాన్లు, ఓ డ్రైవర్ మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రభుత్వం వారి మృతదేహాలను స్వస్థలాలకు తరలించింది.

ఈ క్రమంలోనే బీజాపూర్ జిల్లా నిరం గ్రామానికి చెందిన లఖ్ము పార్థివదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. అధిరార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు గ్రామ సమీపంలో చితిని సిద్ధం చేయగా.. ఆయన భార్య తులే మద్కామి తాను కూడా భర్తతో కలిసి చనిపోతానంటూ చితిపై పడింది. కుటుంబీకులు, బంధువులు ఆమెను ఓదార్చి చితిపై నుంచి కిందకు దించారు. అనంతరం లఖ్ముకు అంత్యక్రియలు పూర్తి చేశారు. 2016 నుంచి జవాన్‌గా సేవలందిస్తున్న లఖ్ముకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రాజకీయ పోరాటం

- రణభేరి సభల్లో సిపిఎం, సిపిఐ నేతలు

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్ (పల్నాడు జిల్లా), కొత్తూరు (శ్రీకాకుళం జిల్లా)

బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రాజకీయ పోరాటం చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికార దాహంతో హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని దుయ్యబట్టారు. ప్రచారభేరిలో భాగంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన గుంటూరు జిల్లా సత్తెనపల్లి, సిపిఎం ఆధ్వర్యాన శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో ర్యాలీ, బహిరంగ సభలు శుక్రవారం జరిగాయి. సత్తెనపల్లిలో మాజీ ఎపి, సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు మాట్లాడుతూ బిజెపి అనుసరిస్తోన్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల, ప్రయివేటీకరణ విధానాలను ప్రజల, రాజకీయ పార్టీల మద్దతుతో అడ్డుకుంటామన్నారు. అదానీ, అంబాని సేవలో మోడీ తరలిస్తున్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. వైసిపి అధికార మదంతో కొట్టుకుంటుంటే, చంద్రబాబు అధికారం కోసం తాపత్రయ పడుతున్నారని దుయ్యబట్టారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు రైతుల, ప్రజల, కార్మికుల సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను నరేంద్ర మోడీ నాశనం చేస్తున్నారని, ఆర్‌ఎస్‌ఎస్ అజెండాను అమలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శులు గుంటూరు విజయకుమార్, మారుతి వరప్రాద్, సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తెనపల్లిలోని టిడ్కో గృహాలను పి.మధు పరిశీలించారు. కొత్తూరులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ మాట్లాడుతూ ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చును బిజెపి రాజేస్తోందన్నారు. మరోవైపు దేశసంపదను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు దోచిపెడుతోందని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన, ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలు అమలు చేస్తోన్న బిజెపిని సాగనంపుదామన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కిర్ల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో సిపిఎం, సిపిఐ ప్రచారభేరీ ర్యాలీ

మారిపోయానంటూ నమ్మించి భార్య దారుణ హత్య

- ఆపై తానూ ఆత్మహత్య

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి)





పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలో శుక్రవారం దారుణం జరిగింది. భార్యను అతికిరాతకంగా భర్త హత్య చేసి, అనంతరం తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరంపాలెం గ్రామానికి చెందిన గంజి దావీదు, నిర్మల (35) భార్యభర్తలు. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కొంతకాలంగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో నిర్మల తన పిల్లలను పెంటపాడు మండలం కునాగరపేటలోని తన పుట్టింట్లో ఉంచి ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లింది.

దావీదు మద్యానికి బానిసయ్యాడు. విదేశాలకు వెళ్లిన భార్య తనకు డబ్బులు పంపడంలేదని పిల్లలను చిత్రహింసలు పెట్టి, వాటిని వీడియో తీసి నిర్మలకు పంపించాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు దావీదును అరెస్టు చేసి జైలుకు పంపారు. తరువాత నిర్మల దుబాయ్ నుంచి వచ్చి పుట్టింట్లో ఉంటోంది. రెండు నెలల క్రితం జైలు నుంచి బయటకు వచ్చిన దావీదు తాను మారిపోయానని భార్యను నమ్మబలికాడు. మూడు రోజుల క్రితం నిర్మలను బతిమిలాడి వీరంపాలెంలోని తన ఇంటికి తీసుకొచ్చాడు. శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో నిర్మలను కత్తితో దారుణంగా హత్య చేశాడు. ఆమె చేతులు, మణికట్టు, మేడపైన విచక్షణా రహితంగా నరికాడు. అనంతరం దావీదు పక్కనే ఉన్న చెరకు తోటలోకి వెళ్లి పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు దావీదును ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. భీమవరం డిఎస్‌పి బండారు శ్రీనాథ్, రూరల్ ఎస్ఐ భద్ర ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సిఐ మూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'సుప్రీం' మార్గదర్శకాలకనుగుణంగా పోలీస్ మాన్యువల్ తాజాపరచాలి

మొదటిపేజి తరువాయి

తాను అధికారంలోకి వస్తే అమలు చేస్తానని చెబుతున్నారు. ఈ రెండింటికీ ఎటువంటి పొంతన లేదు. చిత్తశుద్ధి ఉంటే మోడీ ప్రకటనను ఖండించాలి. లేకపోతే విధానాలతో ఏకీభావం ఉంటే, ఉచితాలు ఇవ్వలేమని చెప్పాలి. రాష్ట్రంలో ఒకమాట, మోడీకి ఒకమాట చెప్పి ప్రజలను వంచించటం సరైనది కాదు. మోడీ ప్రభుత్వానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పూర్తి మద్దతు ఇస్తున్నారు. చెత్తపన్ను, కరెంటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల వంటి మోడీ ప్రభుత్వ విధానాలను, చట్టాలను అన్ని రాష్ట్రాల కన్నా ముందు ఎపిలో ఆయన అమలు చేస్తున్నారు. సంక్షేమ పథకాలే నా ఊపిరి, నేనే మీ నమ్మకం అని చెబుతున్న జగన్, సంక్షేమ పథకాలపై మోడీ ప్రకటనను సమర్థిస్తారా? వ్యతిరేకిస్తారా? అని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను మోడీ ప్రభుత్వం ఏ విజన్‌తో ప్రైవేటీకరణ చేస్తానంటూంది. దీన్ని ఏ విజన్‌తో చంద్రబాబు వ్యతిరేకిస్తున్నారు. ఇందులో రాజకీయ అవకాశవాదం తప్ప మరొకటి లేదు. ఇప్పటికే రెండు సార్లు చంద్రబాబు బోల్తా పడ్డాడు. ఈ రకమైన విధానాలతో ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేరు' అని శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అమిత్ షా ప్రకటనపై లౌకిక పార్టీలని చెప్పుకునే వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో తీవ్రమైన ఎండలు ఉన్నాయని, దీంతో రెండు పూటలు ఉపాధి పనులు పెట్టడం వల్ల దాదాపు పది మందికిపైగా ఉపాధి హామీ కార్మికులు మరణించారని అన్నారు. వారికి తాగునీరు, మజ్జిగ వంటి కనీస సౌకర్యాలు కూడా ఉండవని, ఇప్పుడు కొత్తగా ఉపాధి కూలీలు ఫోన్‌లో యాప్ రిజిస్టర్ చేసుకుని ఆన్‌లైన్ హాజరు నమోదు చేసుకోవాలని నిబంధన పెట్టారని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకే ఇలాంటి నిబంధనలతో కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు.

పేదలకు అసైన్డ్ భూములు అప్పగించాలి

అసైన్డ్ భూములను ప్రభుత్వం ఇష్టానుసారంగా లాక్కొంటుందని, ముఖ్యమంత్రి పర్యటనలో భూములు కోల్పోతున్న నిరుపేద రైతులు రోడ్డుకు అడ్డంగా పడుకుని నిరసన తెలిపారని అన్నారు. కనీస నష్టపరిహారం కూడా ఇవ్వటం లేదని పేర్కొన్నారు. వేల ఎకరాల అసైన్డ్ భూమలను లాక్కొంటున్నారని, తక్షణమే అసైన్డ్ భూముల స్వాధీనం ఆపాలని డిమాండ్ చేశారు. పేదల పేరుతో ఉన్న భూములను పునరుద్ధరించి, మళ్లీ పేదలకు అప్పగించాలని శ్రీనివాసరావు అన్నారు.

వ్యక్తులు, కుటుంబాల చుట్టూ రాజకీయాలు

'వివేకానంద హత్య కేసుపై సిబిఐ విచారణ జరుగుతోంది. అది పూర్తయితే వాస్తవాలు బయటకు వస్తే, దానిపై ఏం చర్యలు తీసుకోవాలో పోలీసులు నిర్ణయం తీసుకోవాలి. కుటుంబాలు, వ్యక్తులు చుట్టూ రాష్ట్ర రాజకీయాలు తిరగడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ ఉండదు. విధానాలు చుట్టూ, ప్రజలకు మేలు చేసే అంశాల చుట్టూ రాజకీయాలు తిరగాలి. పోలవరం, రాజధాని నిర్మాణానికి నిధులు, నిరుద్యోగం, కడప స్టీల్‌ప్లాంట్, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వంటి అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నం జరుగుతోంది' అని శ్రీనివాసరావు అన్నారు. చిన్నచిన్న కాంట్రాక్టర్లు బోరున ఏడుస్తున్నారని, నిధులు లేక సర్పంచులు రోడ్డున పడ్డారని అన్నారు. చేసిన అప్పులు ఎవరికి ఖర్చు చేస్తున్నారనేది ముఖ్యమని, ప్రజలకు కాకుండా అదానీ, అంబానీలకు ఖర్చు చేస్తే వ్యతిరేకిస్తామని ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.



దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న ఐద్వా కార్యకర్తలు

ప్రభుత్వ రంగం ఉంటేనే మహిళలకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ప్రభుత్వ రంగం ఉంటేనే మహిళలకు ఉద్యోగావకాశాలు అధికంగా ఉంటాయని ఐద్వా విశాఖ జిల్లా కార్యదర్శి వై సత్యవతి అన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఆమె మద్దతు తెలిపారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 757వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఐద్వా కార్యకర్తలు కూర్చున్నారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో నాడు పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగి స్టీల్‌ప్లాంట్ ఏర్పడిందన్నారు. 32మంది బలిదానం చేశారని, వేలాది ఎకరాల భూమి త్యాగం చేసి స్థానికులు నిర్వాసితులయ్యారని గుర్తు చేశారు. అంతటి చరిత్ర కలిగిన స్టీల్‌ప్లాంటును అమ్మేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని స్పష్టం చేశారు. దేశంలోనే ఉక్కు పరిరక్షణ ఉద్యమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాల్సిందిపోయి పెంచుతోందన్నారు. మహిళలకు రిజర్వేషన్ అమలు చేసి పెద్ద సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను పోరాటాలతో కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.. కార్యక్రమంలో నాయకులు కె మణి, కె కుమారి, బి భారతి, సుజాత, ఆర్ విమల, కె వేణు, బి రమణి, ఎల్ కామేశ్వరి పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాటానికి మద్దతివ్వండి

- వైసిపిని కోరిన విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగు ప్రజల బలిదానంతో ఏర్పాటైన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేలా రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వైసిపిని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక కన్వీనరు వి ఉమామహేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, సిఐటియు నాయకులు కె ధనలక్ష్మి, నూర్‌మహ్మద్ కలిసి లేఖ అందజేశారు. ఈ నెల 19న అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలతో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మే 3న అన్ని జిల్లాల్లో పెద్దఎత్తున రాస్తోరోకోలు నిర్వహించాలని తీర్మాణం చేశాయని వివరించారు. రౌండ్ టేబుల్ సమావేశం చేసిన తీర్మాణం మేరకు మే 3న జరిగే ఆందోళనకు వైసిపి తరపున సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించండి

- గ్రామీణాభివృద్ధి కమిషనరుకు సిఐటియు విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఐటియు అనుబంధ సంఘమైన ఎపి గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం తాడేపల్లిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనరు సూర్యకుమారిని యూనియన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు ఎం పరందామయ్య, బి నరసింహులు వినతిపత్రం సమర్పించారు. ఉపాధి హామీ పథకంలో ఎన్ఎంఎంఎస్ సర్వర్ సమస్యలతో ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగాలకు అన్యాయం జరుగుతోందని వివరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల అక్రమ తొలగింపులను నిలిపివేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తన పరిధిలో వుండే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా కమిషనరు హామీ ఇచ్చారు. కమిషనరును కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు పి జాన్‌బాబు, అంజయ్య, మీరయ్య, వెంకటేశ్వరరావు, బి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వేద పరిరక్షణకు టిటిడి విశేష కృషి

- వేద వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి), -కడప అర్బన్/ఒంటిమిట్ట



వేద పరిరక్షణకు టిటిడి విశేష కృషి చేస్తోందని రాష్ట్ర గవర్నర్, ఎస్‌వి వేద విశ్వ విద్యాలయం కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అభినందించారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో శుక్రవారం శ్రీ వేంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఏడో స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ భారతీయులకు పూర్వీకుల నుంచి వారసత్వంగా వేదాలు అందాయని, ప్రాచీన తాళపత్ర గ్రంథాలను డిజిటలైజ్ చేయడం ద్వారా మన విజ్ఞాన సంపదను భావితరాలకు అందించేందుకు టిటిడి కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా దాదాపు మూడువేల తాళపత్రాలను డిజిటలైజ్ చేయడం గొప్ప విషయమని అభినందించారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాణి సదాశివ మూర్తి మాట్లాడుతూ వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రూ.లక్ష నుండి రూ.నాలుగు లక్షల వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ వేద విద్య పూర్తి చేసిన విద్యార్థులు ధర్మ ప్రచారం, సత్య నిష్టకు బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలని కోరారు.

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి ఆలయాన్ని సందర్శించిన గవర్నర్

వైఎస్‌ఆర్ జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాతో కలిసి అమీన్‌పీర్ పెద్దదర్గాను సందర్శించారు. ముందుగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నగర మేయర్ సురేష్‌బాబు, కలెక్టర్ విజయ్‌రామరాజు పాలల్గొన్నారు. సాయంత్రం 6:30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు.

9న 'జగనన్నకు చెబుదాం'

మొదటిపేజి తరువాయి

ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. 100 సంవత్సరాల తరువాత జగనన్న భూహక్కు, భూరక్ష పథకాన్ని చేపడుతున్నామని, రాష్ట్రంలో 17,464 గ్రామాలకు గాను మొదటి విడతలో రెండు వేల గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమం తుదిదశకు చేరుకుంటోందని అన్నారు. మే 25 నుంచి రెండోవిడత రెండువేల గ్రామాల్లో ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యాశాఖలోని నాడు-నేడుకు సరిపడా నిధులు ఉన్నాయని, తల్లిదండ్రుల కమిటీ ఖాతాల్లో రూ.734.21 కోట్లు ఉన్నాయని తెలిపారు. తదుపరి ఖర్చుల కోసం రూ.1400 కోట్లు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు ఐఎఫ్‌సి ప్యానెళ్లు బిగించడం ద్వారా 15,715 స్కూళ్లలో చేపట్టిన మొదటి విడత నాడు-నేడు పనులు పూర్తయినట్లు అవుతుందని పేర్కొన్నారు. దీంతో ఆరో తరగతికి సంబంధించి 30,230 తరగతి గదుల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఫేజ్-2లో 16,461 స్కూళ్లలో నాడు-నేడు చేపడుతున్నామని చెప్పారు. ఫేజ్-3లో సుమారు 13 వేల స్కూళ్లలో నాడు-నేడు పనులు జరగనున్నాయని తెలిపారు. మూడు విడతల్లో 45 వేల స్కూళ్లలో పనులు పూర్తవుతాయని వివరించారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యాకానుక అందించాలని తెలిపారు. 43.10 లక్షల మందికి జగనన్న విద్యాకానుక అందుతుందని వివరించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని వివరించారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కిట్లు పంపిణీ చేయాలన్నారు. మాదక ద్రవ్యాలపై పోలీస్ అధికారులు దృష్టి సారించాలని, ప్రతి కాలేజీలోనూ ఎస్ఇబి టోల్ ఫ్రీ నెంబరు డిస్‌ప్లే చేయాలని సూచించారు. పెద్దహోర్డింగులు పెట్టాలని తెలిపారు. గ్రామ సచివాలయాల్లో మహిళా పోలీసులకు అవగాహన కల్పించాలన్నారు.

దళితులు చైతన్యవంతులు కావాలి : చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తప్పుడు సమాచారంతో ప్రజల్ని మోసగిస్తున్న జగన్ వంటి పాలకుల్ని అడ్డుకోవాలంటే దళితులు చైతన్యవంతులు కావాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందుకోసం బలమైన కేడర్‌ను తయారుచేసుకోవాలని చెప్పారు. టిడిపి దళిత నేతలతో టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శుక్రవారం సమావేశమయ్యారు. 'దళిత ద్రోహి జగన్‌రెడ్డి- దళితబాంధవుడు- పేదలపెన్నిధి చంద్రన్న' అనే పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఇళ్ల నిర్మాణంలో ఎస్‌సి, ఎస్‌టిలకు 50 శాతం రిజర్వేషన్లను టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు కల్పించారని చెప్పారు. ఎస్‌సిల కోసం తొలిసారి గురుకుల పాఠశాలలు పెట్టారని గుర్తుచేశారు. టిడిపి ప్రభుత్వం దళితుల కోసం 28 ప్రత్యేక పథకాలు అమలు చేసిందని చెప్పారు. తాను చెబుతున్న పాపులేషన్ పి-4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) పాలసీని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పేదల్ని ధనికుల్ని చేయడమే టిడిపి సిద్ధాంత విధానమని చెప్పారు. యర్రగొండపాలెంలో దళితుల్ని బలిచేసి తనపై కుట్రచేయాలని ప్లాన్‌చేశారని, కరుడుగట్టిన నేరస్తుడు అని జగన్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య, నక్కా ఆనంద్‌బాబు, ఎంఎస్ రాజు, వంగలపూడి అనిత, పీతల సుజాత, కెఎస్ జవహర్, ప్రతిభా భారతి తదితరులు పాల్గొన్నారు.

సాయిష్ అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి - పాలకొల్లు (పశ్చిమగోదావరి)

అమెరికాలో ఈ నెల 20న దుండగుల కాల్పుల్లో మృతి చెందిన పాలకొల్లుకు చెందిన వీరా సాయిష్ అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి. ఆయన మృతదేహం గురువారం రాత్రి ఏలూరులోని పాలకొల్లుకు చేరింది. నాగరాజుపేటలోని సాయిష్ తాతయ్య, సీనియర్ జర్నలిస్టు వీర సత్యం అంత్యక్రియలు నిర్వహించారు. సాయిష్‌ను చివరిసారిగా చూసేందుకు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పెద్దఎత్తున తరలివచ్చారు. సాయిష్ మృతదేహాన్ని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సందర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మృతదేహాన్ని పట్టణ ప్రముఖులు పోలిశెట్టి రాధాకృష్ణ, మేడికొండ శ్రీనివాస్, వంగా నరసింహారావు, మద్దాల రాజేష్, ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు పిటి వెంకటేశ్వరరావు సందర్శించి నివాళు లర్పించారు.

మడ అడవులకు రక్షణ కరువు

- కాకినాడలో ఇళ్ల స్థలాల కోసం 58 ఎకరాల ధ్వంసం
- పునరుద్ధరించాలన్న ఎన్‌జిటి ఆదేశాలు బేఖాతరు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

సముద్ర తీరం కోతకు గురి కాకుండా కాపాడడంలోనూ, ఎన్నో రకాల జలచరాలకు ఆశ్రయం ఇవ్వడంలోనూ, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలోనూ కీలక పాత్ర వహిస్తున్న మడ అడవులకు రక్షణ కరువైంది. కొందరు రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలు, అక్రమార్కుల స్వప్రయోజనాలు, అధికారుల నిర్లక్ష్యం వెరసి వాటి సంరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. సహజంగా ఏర్పడి, విస్తరించిన ఈ మడ అడవులు జిల్లా తీరప్రాంతానికి రక్షణ కవచంలా ఉన్నాయి. వీటిని సంరక్షించాలని, ఎన్‌జిటి ఆదేశాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా 2020లో కాకినాడ నగరంలో సుమారు 31 వేల మందికి ఇళ్ల స్థలాల కోసం దుమ్ములపేటలో యాంకరేజ్ పోర్టుకు చెందిన 116 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి రూ.16 కోట్లు ఖర్చు చేసి ఈ స్థలాలను చదును చేశారు. అక్కడ మడ భూములున్నాయని, వాటిని ధ్వంసం చేసి మట్టి వేస్తున్నారని పర్యావరణవేత్తలు అప్పట్లో జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. 2020 మేలోనూ, 2021 జూన్‌లోనూ చెన్నయ్ నుంచి వచ్చిన ఎన్‌జిటి నిపుణులు శాటిలైట్ చిత్రాల ఆధారంగా చదును చేసిన మొత్తం భూమిలో 58 ఎకరాలను మడ భూములుగా తేల్చారు. నరికేసిన మడ చెట్లను తిరిగి పునరుద్ధరించాలని, మడ భూములను యథాస్థితికి తీసుకురావాలని 2022 సెప్టెంబరు 28న ఎన్‌జిటి ఆదేశాలు ఇచ్చింది. అధికారుల తప్పును ఎత్తి చూపుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.5 కోట్ల జరిమానా విధించింది. ఎన్‌జిటి ఆదేశాల మేరకు చదును చేసిన స్థలంలో మొత్తం మట్టిని తొలగించి మడ భూములను యథాస్థితికి తేవాల్సి ఉంది. ఇవేమీ పట్టించుకోకుండా కప్పి ఉంచిన మట్టిపైనే మొక్కలను నాటారు. దాదాపు పది వేల మొక్కలను నాటి



కాకినాడ దుమ్ములపేటలో ఇళ్ల స్థలాల కోసం చదును చేసిన మడ భూములు (ఫైల్ ఫోటో)

వాటిని సంరక్షిస్తున్నామంటూ అధికారులు ఎన్‌జిటికి నివేదిక ఇచ్చారు. వాస్తవానికి నాటిన మొక్కల్లో 50 శాతానికిపైగా ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. గోదావరి పాయల నుంచి వచ్చే మంచినీరు, సముద్రం నుంచి వచ్చే ఉప్పునీరు సహజ సిద్ధంగా కలిసే చోట మాత్రమే మడ మొక్కలు పెరుగుతాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. వేసిన మట్టిని పూర్తిగా తొలగించి సముద్రం, గోదావరి పాయల్లో నీరు అక్కడికి వచ్చేలా చేస్తేనే మడ మొక్కలు పెరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అధికారులు ఎన్‌జిటి ఆదేశాలను పట్టించుకోవట్లేదని పర్యావరణవేత్తలు ఆరోపిస్తున్నారు.

రక్షణ కరువైన కోరంగి

విస్తీర్ణంలో దేశంలోనే రెండో అతిపెద్ద మడ అడవులుగా విస్తరించి ఉన్న కోరంగి మడ అడవులకు నానాటికీ రక్షణ కరువవుతోంది. ఈ ప్రాంతాన్ని 1978లోనే వన్యప్రాణి అభయారణ్యంగా గుర్తించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 332.66 చదరపు కిలోమీటర్ల మేర మడ అడవులు విస్తరించగా, 235.7 చదరపు కిలోమీటర్ల పరిధిలో కోరంగి మడ అడవులు ఉన్నాయని అటవీ శాఖ లెక్కలు చెబుతున్నాయి. సమీపంలోని ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా వస్తున్న వ్యర్థ నీటిని నేరుగా డ్రైయిన్లలోకి వదులుతున్నారు. ఈ నీరు మడఅడవుల్లోకి చేరడంతో మొక్కలు నాశనం అవుతున్నాయి. ఇక్కడ పెద్ద ఎత్తున నాటు సారా తయారీ జరుగుతోంది. నాటుసారా స్థావరాల ఏర్పాటు కోసం కొందరు అక్రమార్కులు మడ చెట్లను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. దీనిపై అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి.

అనధికార ఆక్వా చెరువులతో ముప్పు

అల్లవరం మండలం నక్కా రామేశ్వరం, రెబ్బనపల్లి, సామంతకుర్రు గ్రామాల తీర ప్రాంతంలో పెద్ద ఎత్తున మడ అడవులు విస్తరించి ఉన్నాయి. కొందరు అక్రమార్కులు మడ చెట్లను నరికి అనధికారంగా ఆక్వా చెరువులు తవ్వి ఎక్కడికక్కడ గట్లు వేయడంతో వరద ప్రవాహం సముద్రంలోకి వెళ్లకుండా పొలాలపై ప్రభావం చూపుతోంది. ఈ మండలంలో దాదాపు ఆరు వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతోంది. సుమారు వెయ్యి ఎకరాల్లో సాగుకు అనుమతులు లేవని మత్స్య శాఖాధికారులు చెబుతున్నారు.

అప్పుల బాధతో రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం

- భర్త మృతి, చికిత్స పొందుతున్న భార్య

ప్రజాశక్తి -కణేకల్, నందికొట్కూరు

అప్పుల బాధలు భరించలేక రైతు దంపతులు ఆత్మహత్యకు యత్నించారు. భర్త మృతి చెందగా.. భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అనంతపురం జిల్లా కణేకల్లు మండల పరిధిలో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... బెనికల్ గ్రామంలో బోయ అనంద్ (30), లక్ష్మి దంపతులు నివసిస్తున్నారు. తమకున్న రెండు ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. పంటల సాగు నిమిత్తం రూ.ఐదు లక్షల వరకు అప్పులు చేశారు. మూడేళ్లుగా పంటలు దక్కకపోవడంతో ఆర్థిక భారం అధికమైంది. అప్పులు తీరే దారిలేకపోవడంతో పొలంలోనే ఆనంద్ పురుగుల మందు తాగి తాగారు. గమనించిన భార్య కూడా పురుగుల మందు తాగారు. ఇద్దరూ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో తోటి రైతులు గమనించి, బళ్లారి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆనంద్ మరణించారు. లక్ష్మి చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నందికొట్కూరులో మరో రైతు

నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామానికి చెందిన రైతు కుర్వ చంద్రుడు (55) తనకున్న నాలుగు ఎకరాల పొలంతో పాటు 15 ఎకరాలు కౌలుకు తీసుకొని మిరప, ఉల్లి సాగు చేశారు. పంటల సాగు నిమిత్తం దాదాపు రూ.పది లక్షల వరకు అప్పులు చేశారు. ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. రుణదాతల ఒత్తిడి అధికమవ్వడం, అప్పులు తీరే దారిలేకపోవడంతో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

ఇంటర్‌లో మెరిసిన బిసి గురుకుల విద్యార్థులు

- రాష్ట్ర సగటు కంటే అధిక శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. అయితే గిరిజన గురుకుల జూనియర్ కాలేజీల విద్యార్థులు నిరాశ పరచారు. రాష్ట్ర స్థాయిలో మొదటి సంవత్సరం ఉత్తీర్ణత 61 శాతం ఉండగా, బిసి సంక్షేమ గురుకులాల విద్యార్థులు 81 శాతం, గిరిజన గురుకులాల విద్యార్థులు 54.03 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ సంవత్సరం 72 శాతం ఉత్తీర్ణత ఉండగా, బిసి సంక్షేమ గురుకులాల విద్యార్థులు 90.10శాతం, గిరిజన గురుకులాల విద్యార్థులు 62 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా 14 బిసి గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ కోర్సును అందిస్తున్నారు. వీటి నుంచి ఈ విద్యా సంవత్సరంలో 1393 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 1198 మంది ఉత్తీర్ణత సాధించగా, 195 మంది ఉత్తీర్ణత సాధించలేదు. 1419 మంది ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలకు హాజరుకాగా.. 1291 మంది ఉత్తీర్ణత సాధించారు. 128 మంది ఫెయిల్ అయ్యారు. నంద్యాల జిల్లా ఆరెకల్ బిసి సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరంలో 98.04 శాతం, ద్వితీయ సంవత్సరంలో 97.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. 90 మంది మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరు కాగా, వీరిలో 88 ఉత్తీర్ణత పొందారు. ఇద్దరు ఫెయిల్ అయ్యారు. అలాగే 102 మంది రెండో సంవత్సరం పరీక్షలకు హాజరు కాగా, 100 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇద్దరు ఫెయిలయ్యారు. శ్రీ సత్యసాయి జిల్లా గుడిబండ బిసి సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల రెండో సంవత్సరం విద్యార్థులు 98.33 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

రాష్ట్రవ్యాప్తంగా 40 గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో 4,248 మంది మొదటి సంవత్సరం, 4999 మంది ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. 4248 మంది మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరు కాగా, 2295 మంది ఉత్తీర్ణత సాధించారు. 1953 మంది ఫెయిలయ్యారు. రెండో సంవత్సరం పరీక్షలకు 4999 మంది హాజరు కాగా, 3134 మంది ఉత్తీర్ణత సాధించారు. మరో 1864 మంది ఉత్తీర్ణత సాధించలేదు.

2న ధర్నాలు : కెవిపిఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిఎస్‌సి-1998 అభ్యర్థులందరికీ ఉద్యోగాలివ్వాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించాలని, సర్టిఫికెట్ల పరిశీలన చేసిన 6,754 మంది వివరాలను బహిరంగ పరచాలని కోరుతూ మే 2న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి తెలిపారు. విజయవాడలోని గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం డిఎస్‌సి-1998 పోస్టుల సాధన కమిటీ రాష్ట్ర కన్వీనరు బైరవకోన శ్రీనివాస్, బి రమేష్, విశ్వబ్రహ్మాచారి, మోహన్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం జాబ్ క్యాలెండరులో 5,887 పోస్టులు ప్రకటించి, ఇప్పుడు 4,072 పోస్టులు అగ్రకులాలకు ఇచ్చారని వారు ఆరోపించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఒబిసి, వికలాంగులు, మహిళలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారన్నారు.

సులబ్ కార్మికుల కష్టాన్ని టిటిడి గుర్తించాలి : అఖిలపక్షం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఏళ్లతరబడి తిరుమల క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి అహర్నిశలు శ్రమిస్తున్న సులబ్ కార్మికుల కష్టాన్ని టిటిడి గుర్తించి వారికి తగిన జీతభత్యాలు, ఇఎస్‌ఐ, పిఎఫ్ అమలు చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య, టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమల పర్యావరణాన్ని కాపాడటంలో సులబ్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు.

ఇంతటి సేవ చేస్తున్న కార్మికుల పట్ల టిటిడి వివక్షతో వ్యవహరించడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. కార్మికులకు కాంట్రాక్టర్ జీతభత్యాలు సరిగా ఇవ్వడం లేదన్నారు. కష్టానికి తగ్గ ఫలితం రాకపోవడంతో అధికారులకు విన్నవించి విసుగు చెందిన కార్మికులు గత ఆరు రోజులుగా తమ నిరసన గళాన్ని వినిపిస్తున్నారని తెలిపారు.

టిటిడి మాత్రం వారి మొర వినకపోగా కార్మికులపై ఎస్మాను ప్రయోగిస్తామని బెదిరింపులకు దిగడం దారుణమన్నారు. కలెక్టర్ జిఒ ప్రకారం కనీస వేతనం రూ. 679 చెల్లించాలని ఉన్నా టిటిడి 300లోపు చెల్లిస్తోందని తెలిపారు. మే 2న తిరుపతి పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అయిన సులబ్ కార్మికుల సమస్యను పరిష్కరించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల పార్టీల నాయకులు పార్థసారథి రెడ్డి, రుద్రకోటి సదాశివం, సిపిఎం నగర కార్యదర్శి టి సుబ్రమణ్యం, ఎంఎస్‌పి జిల్లా ఇన్చార్జి నరేంద్రబాబు పాల్గొన్నారు.

రాయలసీమలో మామిడి పరిశోధనా కేంద్రం

- యువగళంలో లోకేష్ హామీ

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

టిడిపి అధికారంలోకి రాగానే రాయలసీమలో మామిడి పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ హామీ ఇచ్చారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం కర్నూలు జిల్లా నందవరం మండలంలో కొనసాగింది. మంత్రాలయం శివారు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన యాత్ర ఇబ్రహీంపురం, మాచాపురం మీదుగా నందవరం వరకూ సాగింది. మాచాపురంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మోటర్లకు మీటర్ల పేరుతో రాయలసీమ రైతుల మెడకు జగన్ ఉరి తాడు బిగిస్తున్నారని, కచ్చితంగా కరెంట్ బిల్లు కూడా వసూలు చేస్తారని తెలిపారు. రూ.3500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ప్రశ్నించారు. మిర్చి, టమోట, ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడంతో పాటు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేస్తామని, మొదటి మూడేళ్లలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపురంలో అకాల వర్షాలతో నష్టపోయిన మిర్చి రైతులను



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరంలో లోకేష్ పాదయాత్ర

పరామర్శించారు. అకాల వర్షాలతో నష్టపోయిన మిర్చి, ఇతర పంటల రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నందవరం శివారులోని విడిది కేంద్రంలో లోకేష్ బస చేశారు. శుక్రవారం 14.2 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. యాత్రలో టిడిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బివి.జయనాగేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిటి.నాయుడు, మాజీ మంత్రి అఖిల ప్రియ, మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ పుష్పవతి పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించిన గిరిజనులు

సాగు భూమికి పట్టాలివ్వాలని గిరిజనుల ఆందోళన

- తహశీల్దార్ కార్యాలయం ముట్టడి
- అక్కడే వంటావార్పు

ప్రజాశక్తి-వేపాడ (విజయనగరం జిల్లా)

సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విజయనగరం జిల్లా వేపాడలోని తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం గిరిజనులు ముట్టడించారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కొండగంగుపూడి పంచాయతీలోని తొమ్మిది గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు. పట్టాలిచ్చే వరకు ఇక్కడి నుంచి కదలబోమంటూ అక్కడే వంటావార్పు చేసి భీష్మించు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, నాయకులు చల్లా జగన్ మాట్లాడారు. ఏళ్ల తరబడి సాగుచేసు కుంటున్న భూములకు పట్టాలు ఇచ్చే విషయంలో తాత్సారం తగదన్నారు. అనేక దఫాలుగా చేసిన ఆందోళనల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు పట్టాలు తయారు చేసి వంద రోజులు కావస్తున్నా పంపిణీ చేయకపోవడానికి కారణమేమిటని ప్రశ్నించారు. తక్షణమే సాగు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ కృష్ణంరాజు స్పందిస్తూ గిరిజనులకు పట్టాలిచ్చేందుకు భూమిని సర్వే చేశామని, పట్టాలు తయారు చేశామని తెలిపారు. సంబంధిత ఫైలు జిల్లా అధికారుల వద్ద ఉందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి పట్టాలు ఇచ్చేంత వరకు కదలబోమని గిరిజనులు తేల్చి చెప్పారు. రాత్రి అయినా గిరిజనులు అక్కడే వంటా వార్పుతో నిరసన కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో కొండగంగపూడి గ్రామ సర్పంచ్ గలారి బంగారయ్య, వైస్ ఎంపిపి నరసింహమూర్తి, వైస్ సర్పంచ్ మడతాన పరదేశి నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాడి అప్పారావు, గిరిజన సంఘం నాయకుడు సుకురు గంగులు, రైతు సంఘం నాయకులు చలుమూరి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - భీమడోలు (ఏలూరు జిల్లా)

ధాన్యం రవాణాకు లారీలు పంపాలని, రైతులకు సరిపడా గోనె సంచులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో భీమడోలు సహకార సొసైటీ ఎదుట శుక్రవారం రైతులు, కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోలు సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండుటెండలో అన్నదాతలు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడాలని, ధాన్యం రవాణాకు లారీలు పంపాలని, గోనె సంచులు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భీమడోలు మండలం లోని మూడు రైతు భరోసా కేంద్రాల పరిధిలో 1600 ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేయగా 1550 ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయని అన్నారు. 16,467 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా ఇప్పటివరకూ 2752 టన్నులు మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారన్నారు. రైతులకు 2.18 లక్షల గోనె సంచులు ఇవ్వగా 60 వేల గోనె సంచుల ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు తరలించారన్నారు. మిగిలిన 1.58 లక్షల గోనె సంచుల ధాన్యం కళ్లాల్లో ఉండిపోయిందని తెలిపారు. రోజుకు ఒకటి, రెండు లారీలు మాత్రమే ఏర్పాటుచేసి అధికారులు చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. సరిపడా లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు ఆలస్యం అవ్వడం వల్ల నూక శాతం పెరిగిపోతోందని, అందుకు రైతులనే బాధ్యులను చేయడం అన్యాయమన్నారు. అనంతరం రైతు సంఘం నాయకులు భీమడోలు మండల తహశీల్దార్‌కు ఫోన్ చేయగా ధాన్యం కొనుగోలు సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మహిళల స్టార్టప్‌లకు బ్రిటానియా మద్దతు

హైదరాబాద్ : బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ సీజన్ 4.0లో 10 మంది మహిళా ఔత్సాహికవేత్తలకు కోటి రూపాయల సీడ్ ఫండ్‌ను అందించినట్లు ఆ సంస్థ తెలిపింది.



మహిళలు వ్యాపారాలను ప్రారంభించేందుకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల సాయం చేసినట్లు పేర్కొంది. ఈ సీజన్‌లో 20 లక్షలకు పైగా ఔత్సాహిక మహిళలు ఆసక్తిని కనబర్చారని తెలిపింది. వ్యాపార నైపుణ్యాల శిక్షణా కార్యక్రమంతో ఇప్పటి వరకు 80,000 మంది సభ్యులకు శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించింది.

ఎల్‌ఐసి కొత్త ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతి

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసి) నూతన ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతి నియమితులయ్యారు. ఈ దిగ్గజ ప్రభుత్వ రంగ బీమా సంస్థకు ఆయన 2024 జూన్ 29 వరకు సేవలందించనున్నారు. ఆ తర్వాత జూన్ 2025 వరకు ఎల్‌ఐసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనగనున్నారు. 2025 జూన్‌లో పదవీ విరమణ చేయనున్నారు. ఎల్‌ఐసిలో నలుగురు ఎండిల్లో ఒకరైన సిద్ధార్థ మొహంతిని ఇటీవల తాత్కాలిక ఛైర్మన్‌గా నియమించింది. తాజాగా



ఆయనకు పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సిద్ధార్థ ఎల్‌ఐసిలో చేరక ముందు ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్‌లో ఎండిగా ఉన్నారు. 2021 ఫిబ్రవరిలో ఎల్‌ఐసిలో ఎండిగా చేరారు. 1985లో ఎల్‌ఐసి డైరెక్ట్ రిక్రూట్ ఆఫీసర్‌గా తన కెరీర్‌ని ప్రారంభించారు. మూడు దశాబ్దాల నుంచి అనేక హోదాల్లో పని చేసిన విశేష అనుభవం కలిగి ఉన్నారు. పొలిటికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్. అలాగే న్యాయశాస్త్రంలో పట్టాతో పాటు, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పిజి చేశారు.

ఆర్‌టిసి ప్రైవేటు ఫ్రాంఛైజీలో గోల్‌మాల్

- సీజనల్ బస్సుపాస్‌లలో అక్రమాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసికి సీజనల్ బస్సుపాస్‌ల పంపిణీలో జరుగుతున్న అక్రమాలు షాక్ ఇచ్చాయి. ఎపిఎస్‌ఆర్‌టిసి సేవలను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు ఇచ్చి ఒక్కో విభాగం నిర్వహణను ప్రైవేటు ఏజెన్సీలకు కట్టబెట్టినట్లే సీజనల్ బస్సుపాస్‌ల పంపిణీని ప్రైవేటు ఫ్రాంఛైజీకి కట్టబెట్టారు. విద్యార్థులకు, ఉద్యోగులకు, వికలాంగులకు, జర్నలిస్టులకు బస్సుపాస్‌లను ఇచ్చే ప్రక్రియను మొత్తం ప్రైవేటు ఫ్రాంఛైజీకి ఇచ్చారు. సీజనల్ బస్సుపాస్‌లే కాదు టికెట్ రిజర్వేషన్ ప్రక్రియను కూడా ప్రైవేటుపరం చేశారు. బస్సుపాస్ ఇచ్చేందుకు గతంలో నామమాత్రంగా తక్కువ రుసుము వుండేది. ప్రైవేటు ఫ్రాంఛైజీకు ఇచ్చాక ఒక్కో బస్సుపాస్‌కు రూ.50 వసూలు చేస్తున్నారు. రోజు ప్రయాణం చేసే విద్యార్థులు, ఉద్యోగులు సీజనల్ పాస్‌లను తీసుకుంటారు. ఈ సీజనల్ పాస్‌లు ఆర్‌టిసి సర్వర్‌లో కాకుండా బయట ప్రింట్లు తీసి అమ్ముకునే వ్యవహారం గుంటూరులో వెలుగులోకి వచ్చింది. గుంటూరు వన్, టు బస్ డిపోలలో రూ.1,240, రూ.2,240, రూ.2,640 విలువ చేసే సీజనల్ బస్సుపాస్‌లను బస్సుపాస్ సర్వర్‌లో కాకుండా ప్రింట్ తీసిన మోసాన్ని అధికారులు గుర్తించారు. సీజనల్ బస్సుపాస్‌లను తీసుకున్న ఉద్యోగులు, విద్యార్థులు వాటిని రెన్యువల్ చేసుకునేందుకు వచ్చినప్పుడు ఈ మోసం బయటపడింది. ఆర్‌టిసి ఒరిజినల్ సర్వర్‌లో నకిలీ బస్సుపాస్‌లు వుండే అవకాశం లేనందున ఈ ప్రైవేటు బాగోతం బయటపడింది. గుంటూరులోనే ఒకనెలలో రూ.37,680 విలువ చేసే నకిలీ పాస్‌లు ఇచ్చినట్లు ఆర్‌టిసి అధికారులు గుర్తించారు. సీజనల్ బస్సుపాస్‌ల పంపిణీలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటన తర్వాత ఆర్‌టిసి ఉన్నతాధికారులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలనూ అప్రమత్తం చేశారు. గతంలో ఒంగోలు వంటి ప్రాంతాల్లో కార్గో బుకింగ్ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అద్దె బస్సులలో కూడా టికెట్లు ఇవ్వకుండా ప్రయాణికులను తీసుకెళ్లే అక్రమాలను అధికారులు గుర్తించారు. దీంతో ఆర్‌టిసి ఉన్నతాధికారులు ప్రైవేటు ఫ్రాంఛైజీ సేవలున్న ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలను నిర్వహించడం తోపాటు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతికి ఆస్కారం ఎక్కువ వుండే ప్రైవేటు సేవలను ఉపసంహరించుకోవాలని ఆర్‌టిసిలోని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

బిఎల్‌డిసి ఫ్యాన్లపై ఓరియంట్ దృష్టి

న్యూఢిల్లీ : సికె బిర్లా గ్రూప్‌లో భాగమైన ఓరియెంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్ బిఎల్‌డిసి టెక్నలాజీ శ్రేణీ ఫ్యాన్ల అమ్మకాలపై అధికంగా దృష్టి కేంద్రీకరించినట్లు ఆ సంస్థ తెలిపింది. వినియోగదారులకు ఇంధన సామర్థ్యం కలిగిన, అత్యంత అందుబాటు ధరల్లోని పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతో వీటిని విడుదల చేసిన ట్లు పేర్కొంది. సాధారణ ఫ్యాన్లతో పోలిస్తే ఓరియెంట్ యొక్క 5 స్టార్ రేటెడ్ బిఎల్‌డిసి ఫ్యాన్లు 50 శాతం వరకూ తక్కువ విద్యుత్‌ను వినియోగించుకుంటాయని ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఎండి, సిఇఒ రాజన్ గుప్తా తెలిపారు.

స్విగ్గీలో ప్రతీ ఆర్డర్‌పై అదనపు ఛార్జీ

ముంబయి : ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ప్రతీ ఆర్డర్‌పై ప్లాట్‌ఫామ్ ఫీజు పేరుతో కొత్తగా అదనపు ఛార్జీ వసూలు చేయాలని నిర్ణయించింది. విలువతో సంబంధం లేకుండా ప్రతి ఆర్డర్‌పై అదనంగా రూ.2 రుసుం వసూలు చేయనుంది. ప్రస్తుతానికి బెంగుళూరు, హైదరాబాద్ నగరాల్లో ఇది అమల్లోకి వచ్చింది. త్వరలోనే ఇతర ప్రాంతాలకూ విస్తరించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్విగ్గీ ప్రతీ రోజు 15 లక్షల పైగా ఆర్డర్లను డెలివరీ చేస్తోంది. దీంతో ప్రతీ వినియోగదారుడిపై రూ.2 వసూలు చేసిన రోజుకు అదనంగా రూ.30 లక్షల ఆదాయం సమకూరనుంది.

ఒక్క రూపాయికే టిడ్కో గృహాలు

- రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి సురేష్

ప్రజాశక్తి- కావలి (నెల్లూరు)

లక్షలాది రూపాయల అప్పుతో గత ప్రభుత్వం లబ్ధిదారులకు టిడ్కో గృహాలను ఇవ్వాలని చూసిందని, నేడు అన్ని మౌలిక వసతులు కల్పించి, నివాస యోగ్యంగా తయారు చేసి కేవలం ఒక్క రూపాయికే లబ్ధిదారులకు గృహాలను అందజేస్తున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్ అన్నారు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని మద్దూరు పాడులో నిర్మించిన టిడ్కో గృహాలను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇంటి పట్టాతో పాటు తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ..మొదటి విడతలో సుమారు రూ. 161.11కోట్లతో నిర్మించిన 2112 గృహాలకు అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చి, పేదలకు అందజేశామన్నారు.

పూర్తిస్థాయిలో రోడ్లు, విద్యుత్, మంచినీటి సరఫరా, వాటర్ ట్యాంక్ నిర్మాణం, పార్క్, జిమ్ ఏర్పాటు, ఇళ్ల సముదాయం చుట్టూ ప్రహరీ మొదలైన అన్ని మౌలిక వసతులతో టిడ్కో ఇళ్లను సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. 300 చదరపు అడుగుల ఇళ్ల లబ్ధిదారుల రుణభారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ఈ సభకు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి మస్తాన్‌రావు, మంత్రి సురేష్

ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

'ఉపాధి'పై ఎడాపెడా దాడి

గ్రామీణ భారతావనికి బతుకుపై భరోసా ఇస్తూ కల్పతరువుగా ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం ఎడాపెడా దాడులకు దిగుతోంది. ఉపాధి హామీ పథకంలో చేరిన ప్రతి కార్మికుడికి ఏడాదికి 100 రోజుల పని దినాలును గ్యారెంటీ చేయగా.. మోడీ సర్కార్ ఏలుబడిలో ఏడాదికి పని దినాలు సగటున 47కు మించడం లేదు. ఆధార్ అనుసంధానం, ఫేసియల్ రికగ్నైజేషన్ యాప్ ఆధారిత హాజరు వంటి డిజిటల్ అడ్డంకులు, వేతనాల చెల్లింపునకు సామాజిక తరగతిని ముడిపెట్టడం వంటి ఆంక్షలు గ్రామీణ పేదలకు 'ఉపాధి'ని దూరం చేస్తాయి. ప్రతియేటా వేసవిలో ఉపాధి వేతనానికి అదనంగా చెల్లించే బోనస్ సొమ్మును కేంద్రం ఈ ఏడాది రద్దు చేయడం ముమ్మాటికీ ఆక్షేపణీయం. వేసవి వేళ ఉపాధి పని ప్రదేశాల్లో షామియానాలు వేయడం, తాగునీరు, మజ్జిగ అందించడం వంటి కనీస సదుపాయాలు కల్పించడం మానేసి ..రెండు పూటలా పని చేయాలన్న నిబంధన పెట్టడం, ఫేసియల్ యాప్ ఆధారిత హాజరు తప్పనిసరి చేయడం, యాంత్రీకరణ వంటి దుర్మార్గమైన షరతులు పెట్టడం గ్రామీణ పేదలంటే బిజెపికి ఎంత ఖాతరులేని తనమో అర్థమవుతుంది.

2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 'ఉపాధి' గొంతు నులిమేందుకు ఏదో రకంగా ప్రయత్నిస్తూనే వుంది. బడ్జెట్‌లో కేటాయింపులకు యేటికేడూ తెగ్గోస్తూ వస్తోంది. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టే పేరుతో నివారించే పేరిట నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ఎంఎంఎస్) అనే కొత్త మొబైల్ యాప్ తీసుకొచ్చి ఉపాధి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఉపాధ్యాయలు వంటి వారే మొబైల్ యాప్ ఆధారిత హాజరుతో లబోదిబో అంటుంటే గ్రామీణ పేదలు ఇంకెన్ని ఇక్కట్లు పడాల్సివస్తోందో వేరే చెప్పక్కర్లేదు. ఇంటర్‌నెట్ కనెక్టివిటీ సరిగా లేకపోవడం కూడా యాప్ ఆధారిత హాజరు నమోదు పెద్ద ప్రహసనంగా మారుతోంది. హాజరు పడకపోతే, ఆ రోజు వరకు ప్రభుత్వానికి ఉచిత సేవ చేసినట్లే. వేతనం పడదు. ఇచ్చే అరకొర వేతనాలకు కూడా అనేక చిక్కు ముడులు వేసి..కక్ష సాధించడం గ్రామీణ పేదల పొట్ట కొట్టడం కాదా? ప్రజా పంపిణీ వ్యవస్థలోనూ ఇలాంటి డిజిటల్ అడ్డంకులు విధించడం వల్లే కోట్లాది మంది ప్రజలు తిండి గింజలకు కూడా నోచుకోవడం లేదు. పేదలకు వెచ్చించే ఖర్చును తగ్గించుకునే నయా ఉదారవాద కుయుక్తుల్లో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఇన్ని వంచనలకు పాల్పడుతోంది.

కేంద్రం విధించిన ఈ ఆంక్షలను, ఆటంకాలను అధిగమించి చెమటోడ్చి పని చేసిన ఉపాధి కార్మికులకు వేతనాలను ఇవ్వడంలోనూ ప్రభుత్వం పితలాటకమాడుతోంది. ఉపాధి చట్టం అనుమతించిన వెసులుబాటు రోజులకు మించి వేతనాలను కేంద్రం తన వద్దే ఉంచుకుంటోంది. ఇప్పటికీ రూ.1000 కోట్లకు పైగానే కార్మికులకు వేతనాలు బకాయి పడింది. ప్రస్తుత వేసవిలో కొలుతల ప్రామాణికాల ఆధారిత పని స్థానంలో రెండు పూటలా పని చేయాలనే నిబంధన తీసుకురావడంతో ఉపాధి కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారు. రాష్ట్రంలోనూ అనేక చోట్ల ఉపాధి కార్మికులు వడదెబ్బకు గురై చనిపోతున్నారు. కాలువల పూడిక తీత, చెరువుల నిర్మాణం వంటి అనేక జాతి సంపద నిర్మాణ పనుల్లో చెమటోడ్చి ఎండ వేడిమి తాళలేక బలైపోతున్న ఉపాధి కార్మికులను పరిహారం అందించేందుకు పాలకులు మీనమేషాలు లెక్కిస్తుండటం అమానవీయం.

కేంద్ర ప్రభుత్వం నుంచి ఉపాధి హామీ నిధులు రూ.880 కోట్లు రావాల్సివుందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అధికారులు విన్నవించారు. ఏపిలో రూ.8,800 కోట్ల ఖర్చుతో 1,500 లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు సెలవిచ్చారు. నిధుల కొరతతో ఉపాధి ఉసురు తీయకుండా కేంద్రం మెడలు వంచి నిధులు రాబట్టుకునే చర్యలకు ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం పూనుకోవాలి. ఇందుకోసం అన్ని భాగస్వామ్య పక్షాలతో కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు నడుంబిగించాలి. రాష్ట్రంలో ఉపాధి కార్మికులందరికీ వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి. యాప్ ఆధారిత హాజరు మినహాయించి ఇతర డిజిటల్ అవరోధాలను తొలగించాలి. యాంత్రీకరణ తగ్గించి కార్మికులకు పని దినాలు పెంచాలి. పని ప్రదేశాల్లో నీడ ఏర్పాటు, తాగునీరు, మజ్జిగ వంటి కనీస సదుపాయాలు కల్పించాలి. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలి. వడదెబ్బకు చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయాలి.

మహనీయుల మాట



ఒకరి పాదాల దగ్గర బతకడం కంటే...
తన కాళ్లపై తను నిలబడి
చావడం నయం.
- లా పాషనారా,
స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమనేత

ప్రతిధ్వనించిన రైతు శ్రామిక సమర నాదం

విశ్లేషణ

'నేను ముప్పై ఐదేళ్ల నుంచి అంగన్వాడీ కార్మికురాలిగా పని చేస్తున్నాను. ఇతర ప్రభుత్వోద్యోగుల మాదిరిగా ప్రభుత్వం మమ్ముల్ని 60 ఏళ్ళకు ఉద్యోగ విరమణ చేయిస్తుంది. కానీ... ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే హోదా, జీతం మాత్రం ఇవ్వదు. వృద్ధాప్యంలో మమ్ముల్ని ఎవరు చూస్తారు? మోడీ ప్రభుత్వం 370 ఆర్టికల్‌ను రద్దు చేసి, రాష్ట్ర హోదాను ఎత్తేసి మమ్ముల్ని కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి తెచ్చింది కానీ మా జీతాల్ని ఏమాత్రం పెంచలేదు. మా సమస్యల్ని ప్రభుత్వానికి వినిపిద్దామని ఇక్కడికి వచ్చామ'ని కాశ్మీర్‌కు చెందిన ఐ.సి.డి.ఎస్ వర్కర్ పర్వీనా చెప్పింది. కుల్గాం జిల్లా లోని ఒక బ్లాక్ అంగన్వాడీ యూనియన్‌కు ఆమె అధ్యక్షురాలు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అన్ని రకాల పనులు చేసినందుకు నెలకు రూ.4100 గౌరవ వేతనం అందుతుందామెకు. ఏప్రిల్ 6వ తేదీన తమ సమస్యల్ని ప్రభుత్వానికి వినిపించాలని ఢిల్లీ ఎండలను సైతం లెక్కచేయకుండా రైతులు, కార్మికులతో కలిసి ఢిల్లీ లోని రామ్ లీలా మైదాన్‌కి వచ్చింది.

ఆ నిరసన ర్యాలీ ప్రభుత్వం ముందు కొన్ని డిమాండ్లు వుంచింది. అవి: నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలి. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద చేసే పనిని 200 పని దినాలకు పెంచాలి. నెలకు 10 వేల రూపాయల సార్వత్రిక పెన్షన్ ఇవ్వాలి. నెలకు రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వాలి. ఒప్పంద పని విధానాన్ని రద్దు చేయాలి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన (సి2+50) ఫార్ములా ప్రకారం చట్టబద్ధమైన కనీస మద్దతు ధరను కల్పించాలి. పై డిమాండ్లతో పాటు సార్వత్రిక ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని, వివాదాస్పద అటవీ హక్కు చట్ట సవరణల్ని విరమించుకోవాలని కూడా ఆల్ ఇండియా కిసాన్ సభ (ఎఐకెఎస్), సిఐటియు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.



టి.కె.రాజాలక్ష్మి

శ్రమజీవులైన పారిశ్రామిక కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు సమస్యల సాధనకు ఐక్యతను చాటడం చారిత్రాత్మకమని ఉపన్యాసకుల్లో ఒకరైన ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ అన్నారు. 'ఉత్పాదక వర్గాలైన ఈ శ్రామిక వర్గాలు నయా ఉదారవాదం చేతుల్లో ఘోరంగా దెబ్బ తిన్నాయ'ని ఆయనన్నారు.

'మాకు రూ.4000 ఏ మాత్రం సరిపోవు. నెలకు రూ.26 వేలకు తక్కువ వేతనాన్ని మేం ఒప్పుకునే ప్రసక్తే లేద'ని ప్రదర్శనలో కార్మికులు నినదించారు. వారిలో ఐసిడిఎస్ సహాయకులు, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వున్నారు. కోటి మందికి పైగా ఉన్న ఈ 'స్కీం వర్కర్లు' మంచి వేతనాలు, సామాజిక భద్రతతో తమను శాశ్వత కార్మికులుగా గుర్తించాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారు.



2018 తరువాత రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన అతి పెద్ద భారీ ప్రదర్శన ఇది. తమ సమస్యల్ని ఢిల్లీకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్ని ప్రజాసంఘాలు నిర్ణయం చేసినప్పటి (సెప్టెంబర్ 2022) నుండే ఈ ప్రదర్శనకు సమీకరణ ప్రారంభమైంది. మూడు వ్యవసాయ చట్టాల ఉపసంహరణకు దారితీసిన రైతుల నిరసనలు విజయవంతం కావడం ఈ కార్యక్రమానికి ప్రేరణ అని నిర్వాహకులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక ప్రజల్లో గూడుకట్టుకుని ఉన్న అసంతృప్తిని తెలియచెప్పేందుకే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని ...ఎఐకెఎస్ ఉపాధ్యక్షుడు, రైతుల నిరసనలకు నాయకత్వం వహించిన 'సంయుక్త కిసాన్ మోర్చా' ముఖ్య నేత హన్నన్ మొల్లా అన్నారు.

దేశ నలుమూలల నుండి ఎంతో క్రమశిక్షణతో, శ్రేణి తప్పకుండా దేశ రాజధాని లోని రామ్‌లీలా మైదానం వరకు జరిగిన ఈ ప్రదర్శనలో భాగస్వాములైన కార్మికుల్ని చూసి ఒక పోలీస్ అధికారి ప్రశంసలు కురిపించారు. ఒకరోజు ముందే ట్రాఫిక్ పోలీసులు రూట్ మార్చిన విషయాన్ని ప్రతిరోజూ వచ్చిపోయే ప్రజలకు తెలియజేశారు. కానీ ఈ ప్రదర్శనలో దాదాపుగా 70 వేలకు పైగా భాగస్వాములైన కార్మికులు ఢిల్లీ నగరవాసులకు ఎలాంటి అసౌకర్యం కలిగించలేదు.

2018 తరువాత రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన అతి పెద్ద భారీ ప్రదర్శన ఇది. తమ సమస్యల్ని ఢిల్లీకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్ని ప్రజాసంఘాలు నిర్ణయం చేసినప్పటి (సెప్టెంబర్ 2022) నుండే ఈ ప్రదర్శనకు సమీకరణ ప్రారంభమైంది. మూడు వ్యవసాయ చట్టాల ఉపసంహరణకు దారితీసిన రైతుల నిరసనలు విజయవంతం కావడం ఈ కార్యక్రమానికి ప్రేరణ అని నిర్వాహకులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక ప్రజల్లో గూడుకట్టుకుని ఉన్న అసంతృప్తిని తెలియచెప్పేందుకే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎఐకెఎస్ ఉపాధ్యక్షుడు, రైతుల నిరసనలకు నాయకత్వం వహించిన 'సంయుక్త కిసాన్ మోర్చా' ముఖ్య నేత, పశ్చిమ బెంగాల్ నుండి గతంలో లోక్‌సభకు ఎన్నికైన హన్నన్ మొల్లా అన్నారు.

ఈ ప్రదర్శనలో దాదాపు 20 వేలకు పైగా వ్యవసాయ కార్మికులు (అందులో ఎక్కువగా మహిళలు) హాజరయ్యారు. వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పని చేసే కూలీల వేతనాల చెల్లింపులు, వారి పని దినాల తగ్గింపు ప్రధానమైన సమస్యగా వుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్ అన్నారు. పురుషులు కష్టమైన పనుల కోసం వలస వెళ్తుంటే, మహిళలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఈ రంగంలో ఈ పని చేసే మహిళల సంఖ్య పెరుగుతోంది. ఇది, విద్యా రంగానికి సంబంధించిన వర్గాల్లో కూడా ఒక పెద్ద చర్చగా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం 200 పని దినాలకు, రోజుకు రూ. 600 లేదా అంతకంటే ఎక్కువ వేతనానికి హామీ ఇవ్వాలని అన్ని సంఘాల నేతలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధి హామీ చట్టం కింద పని చేసే వారికి ఆన్‌లైన్ హాజరు విధానం విధింపు, ప్రజా పంపిణీ వ్యవస్థ కింద ఆధార్‌తో అనుసంధానం చేయబడిన నగదు బదిలీ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ సేవల ప్రైవేటీకరణ పెరుగుతుండడంతో దళితులు వెనక్కి నెట్టివేయబడి, ప్రభుత్వ సేవలకు దూరమవుతున్నారని, వ్యవసాయ కార్మికుల్లో దళితులే అధిక సంఖ్యాకులని కూడా సింగ్ అన్నారు.

కొన్ని రాష్ట్రాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద పనిచేసే వారికిచ్చే వేతనాలు వ్యవసాయ కార్మికులకిచ్చే కనీస వేతనాల కంటే తక్కువగా ఉన్నాయి. వ్యవసాయ కూలీలకిచ్చే వేతనాల విషయంలో కూడా రాష్ట్రాల మధ్య చాలా తేడాలున్నాయి. కేరళలో రూ.700 లేదా ఆపైన ఉంటే, బీహార్‌లో రూ.170 మాత్రమే చెల్లిస్తున్నారు. స్వాతంత్ర్యం సాధించిన 75 ఏళ్ళ తరువాత కూడా కేంద్రం సమగ్రమైన చట్టాన్ని తీసుకురాలేదు. ఇది ఈ ర్యాలీ చేస్తున్న ముఖ్యమైన డిమాండ్లలో ఒకటి. కమిటీలను రూపొందించారు, కొన్ని ప్రైవేటు బిల్లుల్ని కూడా ప్రవేశపెట్టారు. కానీ వ్యవసాయ కార్మికులకు ఒక కేంద్ర వేతన చట్టాన్ని ముందుకు తెచ్చేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని" విక్రమ్ సింగ్ అన్నారు.

పట్టించుకోని ప్రభుత్వాలు

పని ఉంటే బీహార్‌లో ఎక్కడైనా రూ.100-150 మధ్య కూలీ వస్తుందంటాడు ప్రదర్శనలో పాల్గొన్న వ్యవసాయ కార్మికుడు సురేష్ పాశ్వాన్. ఇతను బీహార్ లోని బెగుసరాయ్‌కి చెందినవాడు. 'బీహార్‌లో 22 లక్షల ఎకరాల భూమి ఉంది. దానికి సమానంగా వ్యవసాయ కార్మికులున్నారు. నితీష్ కుమార్ ప్రభుత్వం భూసంస్కరణలకు సంబంధించి ఏమీ చేయలేదు. ఆ భూసంస్కరణల ద్వారానే మాకు పట్టాలిస్తామని చెప్పార"ని పాశ్వాన్ అన్నాడు. బీహార్ భూసంస్కరణలపై డి.బంధోపాధ్యాయ రూపొందించిన నివేదికను పాశ్వాన్ ప్రస్తావించాడు. పిప్రా దొద్రాజ్ పంచాయితీలో భూమి లేని 500 కుటుంబాలు 2010-12 నుండి క్షేత్రవాసాల్లో నివాసం ఏర్పాటు చేసుకున్నాయి. కానీ 2019లో బుల్డోజర్‌తో అన్ని కుటుంబాల్ని వెళ్ళగొట్టారు. ఆ భూమి అలానే ఉంది. ఇప్పుడు దానిని ఒక జమీందారు సాగుచేస్తున్నాడని పాశ్వాన్ చెప్పారు.

మాధేపురకు చెందిన సంజయ్‌శ్రీ రజత్‌ది కూడా ఇలాంటి పరిస్థితే. "మాకు 100 రోజుల పని దినాలు లేవు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద జరిగే పనుల్లో మానవ శ్రమకు బదులుగా జెసిబి యంత్రాలను ఉపయోగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూ, భారీ వాగ్దానాలు చేస్తుంది. కానీ మాకు పని కల్పించేందుకు పరిశ్రమలు లేవు. నూనె లీటర్ రూ.200. మేమేం తినాలి? మమ్ముల్ని ఎవరు కాపాడతారు?" అని ప్రశ్నిస్తున్నాడు సంజయ్.

ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించకుండా, పంట సేకరణకు హామీ ఇవ్వకుంటే రైతులు పంట పండించకుండా నిలిపివేస్తారని ఘజియాబాద్ రైతు బ్రజేష్ అంటున్నాడు. "మాకు ప్రభుత్వం రెండు వేల రూపాయలు ఇస్తుంది (ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద ఇచ్చే పైకాన్ని ఉదహరిస్తూ). మా నుండి 20 వేల రూపాయలు తీసుకుంటుంది" అన్నాడు ఆవేదనగా. ఎరువులు, గ్యాస్ సిలిండర్ల ధరలు విపరీతంగా పెరిగాయి. ఏడు సంవత్సరాల క్రితం ఒక కేజీ పొటాష్‌ను రూ.700కు విక్రయించారు. ఇప్పుడది రూ.1700. గ్యాస్ సిలిండర్ ధర రూ.1130కు పెరిగింది కాబట్టి పి.ఎం కిసాన్ యోజన కింద ఇచ్చే డబ్బుకు అర్థం లేకుండా పోయిందన్నాడు.

ప్రభుత్వ సహకార సంఘాల దగ్గర ఎరువులను పంపిణీ చేస్తారన్నారు. కానీ అక్కడ ఎప్పుడూ ఫెర్టిలైజర్ అందుబాటులో ఉండదు. అంతా బ్లాక్ మార్కెట్ వ్యాపారం నడుస్తున్నదని అలీగఢ్‌కు చెందిన రైతు కరంవీర్ సింగ్ ఆరోపణ. రబీ పంటలు పండించే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లాంటి కొన్ని రాష్ట్రాల్లో ఎరువుల కొరత ఏర్పడినట్లు నివేదికలు ఉన్నాయి. "మా కుటుంబం మొత్తం వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతుంది. మేము రుణాలు తీసుకుంటాం. ఒకవేళ రైతు పండించిన పంటకు సరైన ధర రాకుంటే వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటాయి కాబట్టి కిసాన్ క్రెడిట్ కార్డుపై బ్యాంక్ మాకిచ్చిన రుణాల వల్ల ప్రయోజనం ఏముంది? ద్రవ్యోల్బణం నెలకొన్న ఇలాంటి పరిస్థితుల్లో రెండు వేల రూపాయల వల్ల ఏం ఒరుగుతుంది?" అని కరంవీర్ సింగ్ ప్రశ్నిస్తున్నాడు. వ్యవసాయ కూలీకి, రైతుకు మధ్య ఎలాంటి తేడా లేదని కూడా ఆయన అభిప్రాయపడ్డాడు.

చెరుకు రైతుల వెతలు

చెరుకు రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాల్లో చెరుకుకు ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్ (ఎఫ్.ఆర్.పి)ను కేవలం రూ. 70 మాత్రమే పెంచిందని వారు చెప్తున్నారు. పెట్టుబడి పెరిగింది కాబట్టి ప్రభుత్వం క్వింటా చెరుకుకు రూ.500 లేదా టన్ను చెరుకుకు రూ.5000 చెల్లించాలని వారన్నారు. ప్రస్తుతం ఎఫ్ఆర్‌పి ప్రకారం ఒక టన్ను చెరుకు రూ.2820 మాత్రమే. చెరుకు మిల్లుల యాజమాన్యాలు రైతులకు చెల్లించాల్సిన డబ్బులు సరిగా చెల్లించడంలేదని చెరుకు రైతు, హర్యానా రాష్ట్ర కిసాన్ సభ నాయకుడు బల్వంత్ సింగ్ అన్నాడు. రైతులు ఆందోళన చేపట్టిన సందర్భంలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయి. కొన్ని సహకార చెక్కర మిల్లులున్నాయి కాని వాటిని ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పాడు.

ఇంత పెద్ద ప్రదర్శనను కూడా ప్రధాన స్రవంతిలోని మీడియా పట్టించుకోనేలేదు. ఒకవేళ ఇదే రాజకీయ నాయకుడి ప్రసంగమైతే...అది కూడా అధికార పార్టీకి చెందిన నాయకుడి ఉపన్యాసం అయితే టీవీ ఛానెళ్లు రోజంతా ప్రసారం చేసేవి. ఈ కార్యక్రమానికి సంబంధించి వారికి సమయం లేదేమో...అని కుల్గాంకు చెందిన ఐసిడిఎస్ వర్కర్ పర్వీనా వ్యాఖ్యానించింది. ప్రభుత్వం మా బాధల్ని ఆలకించకుంటే ... మేం మళ్ళీ మళ్ళీ ఇక్కడికి వస్తూనే వుంటాం...అంటోందామె.

('ఫ్రంట్‌లైన్' సౌజన్యంతో)

★

విమర్శ

నిన్న శత్రువు, నేడు ఆయుధం!

ఎం.కె.ఆర్

'యువత ముందు నిలుచొని చెబుతున్నాను. ఢిల్లీ లోని ప్రభుత్వం సిబిఐని చూపించి మమ్మల్ని భయపెట్టలేదు", "సిబిఐ మీద దేశం విశ్వాసం కోల్పోయింది", "సిబిఐకి భయపడని వారిలో నేను ఒకడిని", "మీరు ఏమైనా చేసుకోండి, కానీ సిబిఐ భయంతో అభివృద్ధి బాటను వీడేది లేదు", "పరిణామాలు ఎలా మారతాయో నాకు తెలుసు. కానీ మేము సిద్ధపడి ఉన్నాం"...పాఠకులకు ఈ మాటలు ఎవరివో అర్థమయ్యే వుంటాయి. ఇంకెవరివి! మోడీ ఏలుబడిలో వేధింపులకు గురవుతున్న ప్రతిపక్ష నేతలు చేసిన ప్రకటనలు అనుకుంటే పొరపాటు. సాక్షాత్తూ మన గౌరవనీయ ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ సి.ఎం పదవిలో ఉన్నపుడు చేసిన ఆరోపణలు. సిబిఐ గురించి మోడీ చెప్పిన ఈ అంశాలు నరేంద్రమోడీ వెబ్‌సైట్‌లో ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. అంతే కాదు మోడీ చెప్పిన సుభాషితాలు ఇంకా ఇలా ఉన్నాయి. "సిబిఐ అంటే కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్", "గుజరాత్‌ను కించపరిచేందుకు అబద్ధాలు చెప్పవద్దు", "సిబిఐని రాజకీయమయం కావించేందుకు సమయం వెచ్చించే బదులు ఉత్తరాఖండ్‌లో ఇబ్బందులు పడుతున్న వారికి సహాయ పడేందుకు వెచ్చించండి"... అని కూడా చెప్పారు. 2013 జూన్ 24న గాంధీనగర్‌లో స్వామి వివేకానంద ఉపాధి వారంలో భాగంగా జరిగిన సభలో నరేంద్ర మోడీ ప్రసంగించారు. పైన పేర్కొన్న ఆరోపణలన్నీ అక్కడ చేసినవే.

ఇంతే కాదు.... నరేంద్ర మోడీ పదే పదే సిబిఐపై దాడి చేశారు. ఒక్క సిబిఐ మీదనే కాదు, చివరికి కోర్టులు, జడ్జీలను కూడా లాగారు. భావనగర్‌లో 2010 జులై 31న మాట్లాడుతూ "గుజరాత్ నుంచి కేసులను బదిలీ చేయాలని సిబిఐ చెబుతున్నది. ఇది గుజరాత్ లోని కోర్టులను, లాయర్లను అవమానించటమే, ఎంతకాలం దీన్ని సహించాలి? మన న్యాయ విశ్వవిద్యాలయాలను మూసుకోవాలా? లాయర్లు రోడ్డున పడాలా? తొలుత నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. తరువాత పోలీసులు, ఇప్పుడు కోర్టులు. నా రక్తం ఉడికిపోతోంది...నా సన్నిహితుడు అమిత్ షా మీద సిబిఐ కేసు నమోదు చేసింది. ఇది ప్రభుత్వాన్ని బలహీనపరిచే రాజకీయ ప్రయత్నమే. నరేంద్ర మోడీని భయపెట్టే ప్రయత్నాలు మానుకోండి. అతన్ని భయపెట్టలేరు...." అని చెప్పారు.



గత తొమ్మిది సంవత్సరాలలో సిబిఐ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు జరిపిన దాడులు, మోపిన కేసులు ప్రతిపక్షాలకు చెందిన వారి మీదనే. కేసులు మోపి కొంత మందిని లొంగదీసుకొని తమ పార్టీలో చేర్చుకోవటం, కొందరిని బెదిరించి పార్టీలోకి లాక్కోవటం వంటి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇతరుల మీద ఆరోపణలు చేసే ముందు తమ నిర్వాకాలను చూసుకోవాలి. తమ ప్రభుత్వ చర్యలను సమర్థించుకోవటం చూస్తుంటే గురివిందలు గుర్తుకు వస్తున్నాయి.

ప్రస్తుతానికి వద్దాం...అవినీతిలో కూరుకుపోయిన వారందరూ ఒక దగ్గరకు చేరుతున్నారని ప్రధాని మోడీ ఇటీవల ఆరోపించారు. కాంగ్రెస్‌తో సహా 14 పార్టీలకు చెందిన వారు సిబిఐ, ఇ.డి లను తమ నేతల మీద ప్రయోగిస్తున్నారంటూ సుప్రీంకోర్టు తలుపు తట్టగా విచారణకు స్వీకరించింది. దీంతో మో-షా రంగం లోకి దిగారు. యుపిఎ 2004-14 పాలనా కాలంలో అక్రమాలకు పాల్పడిన వారి నుంచి కేవలం రూ.5 వేల కోట్ల విలువ గల ఆస్తులు మాత్రమే పిఎంఎల్‌ఎ కేసుల్లో స్వాధీనం చేసుకున్నట్లు...తాము తొమ్మిది సంవత్సరాల్లో రూ. లక్షా పది వేల కోట్ల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు ప్రధాని చెప్పారు. యుపిఎ పాలనా కాలంలో ఇ.డి 112 దాడులు చేసి రూ. 5,346 కోట్లు స్వాధీనం చేసుకోగా మోడీ అధికారానికి వచ్చాక ఎనిమిది సంవత్సరాల్లో 3010 దాడులు రూ. 99,356 కోట్ల ఆస్తి స్వాధీనం చేసుకున్నట్లుగా 2022 జులై 27న పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటించింది. దీని ప్రకారం కాంగ్రెస్ ఏలుబడిలో సగటున ఒక్కో కేసులో రూ. 47.7 కోట్ల వంతున స్వాధీనం చేసుకోగా మోడీ పాలనలో అది రూ. 33 కోట్లుగా ఉంది. విదేశీ మారకద్రవ్య అక్రమాల కేసులు ఇదే విధంగా 8,586 నుంచి 22,320కి పెరిగినట్లు ప్రభుత్వం చెప్పింది. దాడులు జరిపిన 3,010 కేసులలో చార్జిషీట్లు దాఖలు చేసింది 888 కేసుల్లో కాగా, శిక్షలు పడింది 23 కేసుల్లో. వాటిలో స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ రూ. 869 కోట్లని కూడా ప్రభుత్వం తెలిపింది. అందువలన దాడుల సంఖ్య పెరిగినా ఆస్తులను లక్ష కోట్ల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించినా తేలిన కేసులు, స్వాధీన మొత్తాలను చూస్తే అది నామమాత్రమే అన్నది స్పష్టం. మోడీ ఏలుబడిలో 2014 ఏప్రిల్ ఒకటి నుంచి 3,555 మనీలాండరింగ్ కేసులు నమోదు కాగా చార్జిషీట్లు దాఖలు చేసింది 2022 మార్చి వరకు 992 మాత్రమే. అవినీతి, అక్రమాల పట్ల తామెంత నిబద్ధతతో ఉన్నదీ తమ ఏలుబడిలో కేసుల సంఖ్య పెరగటాన్ని సూచిస్తున్నదని ప్రభుత్వం చెప్పుకుంది. వాటిలో ఎక్కువ భాగం బెదిరింపులు, కేసుల్లో ఇరికించేందుకు చేసిన దాడులే అన్నది విమర్శ.

అదానీకి 2014లో ఉన్న ఎనిమిది బిలియన్ డాలర్ల సంపద 2022 నాటికి 137 బి.డాలర్లకు పెరిగిందంటే అది సక్రమంగా జరిగింది కాదన్నది జగమెరిగిందే. గత తొమ్మిది సంవత్సరాల్లో మీకది నాకిది అన్నట్లుగా పంచుకుంటున్న ఉదంతాలు పెరిగాయి. పెద్ద నోట్ల రద్దు, పారదర్శకతకు డిజిటల్ లావాదేవీలు, నల్లధనాన్ని అరికట్టినట్లు ఎన్నో కబుర్లు చెప్పారు. అంత పకడ్బందీగా చేస్తున్నపుడు అవినీతిపరులు తామర తంపరగా ఎలా పుట్టుకువస్తున్నట్లు? విదేశీ మారక ద్రవ్య అక్రమాల (ఫెమా) కేసులను చూస్తే యుపిఎ పాలనలో 8,586 కేసులు దాఖలు కాగా 2,780 కేసుల్లో షోకాజ్ నోటీసులు ఇచ్చారు. తీర్పులు వచ్చిన 1,312 కేసుల్లో రూ. 1,754 కోట్ల మేరకు జరిమానా విధించారు. మోడీ ఎనిమిదేళ్ల పాలనలో 22,330 కేసుల్లో తీర్పులు వచ్చిన 5,160 కేసుల్లో విధించిన జరిమానా రు.6,376 కోట్లు. అదానీ కంపెనీలపై వచ్చిన ఆరోపణల నిగ్గుతేల్చేందుకు పార్లమెంటరీ కమిటీ విచారణకు అంగీకరించని నరేంద్ర మోడీ ప్రతిపక్షాల మీద ఎదురు దాడికి దిగటం ఆశ్చర్యం కలిగించదు. గతంలో సిబిఐ మీద ఆరోపణలు చేసిన మోడీ సర్కార్ దాని డైరెక్టర్లుగా తమకు అనుకూలురైన అలోక్ వర్మ, రాకేష్ అస్తానాలను నియమించటం వారిద్దరూ పరస్పరం అవినీతి ఆరోపణలు చేసుకోవటం, ఆ ఇద్దరినీ తప్పించి మరొక స్వంత మనిషి నాగేశ్వరరావును కూర్చోపెట్టటం తెలిసిందే. ఇలాంటి నిర్వాకం ద్వారా సిబిఐ మీద విశ్వాసం పెంచినట్లు బిజెపి నేతలు చెబుతుంటే వాషింగ్ పౌడర్ నిర్మా గుర్తుకు వస్తున్నది.

గత తొమ్మిది సంవత్సరాలలో సిబిఐ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు జరిపిన దాడులు, మోపిన కేసులు ప్రతిపక్షాలకు చెందిన వారి మీదనే. కేసులు మోపి కొంత మందిని లొంగదీసుకొని తమ పార్టీలో చేర్చుకోవటం, కొందరిని బెదిరించి పార్టీ లోకి లాక్కోవటం వంటి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇతరుల మీద ఆరోపణలు చేసే ముందు తమ నిర్వాకాలను చూసుకోవాలి. తమ ప్రభుత్వ చర్యలను సమర్థించుకోవటం చూస్తుంటే గురివిందలు గుర్తుకు వస్తున్నాయి.

★

జనవాక్యం

ధరల నియంత్రణ లేదా?

నిత్యావసర వస్తువుల ధరలకు నియంత్రణ లేకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తిగా వున్నారు. కరోనా కాలం నుంచి నిత్యావసర వస్తువుల ధరలు నేల నుంచి నింగికి పెరుగుతూ మధ్య, సామాన్య వర్గాలకు చుక్కలు చూపిస్తున్నాయి. ధరల పెరుగుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర ఆరోపణలు చేసుకోవడం తప్ప ధరలను నియంత్రించిన దాఖలాలు లేవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు వల్ల మధ్య, సామాన్య వర్గాలకు ఉపాధి కరవైంది. దీంతో కుటుంబాన్ని పోషించుకోవడానికి అప్పుల పాలయ్యారు. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు చూసి కుదేలవుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కొక్క దుకాణంలో ఒకొక్క ధరలతో వ్యాపారులు వినియోగదారులకు విక్రయిస్తున్నారు. గతంలో దుకాణాలు దగ్గర స్టాక్ వివరాలు, ధరల పట్టికలు వుండేవి! లేబర్ అధికారులు ఆకస్మికంగా సందర్శించి వ్యాపారులను అలర్ట్ చేసేవారు. ఇప్పుడు ఏ నాయకుడు ప్రజల దగ్గరకు వచ్చినా.. నీ కెంత లబ్ధి అందుతుందని అడగటం తప్ప ధరల గురించి ప్రస్తావనే లేదు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్ల ముందు ధరలు ఒకింత పెరిగేవి. అనంతరం వస్తువుల కొరత వచ్చినపుడు నిత్యావసర వస్తువులు ధరలు పెరుగుతూ వుండేవి. ఇప్పుడు ధరలు పెరగటమే తప్ప...తగ్గే ప్రసక్తి లేదు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల అన్ని వర్గాల లో నివురుగప్పిన నిప్పులా వుంది. ఒకప్పుడు ఢిల్లీలో ఉల్లిపాయలు ధరలు పెరిగితే...ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారు. కాబట్టి పాలకులారా... జర... జాగ్రత్త...!?

– జి.సూర్యనారాయణ,
బందలాయి చెరువు, కృష్ణా జిల్లా.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ

BHARATMALA ROAD TO PROSPERITY

బహిరంగ ప్రకటన

ఆర్ సి.బి2.1004/2022, ఆర్ సి.బి2.403/2023 **తేది : 25-04-2023**

భారత జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956) సెక్షన్ 3జి(3) క్రింద జారీ చేయటమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా, జాతీయ రహదారిలోని 4-లేన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ లో పడుతున్న NH-16, 3-లేన్ వెస్ట్రన్ సైడ్ ఫ్లైఓవర్ నిర్మాణం డిజైన్ కి.మీ.0.300 (ప్రస్తుతం ఉన్న కి.మీ.1098.680 (జ్యోతి మహల్ జంక్షన్ ముందు)) నుండి డిజైన్ కి.మీ. 2.770 (కి.మీ.1096.210 (రమేష్ హాస్పిటల్ జంక్షన్ దాటి)) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ తూర్పు మండలానికి చెందిన గుణదల మరియు విజయవాడ పట్టణం (VMC) గ్రామాలలో విస్తరించియున్న భూమి నందు నిర్మించుట (వెడల్పు చేయుట / నాలుగు లైన్లు వగైరా), మెయింటెన్స్, మేనేజ్ మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూల్ లోని తెలిపిన భూములు, నిర్మాణాలు మరియు చెట్లు మొదలగు వాటితో భారత ప్రభుత్వం, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ వారి ఉత్తర్వులు యస్ ఓ.నెం.1550 (ఇ) తేది.31.03.2023న ప్రకటించబడిన భారత ప్రభుత్వ గెజిట్ ఎక్స్ట్రార్డినరి నెంబరు.1495, పార్ట్-2 సెక్షన్-3 సబ్-సెక్షన్(ii) తేది.31.03.2023 నందు ప్రచురించిన ప్రకారం 1956 జాతీయ రహదారుల చట్టం (48/1956) యొక్క 3డి (2) సెక్షన్ క్రింద భారత ప్రభుత్వానికి అన్ని విధాలుగా ఋణ విముక్తియై ధారదత్తమైనది.

అట్టి భూములతో సంబంధం, ఆసక్తి గల వ్యక్తులు అందరూ తమ భూములకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు, వాటి జిరాక్స్ కాపీలు, పట్టాదారు పాస్ పుస్తకములు, టైటిల్ డీడ్స్ మరియు కట్టడములు ఏమైనా ఉన్నచో వాటి అప్రూవుడ్ ప్లాన్లు, పన్ను అస్సెస్మెంట్ మరియు పన్ను రసీదుతో స్వయంగా గాని లేక ప్రతినిధి ద్వారా గాని లేదా న్యాయవాది ద్వారా గాని సబ్ కలెక్టర్, విజయవాడ వారి కార్యాలయం నందు కాంపిటెంట్ అథారిటీ భూసేకరణ మరియు సబ్ కలెక్టర్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా వారి సమక్షమునకు ఈ దిగువ తెలిపిన తేదిలలో హాజరు కావలెను.

జిల్లా పేరు	మండలం పేరు	గ్రామము పేరు	విచారణ జరుగు స్థలం	తేది మరియు సమయం
ఎన్టీఆర్ జిల్లా	విజయవాడ తూర్పు	1. గుణదల	సబ్ కలెక్టర్ వారి కార్యాలయం, విజయవాడ	తేది: 03.05.2023 ఉదయం: 10.00
		2. విజయవాడ పట్టణం (వి.ఎం.సి)		తేది: 04.05.2023 ఉదయం: 10.00

షెడ్యూల్

జిల్లా : ఎన్టీఆర్ జిల్లా   మండలం : విజయవాడ తూర్పు   గ్రామము : గుణదల

క్ర. సం	సర్వే నెం	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణము చ.మీలో	విస్తీర్ణము హెక్టార్లలో	పట్టాదారు(పి) & అనుభవదారు(E) లేదా (పి & ఇ)	భూమి యజమాని / ఆసక్తి గల వ్యక్తుల పేర్లు	కట్టడములు మరియు చెట్లు వివరములు
1	2	3	4	5	6	7	8	9
1	448/1A2	ప్రైవేటు	మెట్ట	154.24	0.015424	(పి & ఇ)	యలమంచిలి బసవేశ్వర రావు, యలమంచిలి రవి తండ్రి నాగేశ్వరరావు	మెట్లు
2	451/1B	ప్రైవేటు	మెట్ట	30.68	0.003068	(పి & ఇ)	బండారు శ్రీనివాసరావు	కాంపౌండ్ వాల్ & RCC బిల్డింగ్ జి+4
3		ప్రైవేటు	మెట్ట	28.47	0.002847	(పి & ఇ)	ఆర్జ వెంకట సీతారామ మోహన్, తండ్రి కుటుంబ రావు	కాంపౌండ్ వాల్ & మామిడి చెట్టు
4		ప్రైవేటు	మెట్ట	35.24	0.003524	(పి & ఇ)	ఆర్జ గిరిధర రావు, తండ్రి కుటుంబ రావు	కాంపౌండ్ వాల్
5		ప్రైవేటు	మెట్ట	31.14	0.003114	(పి & ఇ)	పొట్లూరి భాస్కర మూర్తి, తండ్రి జనార్దన్ మూర్తి	-
6		ప్రైవేటు	మెట్ట	22.80	0.00228	(పి & ఇ)	గుత్తికొండ హనుమంత రావు, గుత్తికొండ రామ మోహన్ రావు, తండ్రి రాధా కృష్ణ మూర్తి	కాంపౌండ్ వాల్ & వేప చెట్టు
7	452/1A12B	ప్రైవేటు	మెట్ట	33.58	0.003358	(పి & ఇ)	యార్లగడ్డ వీరభద్ర రావు, తండ్రి పట్టాభి రామయ్య	-
8		ప్రైవేటు	మెట్ట	9.73	0.000973	(పి & ఇ)	రోడ్	-
9		ప్రైవేటు	మెట్ట	19.35	0.001935	(పి & ఇ)	వంగర దుర్గ ప్రసాద్, తండ్రి సూర్య నారాయణ మూర్తి	కాంపౌండ్ వాల్ & మెట్లు
10	453/1A2	ప్రైవేటు	మెట్ట	15.18	0.001518	(పి & ఇ)	గుత్తికొండ అరుణ, భర్త వెంకట రత్నం	గ్రానైట్ మెట్లు
11		ప్రైవేటు	మెట్ట	3.00	0.0003	(పి & ఇ)	గుత్తికొండ శైలేష్ కుమార్, తండ్రి మోహన మూర్తి	మెట్లు
12		ప్రైవేటు	మెట్ట	8.43	0.000843	(పి & ఇ)	పరంజి జీవ బ్రహ్మానందం, తండ్రి రామ స్వామి	కాంపౌండ్ వాల్
13		ప్రైవేటు	మెట్ట	2.56	0.000256	(పి & ఇ)	రోడ్	-
14		ప్రైవేటు	మెట్ట	2.50	0.00025	(పి & ఇ)	S. మహీంద్రా మణి	కాంపౌండ్ వాల్
15		ప్రైవేటు	మెట్ట	0.82	0.000082	(పి & ఇ)	B. శిరీష కుమారి	కాంపౌండ్ వాల్
16	453/2A1B	ప్రైవేటు	మెట్ట	29.14	0.002914	(పి & ఇ)	ముత్తవరపు మురళి	కాంపౌండ్ వాల్ & ట్రాన్స్ఫార్మర్ పిల్లర్
17		ప్రైవేటు	మెట్ట	24.82	0.002482	(పి & ఇ)	పాలడుగు రమేష్ బాబు, తండ్రి వీరభద్ర రావు	-
18		ప్రైవేటు	మెట్ట	20.06	0.002006	(పి & ఇ)	వడ్లమూడి వెంకటరావు, తండ్రి రామ శేషయ్య	మెట్లు, ర్యాంప్
19	453/2A2B	ప్రైవేటు	మెట్ట	22.97	0.002297	(పి & ఇ)	పొట్లూరి భాస్కర మూర్తి, తండ్రి జనార్దన్ మూర్తి	-
	మొత్తం విస్తీర్ణం			494.71	0.049471			

జిల్లా : ఎన్టీఆర్ జిల్లా   మండలం : విజయవాడ తూర్పు   గ్రామము : విజయవాడ పట్టణం (వి.ఎం.సి)

క్ర. సం	NTS నెం.	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణము చ.మీలో	విస్తీర్ణము హెక్టార్లలో	పట్టాదారు(పి) & అనుభవదారు(E) లేదా (పి & ఇ)	భూమి యజమాని / ఆసక్తి గల వ్యక్తుల పేర్లు	కట్టడములు మరియు చెట్లు వివరములు
1	2	3	4	5	6	7	8	9
1	135/1B	ప్రైవేటు	మెట్ట	19.23	0.001923	(పి & ఇ)	కానూరు కోటేశ్వర రావు	-
2	136/1B	ప్రైవేటు	మెట్ట	7.65	0.000765	(పి & ఇ)	(1) బోయపాటి జగన్ మోహన్ రావు	ACC షాప్
3	136/1B	ప్రైవేటు	మెట్ట	20.10	0.002010	(పి & ఇ)	(2) బొబ్బ వెంకటేశ్వర రావు, తండ్రి రంగారావు	మెట్లు
4	136/1B	ప్రైవేటు	మెట్ట	33.09	0.003309	(పి & ఇ)	(3) కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్	కాంపౌండ్ వాల్
5	137/1B	ప్రైవేటు	మెట్ట	4.43	0.000443	(పి & ఇ)	(1) కాకర్ల సత్యనారాయణ, తండ్రి నాగ భూషణం	కాంపౌండ్ వాల్
6	137/1B	ప్రైవేటు	మెట్ట	17.17	0.001717	(పి & ఇ)	(2) భీమముడి రాజ్యలక్ష్మి, భర్త సాయి కృష్ణ	RCC బిల్డింగ్ జి+2
7	137/1B	ప్రైవేటు	మెట్ట	10.00	0.001000	(పి & ఇ)	(3) పొట్లూరి సాయి బాబు	RCC బిల్డింగ్ జి+2
8	137/1B	ప్రైవేటు	మెట్ట	6.22	0.000622	(పి & ఇ)	(4) మొహమ్మద్ మజీద్, తండ్రి మౌళి	RCC బిల్డింగ్ జి+2
9	137/1B	ప్రైవేటు	మెట్ట	18.35	0.001835	(పి & ఇ)	(5) భీమముడి రాజ్యలక్ష్మి, భర్త సాయి కృష్ణ	RCC బిల్డింగ్ జి+2
10	137/1B	ప్రైవేటు	మెట్ట	13.53	0.001353	(పి & ఇ)	(6) భాస్కర రావు, తండ్రి T.B.G. తిలక్	జి+1+ RCC బిల్డింగ్
11	137/1B	ప్రైవేటు	మెట్ట	5.32	0.000532	(పి & ఇ)	(7) భీమముడి రాజ్యలక్ష్మి, భర్త సాయి కృష్ణ	ACC షాప్
12	137/1B	ప్రైవేటు	మెట్ట	3.58	0.000358	(పి & ఇ)	(8) అబ్దుల్ ఖలీల్	ACC షాప్
13	143/1B	ప్రైవేటు	మెట్ట	3.62	0.000362	(పి & ఇ)	ఇబ్రహీం షరీఫ్, తండ్రి సైదుద్దీన్ షరీఫ్	RCC బిల్డింగ్
14	145/2A2	ప్రైవేటు	మెట్ట	3.34	0.000334	(పి & ఇ)	(1) భాస్కర్, తండ్రి T.B.G. తిలక్	వేపచెట్టు-1
15	145/2A2	ప్రైవేటు	మెట్ట	22.07	0.002207	(పి & ఇ)	(2) ఐనంపూడి విజయ సాయి ప్రసాద్, తండ్రి గోపాల క్రిష్ణయ్య	కాంపౌండ్ వాల్
16	145/2A2	ప్రైవేటు	మెట్ట	24.91	0.002491	(పి & ఇ)	(3) పిల్లి శైలజ సుబ్రహ్మణ్యం, భర్త సుబ్రహ్మణ్యం	RCC జి+2 బిల్డింగ్ కాంపౌండ్ వాల్
17	145/2A3	ప్రైవేటు	మెట్ట	9.66	0.000966	(పి & ఇ)	వెనిగళ్ళ హైమవతి, భర్త సాంబశివ రావు	ACC హౌస్
	మొత్తం విస్తీర్ణం			222.27	0.022227			

సం/- శ్రీమతి అదితి సింగ్, I.A.S., కాంపిటెంట్ అథారిటీ, భూ సేకరణ & సబ్ కలెక్టర్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

ఓటు బ్యాంకుపై గుబులు!

దూరమవుతున్న సాంప్రదాయ ఓటర్లు
ఆందోళనపడుతున్న బిజెపి, కాంగ్రెస్, జెడి(ఎస్)
కాషాయ పార్టీ విద్వేష వ్యూహాలు, ధరల పెరుగుదలపైనా జనాగ్రహం

న్యూఢిల్లీ : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదునుపెడుతున్నాయి. పార్టీల విమర్శలు, ప్రతి విమర్శలతో వాతావరణం వేడెక్కుతోంది. అన్ని రాజకీయ పార్టీలు తమ సాంప్రదాయ ఓట్ బ్యాంక్ దూరమవుతుండటంపై ఆందోళన చెందుతున్నాయి. వీరి మద్దతును మళ్లీ ఎలా పొందాలో అనే విషయంపై పార్టీలు ప్రణాళికలు వేస్తున్నాయి.



సాధారణంగా కర్ణాటకలో బిజెపికి లింగాయత్‌లు, కాంగ్రెస్‌కు వక్కలిగలు, అహిందలు, జనతాదళ్ (ఎస్)కు హస్సన్, మండ్యాలను సాంప్రదాయ ఓట్ బ్యాంక్‌గా భావిస్తుంటారు. తాజా ఎన్నికల్లో ఈ సాంప్రదాయ ఓట్ బ్యాంక్ దూరమవుతుందనే వార్తలు వస్తున్నాయి. ఇందుకు ఆ పార్టీలు చేసిన తప్పిదాలే కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు విపరీతంగా పెరిగిన ధరలు, మైనారిటీలపై విద్వేషం వెళ్లగక్కే అజెండా కూడా బిజెపికి నష్టం చేకూరుస్తుందని చెబుతున్నారు.

అధికారంలో బిజెపి విషయానికి వస్తే ఈ పార్టీ గుజరాత్‌లో అనుసరించిన విధానాన్నే కర్ణాటకలో కూడా అమలు చేయాలని ప్రయత్నం చేసి తీవ్రంగా భంగపడింది. టిక్కెట్ల కేటాయింపులో ఒక తరానికి చెందిన ప్రముఖ నాయకులను పూర్తిగా పక్కన పెట్టింది. వీరిలో ఎక్కువ మంది లింగాయత్ నాయకులే ఉన్నారు. తమకు టిక్కెట్లు రాకపోవడంతో లింగాయత్‌లకు చెందిన సీనియర్ నాయకులు జగదీశ్ షెట్టర్, లక్ష్మణ్ సవాదీ వంటి నాయకులు ఇతర పార్టీల్లోకి వెళ్లడంతో బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మొత్తం లింగాయత్ ఓటర్లే బిజెపిపై ఆగ్రహంతో ఉన్నారు. దీంతో కమలం పార్టీకి ఈ ఎన్నికల్లో కష్టాలు తప్పవని భావిస్తున్నారు. జగదీశ్ షెట్టర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం ఆ పార్టీకి ఎంతో లాభం చేస్తుందని బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డానే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించడం విశేషం. లింగాయత్‌లు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండటం కొత్త కాదు. 1991కు ముందు వారు కాంగ్రెస్ వైపునే ఉండేవారు. తరువాత నుంచి బిజెపికి దగ్గరగా మారారు. లింగాయత్‌లు మళ్లీ కాంగ్రెస్‌కు దగ్గర కావడం ఆ పార్టీకి మేలు చేస్తుందా.. లేదా అనేది ఎన్నికల ఫలితాల ద్వారానే వెల్లడవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే లింగాయత్‌లు కాంగ్రెస్‌కు దగ్గర కావడం వల్ల వక్కలిగలు, అహిందలు వంటి వారు ఆ పార్టీకి దూరమయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

జెడి(ఎస్) పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది. బిజెపి, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి 28 స్థానాల్లో జెడి(ఎస్) టిక్కెట్లు ఇచ్చింది. సొంత నేతలను కాదని ఇంత మందికి టిక్కెట్లు కేటాయించడంపై సొంత క్యాడర్, ఓటు బ్యాంక్‌లో అసంతృప్తి నెలకుంది. దేవగౌడ కుటుంబంలోని గొడవలు కూడా ఆ పార్టీకి ఇబ్బందులు సృష్టిస్తాయని భావిస్తున్నారు. హసన్ నియోజకవర్గం టిక్కెట్టు కోసం దేవగౌడ కుమారులు కుమారస్వామి, హెచ్‌డి రెవన్న భార్య భవాని రెవన్న పట్టుపట్టారు. చివరికి ఈ స్థానాన్ని వేరే వారికి కేటాయించాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితులతోనే 90 ఏళ్ల వయసులో కూడా దేవగౌడ ప్రచారం నిర్వహించాల్సి వస్తోంది. ఈ సారి కర్ణాటక ఎన్నికలు చాలా ఆసక్తికరంగా సాగుతాయని విశ్లేషకులు చెబుతున్నారు.

యోగిల ప్రచారంపై నిషేధం విధించండి
: ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై నిషేధం విధించాలని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది. ఈ ఇద్దరు నాయకులు మైనార్టీలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అభిషేక్ సింఘ్వి, పవన్‌కుమార్ బన్సాల్, ముకుల్ వాస్నిక్‌లతో కూడిన కాంగ్రెస్ నాయకుల ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను కలిసింది. అమిత్ షా, ఆదిత్యనాథ్ ఈ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి తప్పుడు, పక్షపాతధోరణితో కూడిన, మతపరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపింది. ఈ నాయకులపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల కార్యాలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని తెలిపారు.

1 నుంచి షిర్డీ బంద్

ముంబయి : షిర్డీలోని సాయిబాబా ఆలయానికి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)తో భద్రత కల్పించాలన్న సాయి సంస్థాన్ ట్రస్ట్ అధికారులు, మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సిఐఎస్ఎఫ్ భద్రతకు వ్యతిరేకంగా మే 1 నుంచి షిర్డీలో నిరవధిక బంద్‌కు దిగుతామని గ్రామస్తులు హెచ్చరించారు. ప్రస్తుతం బాబా ఆలయ భద్రతను సాయి సంస్థాన్ సిబ్బంది, ఆలయ ప్రాంగణ భద్రతను మహారాష్ట్ర పోలీసులు చూస్తున్నారు. ప్రతిరోజూ బాంబు స్క్వాడ్‌తో ఆలయాన్ని తనిఖీ చేస్తున్నారు. బాబా ఆలయ భద్రతపై సామాజిక కార్యకర్త సంజయ్ కాలే 2018లో బాంబే హైకోర్టులో పిటిషన్ వేశారు.

దీనిపై విచారణ చేపట్టిన ఔరంగాబాద్ కోర్టు.. షిర్డీ సంస్థాన్ అభిప్రాయాన్ని కోరింది.



గుజరాత్‌లో డిజిటల్ విద్య 'పూర్'

అహ్మదాబాద్ : 2022లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ విద్యను అందిస్తానని బిజెపి హామీ ఇచ్చింది. డిజిటల్ విద్యలో విప్లవాత్మక మార్పులకు అవసరమైన స్మార్ట్ తరగతి గదుల ఏర్పాటు విషయంలో రాష్ట్రం పనితీరు ఏ మాత్రం సంతృప్తికరంగా లేదు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ఇటీవల రాజ్యసభకు అందించిన సమాచారం ప్రకారం గుజరాత్‌లో 6,150 స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వీటిలో ప్రస్తుతం 420 తరగతి గదులు మాత్రమే నడుస్తున్నాయి. 2021-22లో కేంద్రం 4,335 స్మార్ట్ తరగతి గదుల ఏర్పాటుకు నిధులు అందించింది. వీటిలో ఏ ఒక్కటీ ప్రస్తుతం పనిచేయడం లేదు. మొత్తంగా చూస్తే గడచిన మూడేళ్లలో నిర్దేశిత లక్ష్యంలో ఏడు శాతమే నెరవేరింది. ఐదేళ్ల కాలంలో కేంద్రం ఒక్కో తరగతి గదికి రూ.0.38 లక్షలు కేటాయించింది. గుజరాత్‌కు 2020-21 సంవత్సరానికి రూ.43.5 కోట్లు అందించింది. 2021-22 సంవత్సరానికి రూ.104 కోట్ల బడ్జెట్ కేటాయించింది. 2023-24 సంవత్సరానికి మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, కర్ణాటక రాష్ట్రాలకు మాత్రం బడ్జెట్లు కేటాయించింది.

పేపర్ పబ్లికేషన్ (ప్రత్యామ్నాయ సేవ) ఫారం నెం.14 (రెగ్యులేషన్ 33(2) చూడవలెను)

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

(ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము)
31-31-21, నారాయణ భవనం, సాయి బాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020.

సత్యమేవ జయతే

డిమాండ్ నోటీసు

అప్పులు & దివాలా చట్టం 1993 నందలి రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961 నందలి రెండవ షెడ్యూలు 2వ నియమము ప్రకారం

RC/1057/2017 **17-04-2023**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **SARB**, విశాఖపట్నం
వర్సెస్
మెస్సర్స్ శ్రీ హర్ష వర్ధన్ మోడరన్ రైస్ మిల్స్ ప్రై లి మరియు ఇతరులు

దిగువ వారికి,

(సిడి 1) మెస్సర్స్ శ్రీ హర్ష వర్ధన్ మోడరన్ రైస్ మిల్స్ ప్రై లి, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ కోల గురవ రెడ్డి, తండ్రి. శ్రీ వెంకట రెడ్డి, డి.నెం.26-19-178, 2వ లేన్, ఎ.టి.అగ్రహారం, గుంటూరు.
(సిడి 2) శ్రీ కోల గురవ రెడ్డి, తండ్రి. శ్రీ వెంకట రెడ్డి, డి.నెం.5-33, జలగడవన్, బజార్ ఏరియా, దాచేపల్లి, గుంటూరు.
(సిడి 3) శ్రీమతి కోల అరుణ, భర్త. శ్రీ కోల గురవ రెడ్డి, డి.నెం.5-33, జలగడవన్, బజార్ ఏరియా, దాచేపల్లి, గుంటూరు.
(సిడి 4) శ్రీమతి కల్లం మస్తానమ్మ, భర్త. బ్రహ్మారెడ్డి, డి.నెం.26-19-178, 2వ లేన్, ఎ.టి.అగ్రహారం, గుంటూరు.
(సిడి 5) శ్రీమతి కల్లం లక్ష్మీ దేవి, భర్త. పేరి రెడ్డి, డి.నెం.26-19-178, 2వ లేన్, ఎ.టి.అగ్రహారం, గుంటూరు.
(సిడి 6) మెస్సర్స్ రామ బ్రహ్మ మోడరన్ రైస్ మిల్ ప్రై లి, నడింపల్లి గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా.

జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ దృష్ట్యా గౌరవనీయ ప్రెసిడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ద్వారా **OA/192/2014** ఆమోదించబడింది. మొత్తం **రూ.రూ.3,98,81,708.70 (అక్షరాల మూడు కోట్ల తొంభై ఎనిమిది లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల ఎనిమిది రూపాయల డెబ్బై పైసలు మాత్రమే)** వడ్డీతో పాటుగా @ 10.70% వడ్డీతో పాటు పైన పేర్కొన్న మొత్తంపై **తేది.25.04.2014** నుండి అర్ధ సంవత్సర వడ్డీతో పాటు చెల్లింపు తేదీ వరకు / ఖర్చులతో రియలైజ్ అవుతుంది. (ఉమ్మడిగా మరియు ప్రత్యేకంగా)

2. మీరు ఈ నోటీసు అందుకున్న తేది నుండి 15 రోజుల లోపు మొత్తం చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల "బ్యాంకు మరియు ఆర్థిక సంస్థల" చట్టం ప్రకారం ఋణాల రికవరీలోని 1993 నియమము ప్రకారం వసూలు చేయబడుతుందని ఆదేశించడమైనది.

3. దీని ప్రకారము మీరు కలిగియున్న ఆస్తుల మొత్తం వివరాలను అఫిడవిట్‌లో ప్రకటించాలని ఆదేశించడమైనది.

4. పై ఆదేశానుసారం, **తేది.29/05/2023 ఉదయం గం.10.30 ని.లకు** తదుపరి చర్యలు నిమిత్తం ఆదేశించిన అధికారి వారి ముందు హాజరవ్వాలని ఆదేశించడమైనది.

5. పైన పేర్కొని మొత్తానికి అదనంగా మీరు నిబంధనల ప్రకారం ఈ క్రింది విధంగా చెల్లించవలసి ఉంటుంది.

ఎ) సర్టిఫికెట్ / ప్రొసీడింగ్ ప్రకారం జారీ చేయబడిన నోటీసు తేది తరువాత నుండి అయ్యే ఖర్చులు గాని, విధించబడే వడ్డీలు గాని అదనంగా వసూలు చేయబడుతుంది.

బి) ఈ నోటీసు తయారీ మరియు ఇతర సేవా ప్రక్రియలకు అయ్యే ఖర్చులు, ఛార్జీలు మీ వద్ద నుండి వసూలు చేయబడునని అని మీకు తెలియపరచడమైనది.

(నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది.17/04/2023 న ఇవ్వబడినది)

(బి.యన్.యస్.వి.యస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పోరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'డేర్ హౌజ్', నెం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై -600 001.
శాఖా చిరునామా: 1వ మరియు 4వ అంతస్తు, శాంతి ప్లాజా, డో.నం.59-14-2ఎ, గాయత్రి నగర్, బెంజి సర్కిల్, విజయవాడ-520008

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002, సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు

కింద సంతకం చేసిన చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేస్తూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసులు జారీ చేయబడింది. చట్టంలోని 13 (2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలని పిలవడం జరిగింది. లేని పక్షంలో కంపెనీ తన హక్కులను చట్టంలోని ఉప-సెక్షన్ (4) యొక్క సెక్షన్ 13 యాక్ట్ కింద వడ్డీ మరియు ఖర్చులతో దాని బకాయిలను గ్రహించడానికి కింద పేర్కొన్న భద్రతను అమలు చేయడం ద్వారా మీపై చర్య తీసుకుంటుంది. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసులలోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

రుణ ఖాతా నెం.& రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	స్థిరాస్తి / ఆస్తి యొక్క వివరాలు
1) రుణ ఖాతా నెం. HE01VIJ00000011616 **డిమాండ్ నోటీసు తేది: 25.04.2023** 1) **శ్రీ. కృష్ణకుమార్ మామిడి,** తండ్రి. సర్వేశ్వర లింగం మామిడి (దరఖాస్తుదారులు), 2. శ్రీమతి. మామిడి స్వరాజ్యలక్ష్మి, భర్త. సర్వేశ్వర లింగం మామిడి (సహ దరఖాస్తుదారులు) 3. శ్రీమతి. మామిడి వరలక్ష్మి, భర్త. కృష్ణకుమార్ మామిడి (సహ దరఖాస్తుదారులు) : అందరి నివాసం: ఆర్/ఓ. డో.నం.1/241, శ్రీ నగర్ కాలనీ, సెంట్ జాన్స్ స్కూల్ వద్ద, గన్నవరం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521101. 4. శ్రీ. కృష్ణకుమార్ మామిడి, తండ్రి. సర్వేశ్వర లింగం మామిడి (దరఖాస్తుదారులు), కేరాఫ్. మెసెర్స్. పూర్ణిమ కూల్ డ్రింక్స్ అండ్ జనరల్ స్టోర్స్, డో.నం.7/423/1ఎ, చర్చి రోడ్డు, రాయ్ నగర్, గన్నవరం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521101.	Rs. 46,00,000/-	రూ.46,72,405/- 18.04.2023 నాటికి దానిపై తదుపరి వడ్డీతో.

ఆస్తి షెడ్యూల్: కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రేషన్, రామవరప్పాడు గ్రామం, మల్లెమూడి వారి వీధిలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో.నం.4-9ఎ, పాత డో.నం.4-8ఎ, మూల్యాంకనం నం.438 మరియు పాత మూల్యాంకనం నం.364, ఆర్.ఎస్.నం.127/2 కింద, మొత్తం స్థలం మరియు ఆర్‌సిసి భవనం నిర్మాణంతో 148 చ.గ.లు. లేదా 123.747 చ.మీ.లు., హద్దులు: తూర్పు: 15 అడుగుల వెడల్పు పంచాయతీ రోడ్డు, దక్షిణం: మామిడి సర్వేశ్వర లింగం యొక్క ఆస్తి, పడమర: చల్వాది నరసింహరావు యొక్క ఆస్తి, ఉత్తరం: చాగంటిపాటి కోటేశ్వరరావు యొక్క ఆస్తి.

తేది: 29.04.2023
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి
మెసెర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

స్వాధీనతా ప్రకటన

DCB BANK

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద అనుబంధరా4 ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతలు, **1) శ్రీ కొండా శ్రీనివాస రావు (రుణగ్రహీత),** 26-5-3, అమ్మిశెట్టి వారి వీధి, నగర పాలెం, గుంటూరు, ఆం.ప్ర. పిన్ కోడ్-522004, **మరియు:** 26/21/55ఇ, కెఎస్ఆర్ ట్రేడర్స్, నగరపాలెం టింబర్ డిపో ఏరియాలు, గుంటూరు, ఆం.ప్ర.- పిన్‌కోడ్-522004, **2) శ్రీ కొండా పవన్ సాయిరామ్ (సహ-రుణగ్రహీత),** 26-5-3, అమ్మిశెట్టి వారి వీధి, నగర పాలెం, గుంటూరు, ఆం.ప్ర. పిన్ కోడ్-522004, **3) శ్రీమతి కేసవర్ధిని కుమారి (సహ-రుణగ్రహీత),** 26-5-3, అమ్మిశెట్టి వారి వీధి, నగర పాలెం, గుంటూరు, ఆం.ప్ర. పిన్ కోడ్-522004, అనువారిని **సెక్షన్ 13(2) తేది: 23.01.2023** క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి, సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా వడ్డీ, ఇతర చార్జీలు మరియు ఖర్చులు మొ॥వాటితోపాటు రుణ ఖాతా నంబర్లు: **డిఆర్‌బిఎల్‌జియుఎన్00428528 & డిఆర్‌బిఎల్‌జియుఎన్00475169 & డిఆర్‌బిఎల్‌జియుఎన్00525694**లో చెల్లించాల్సిన బకాయి మొత్తాలు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **16.12.2022** నాటికి మొత్తాలు **రూ.22,79,582.31 పై.లు (రూపాయలు ఇరువై రెండు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై రెండు మరియు ముప్పై ఒక పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత, హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూలు 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇ ందు దిగువ వివరించిన ఆస్తిని **28 ఏప్రిల్, 2023**న **లాంఛనప్రాయంగా** స్వాధీనంచేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, సంబవించు వడ్డీ& ఇతర చార్జీలు, ఖర్చులు మొ॥వాటితోసహా **డిసిబి బ్యాంకు లిమిటెడ్** కు **రూ.22,79,582.31 పై. లు** ను చెల్లించుటకులోబడి ఉంటుంది.

ఆస్తి యొక్క షెడ్యూలు

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు టౌన్, నగరపాలెం, అమ్మిశెట్టి వారి వీధి, మున్సిపల్ పాత వార్డు నం.17, కొత్త వార్డు నం.23, బ్లాక్ నం.12, టి.ఎస్.నం.303, మున్సిపల్ డోర్ నం.26-5-3, అసెస్మెంట్ నం.37463, పాత మంగళూర్ టైల్డ్ ఇంటితోపాటు 80చ.గ.ల విస్తీర్ణపు సైటు. **సరిహద్దులు:** తూర్పు: పసుపులేటి రామారావు ఇల్లు-18-1/2", దక్షిణం: వెండర్ మిగతా టైల్డ్ ఇల్లు-39-9", పడమర: మున్సిపల్ రోడ్-18-1/2", ఉత్తరం: అమ్మిశెట్టి పుల్లయ్య టైల్డ్ ఇల్లు-39-9".

తేది: 29.04.2023
ప్రదేశం: గుంటూరు
డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.

పేపర్ పబ్లికేషన్ (ప్రత్యామ్నాయ సేవ) ఫారం నెం.14 (రెగ్యులేషన్ 33(2) చూడవలెను)

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

(ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము)
31-31-21, నారాయణ భవనం, సాయి బాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020.

సత్యమేవ జయతే

డిమాండ్ నోటీసు

అప్పులు & దివాలా చట్టం 1993 నందలి రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961 నందలి రెండవ షెడ్యూలు 2వ నియమము ప్రకారం

RC/1055/2017 **17-04-2023**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **SARB**, విశాఖపట్నం
వర్సెస్
మెస్సర్స్ కె పి ఆర్ టొబాకో కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ఏకైక ప్రొప్రయిటర్ శ్రీ కల్లం పేరి రెడ్డి & ఇతరులు

దిగువ వారికి,

(సిడి 1) మెస్సర్స్ కె పి ఆర్ టొబాకో కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ఏకైక ప్రొప్రయిటర్ శ్రీ కల్లం పేరి రెడ్డి, తండ్రి. బ్రహ్మారెడ్డి, డి.నెం.26-19-178, 2వ లేన్, ఎ.టి.అగ్రహారం, గుంటూరు.
(సిడి 2) శ్రీ కల్లం పేరి రెడ్డి, తండ్రి. బ్రహ్మారెడ్డి, డి.నెం.26-19-178, 2వ లేన్, ఎ.టి.అగ్రహారం, గుంటూరు.
(సిడి 3) శ్రీ జక్కంరెడ్డి బ్రహ్మారెడ్డి, తండ్రి. కోటి రెడ్డి, డి.నెం.26-19-178, 2వ లేన్, ఎ.టి.అగ్రహారం, గుంటూరు.
(సిడి 4) శ్రీమతి కల్లం మస్తానమ్మ, భర్త. బ్రహ్మారెడ్డి, డి.నెం.26-19-178, 2వ లేన్, ఎ.టి.అగ్రహారం, గుంటూరు.

జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ దృష్ట్యా గౌరవనీయ ప్రెసిడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ద్వారా **OA/195/2014** ఆమోదించబడింది. మొత్తం **రూ.2,18,62,641.77 (అక్షరాల రెండు కోట్ల పద్దెనిమిది లక్షల అరవై రెండు వేల ఆరు వందల నలభై ఒక్క రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే)** వడ్డీతో పాటుగా @ 14.50% వడ్డీతో పాటు పైన పేర్కొన్న మొత్తంపై **తేది.25.04.2014** నుండి అర్ధ సంవత్సర వడ్డీతో పాటు చెల్లింపు తేదీ వరకు / ఖర్చులతో రియలైజ్ అవుతుంది. (ఉమ్మడిగా మరియు ప్రత్యేకంగా)

2. మీరు ఈ నోటీసు అందుకున్న తేది నుండి 15 రోజుల లోపు మొత్తం చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల "బ్యాంకు మరియు ఆర్థిక సంస్థల" చట్టం ప్రకారం ఋణాల రికవరీలోని 1993 నియమము ప్రకారం వసూలు చేయబడుతుందని ఆదేశించడమైనది.

3. దీని ప్రకారము మీరు కలిగియున్న ఆస్తుల మొత్తం వివరాలను అఫిడవిట్‌లో ప్రకటించాలని ఆదేశించడమైనది.

4. పై ఆదేశానుసారం, **తేది.29/05/2023 ఉదయం గం.10.30 ని.లకు** తదుపరి చర్యలు నిమిత్తం ఆదేశించిన అధికారి వారి ముందు హాజరవ్వాలని ఆదేశించడమైనది.

5. పైన పేర్కొని మొత్తానికి అదనంగా మీరు నిబంధనల ప్రకారం ఈ క్రింది విధంగా చెల్లించవలసి ఉంటుంది.

ఎ) సర్టిఫికెట్ / ప్రొసీడింగ్ ప్రకారం జారీ చేయబడిన నోటీసు తేది తరువాత నుండి అయ్యే ఖర్చులు గాని, విధించబడే వడ్డీలు గాని అదనంగా వసూలు చేయబడుతుంది.

బి) ఈ నోటీసు తయారీ మరియు ఇతర సేవా ప్రక్రియలకు అయ్యే ఖర్చులు, ఛార్జీలు మీ వద్ద నుండి వసూలు చేయబడునని అని మీకు తెలియపరచడమైనది.

(నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది.17/04/2023 న ఇవ్వబడినది)

(బి.యన్.యస్.వి.యస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పటమట బ్రాంచ్, విజయవాడ-520010, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 54 ఆఫ్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన (సర్ఫేసి యాక్ట్, 2002)-డిమాండ్ నోటీసు

Ref : BR: SN : 2023-24 **తేది: 11-04-2023**

దిగువ వారికి,

ఋణగ్రహీతలు : 1. శ్రీ తేలు రాధాకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్, ఐఎఫ్ఎఫ్‌సిఐ టోక్యో, ఎమ్‌జి రోడ్, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ-520010.
2. శ్రీ తేలు రాధాకృష్ణ, తండ్రి : రామచంద్రారావు, డోర్ నెం.6-139, ఫ్లాట్ నెం.జిఎఫ్-4, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి రమ్య రెసిడెన్సీ, బిఎమ్‌పిఎస్ రోడ్, ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్.
3. శ్రీ తేలు రాధాకృష్ణ, 46-10-29, చిన్న గాంధీ బొమ్మ వీధి, దానవాయిపేట, రాజమండ్రి-533103.
4. శ్రీ తేలు రాధాకృష్ణ, తండ్రి : రామచంద్రారావు, డి.నెం.20-16-52, కామమ్ వారి వీధి, తుమ్మలోవ, రాజమండ్రి అర్బన్, తూ॥గో॥జిల్లా.
5. శ్రీమతి తేలు లావణ్య, భర్త : రాధాకృష్ణ, 20-16-52, ఎస్ఎఫ్3, సాయి రమ్య అపార్ట్‌మెంట్స్, బిఎమ్‌పిఎస్ రోడ్, ప్రసాదంపాడు గ్రామం, విజయవాడ-520008.
6. శ్రీమతి తేలు లావణ్య, భర్త : తేలు రాధాకృష్ణ, డోర్ నెం.6-139, ఫ్లాట్ నెం.జిఎఫ్-4, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి రమ్య రెసిడెన్సీ, బిఎమ్‌పిఎస్ రోడ్, ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్.

అయ్యా / అమ్మా,

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు ద్వారా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన మా బ్రాంచ్ నుండి మీరు వినియోగించుకున్న ఋణ సదుపాయములను సంబంధించి -ఎన్‌పిఏగా వర్గీకరించబడినది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **పటమట, విజయవాడ బ్రాంచ్** వారి వద్ద నున్న వారికి చెందిన ఋణ ఖాతా బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున **ది.07.04.2023** తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా **ది.07.04.2023 నాటికి రూ.18,58,828.68 పై (అక్షరాలా పద్దెనిమిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ సౌకర్యం	అమౌంట్ (లక్షలలో)	బకాయి మొత్తం (రూ.లలో)
1.042430100145896- Housing Loan	Rs.20.00 lakhs	Rs. 16,80,726.75
2.042430100225615	Rs.3.20 lakhs	Rs.1,78,101.93
Total		Rs.18,58,828.68

మీకు మేము అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమును ఏ మాత్రము చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మొత్తము **రూ.18,58,828.68 పై (అక్షరాలా పద్దెనిమిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** ఋణ పత్రములో చెప్పబడిన నియమ నిబంధనలోనున్న ఒప్పందపు వడ్డీరేటు ప్రకారము **తేది.01.04.2023** నుండి నెలవారీ వడ్డీతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

సెక్యూర్డు ఆస్తి వివరములు

కొల్లాట్రెల్ సెక్యూరిటీ : విజయవాడ రూరల్, ప్రసాదంపాడు, డోర్ నెం.6-139, ఆర్ ఎస్ నెం.74/7 లో శ్రీ సాయి రమ్య రెసిడెన్సీ నందలి మొత్తము 469 చ॥గ॥లలో అవిభాజ్యపు వాటాతో 30 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలము నందు నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నెం.జిఎఫ్-4, ప్లింత్ ఏరియా 680 చ॥అ॥లు, బాల్కనీ 100 చ॥అ॥లు, ఉమ్మడి ఏరియా 135 చ॥అ॥లు మరియు కార్ మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియా 125 చ॥అ॥లతో సహా యావత్తు ఆస్తి **శ్రీ తేలు రాధాకృష్ణ** గారికి చెందినది.

స్థలం హద్దులు : తూర్పు : ఉప్పాల లక్ష్మి గారి ఆస్తి, **దక్షిణం :** వల్లంటి సరోజిని, దొడ్డి లోకనాదం గార్ల ఆస్తి, **పడమర :** 30 అ॥ల వెడల్పు రోడ్, **ఉత్తరం :** బండి లక్ష్మీ కుమారి గారి ఆస్తి.

ఫ్లాట్ హద్దులు : తూర్పు : లిఫ్ట్ మరియు ఉమ్మడి వరండా, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం లభించిన అన్ని హక్కులను ఉపయోగించి హామి ఇవ్వబడిన ఆస్తుల విక్రయముతో బకాయిలు పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయిసొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెప్ట్ రికవరీ ట్రిబ్యూనల్ ద్వారా మీపై తగు న్యాయ పరమైన చర్యలు తీసుకొనుట మాకు తప్పనిసరి అవుతుంది.

2) సదరు చట్టం యొక్క 13(13) సెక్షన్ ప్రకారము, ఈ నోటీసు పొందిన అనంతరము మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్ యొక్క ఏ విధమైన ఉల్లంఘన జరిపినా తీవ్ర పరిణామాలకు గురిఅవుతారు.

3) సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

ప్రదేశం : విజయవాడ
తేది : 11.04.2023
సం/-ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇరిగేషన్, గనుల శాఖల్లో అవినీతి

• పోలీస్, విజిలెన్స్ అధికారుల అభిప్రాయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అవినీతి ఎక్కువగా జరిగే అవకాశాలు ఎక్కువగా నీటిపారుదల, గనులశాఖ, కొనసాగుతున్న ఇతర శాఖల పథకాల్లోనే ఉన్నాయని అవినీతి నిరోధకశాఖ, విజిలెన్స్ అభిప్రాయపడుతున్నాయి. ఇటీవల అన్ని కీలక శాఖలతో జరిగిన భేటీలో ఇదే అంశం ప్రస్తావనకు వచ్చింది. అవినీతిని నిర్మూలించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సాధారణ పరిపాలనశాఖ, ఎసిబి, విజిలెన్స్ కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్, ఇతర ప్రభుత్వ శాఖలతో జరిగిన భేటీలో పలు అంశాలను నిశితంగా చర్చించారు. పలు కేసులను అధ్యయనం చేసిన అనంతరం ఈ మూడు శాఖల్లోనే అవినీతి అధికంగా ఉన్నట్లు గుర్తించినట్లు స్వయంగా డిజిపి కూడా అభిప్రాయపడినట్లు తెలిసింది. ప్రధానంగా ఆయా శాఖల్లో పథకాల కోసం సక్రమంగా సర్వే లేకపోవడం, పథకాల నిర్మాణం పనుల్లో స్పష్టత కనిపించకపోవడం, సమర్ధవంతంగా చేయాలన్న తపన లేకపోవడం వంటివి కారణాలుగా ఇతర అధికారులు కూడా అభిప్రాయపడుతున్నారు. ప్రాజెక్టుల అంచనాల సమయంలో సరైన విధానాన్ని పాటించకపోవడం వల్ల మొత్తం



బడ్జెట్‌పైనే ప్రభావం పడుతోందని వారు అభిప్రాయపడటం గమనార్హం. నీటిపారుదల, రోడ్లు భవనాలు, వంటి నిర్మాణ రంగ శాఖల్లో పనిచేసే అధికారులు తమ వృత్తి నైపుణ్యాన్ని వదులుకోకూడదన్న భావాన్ని భేటీలో అధికారులు వ్యక్తం చేయడం విశేషం. ప్రత్యేక సంస్థల్లో పనిచేసే అధికారులు అన్ని శాఖల పనితీరుపైనా అవగాహన పెంచుకోవాలని, వాటిల్లోని సాంకేతిక అంశాలపై స్పష్టత సాధించాలని సూచించడం విశేషం. ప్రస్తుతమున్న చట్టాల్లో అనేకం అతి పురాతనమైనవిగా ఉన్నాయన్న భావాన్ని కూడా సీనియర్ అధికారులు వ్యక్తం చేయడం గమనార్హం. ప్రివెంషన్ ఆఫ్ కరప్షన్ చట్టంలోని సెక్షన్ 19-1 మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకునే శాఖలకు కూడా అధికారాలు ఇవ్వాలన్న సూచన వచ్చింది. అలాగే 1975లో వచ్చిన సర్క్యులర్‌లోని అంశాల మేరకు విచారణ శాఖలకు అధికారాలు ఉండాలన్న సూచన రావడం, దీనిపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించడం గమనార్హం. మరికొన్ని అంశాల్లో కూడా సవరణలు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతమున్న మార్గదర్శకాలు, నిబంధనలు కూడా చాలా పాతవని, వాటిని కూడా మార్చాల్సి ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు.

మణిపూర్‌లో సిఎం సభాస్థలికి నిప్పు

ఇంఫాల్ : మణిపూర్‌లో ఆ రాష్ట్ర సిఎం ఎన్ బీరెన్ సింగ్ పాల్గొనాల్సిన ఒక కార్యక్రమానికి సంబంధించిన వేదికకు కొందరు దుండగులు నిప్పు పెట్టారు. సిఎం షెడ్యూల్ ప్రకారం చురాచంద్‌పూర్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో శుక్రవారం పాల్గొనాల్సివుంది. అయితే ఆయన రాకకు ముందే సభా వేదికను కొందరు ధ్వంసం చేసి నిప్పంటించారు. కుర్చీలు, ఇతర ఆస్తులను ధ్వంసం చేశారు. ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన జిమ్‌లో క్రీడా పరికరాలకు సైతం ఆందోళనకారులు నిప్పంటించారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. అప్పటికే వందలాది కుర్చీలు అగ్నికి ఆహుతయ్యాయి. పరిస్థితి అదుపు తప్పటంతో చురాచంద్‌పూర్ యంత్రాంగం జిల్లాల్లో 144 సెక్షన్ విధించి భద్రతను కట్టుదిట్టం చేసింది. ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. ఈ నేపథ్యంలో సిఎం పర్యటన వాయిదాపడింది.

'పోస్టల్' ఆందోళనకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోస్టల్ ఉద్యోగుల జాతీయ సమాఖ్య (ఎన్ఎఫ్‌పిఇ) ఆలిండియా పోస్టల్ ఉద్యోగుల యూనియన్ (పి3) సంఘాల గుర్తింపు రద్దుకు వ్యతిరేకంగా పోరాడుతున్న పోస్టల్ ఉద్యోగుల ఆందోళనకు సిఐటియు రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో మోడీ ప్రభుత్వ పాలన చాలా నిరంకుశంగా నడుస్తోందని, విమర్శిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు, అభ్యుదయ వాదులు, పాత్రికేయులు, హక్కుల కార్యకర్తలపై పరివార శక్తులతో పోలీస్ స్టేషన్లలో తప్పుడు ఫిర్యాదులు చేయిస్తున్నారని తెలిపారు. ఆ ఫిర్యాదుల ఆధారంగా వారిని అరెస్టు చేయడం, వారి హక్కులను కాలరాయడం మోడీ ప్రభుత్వానికి ఒక ఆచారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఎన్ఎఫ్‌పిఇ, ఎఐపిఇయు-పి3 గుర్తింపు రద్దు చేసినప్పటికీ పోస్టల్ ఉద్యోగులు అత్యధికంగా తమ హక్కుల కోసం, పోస్టల్ రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఈ సంఘాల వైపే ఉంటారని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. ఎన్ఎఫ్‌పిఇ, ఎఐపిఇయు-పి3 యూనియన్లకు ట్రేడ్ యూనియన్ హక్కులు పునరుద్ధరణ జరిగేంత వరకు పోస్టల్ ఉద్యోగుల పోరాటానికి మద్దతు ఇస్తామని ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు పేర్కొన్నారు.

త్వరలో బందరు పోర్టుకు భూమి పూజ

• మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా వాసుల చిరకాల స్వప్నమైన బందరు పోర్టు నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి త్వరలోనే భూమి పూజ చేస్తారని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. మచిలీపట్నంలో ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం జరిగిన జిల్లా అభివృద్ధి పనుల సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ పోర్టుకు అవసరమైన భూ సేకరణ పూర్తయిందని, అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించారని చెప్పారు. మేలోనే పోర్టు నిర్మాణానికి భూమి పూజ, లబ్ధిదారులకు టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమాలు ఉంటాయన్నారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావుపై చంద్రబాబుకు ఎటువంటి ప్రేమా లేదని, తిరిగి అధికారంలోకి రావడానికే ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ఎన్‌టిఆర్‌కు వెన్నుపోటు పొడిచి ఆయన చావుకు కారణమైన వారు ఈ రోజు శతజయంతి ఉత్సవాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనంతరం మచిలీపట్నం వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రులు పేర్ని వెంకట్రామయ్య (నాని), కొడాలి



శ్రీ వెంకటేశ్వరరావు (నాని), పలువురు ఎమ్మెల్యే పాల్గొన్నారు.

డిఎస్‌పిఐ మంత్రి జోగి ఆగ్రహం

మచిలీపట్నం డిఎస్‌పి మాసుం బాషాపై మంత్రి జోగి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్ద సమావేశానికి వస్తున్న జిల్లా ఎస్‌పి జాషువాను లోనికి పంపే ప్రయత్నంలో మంత్రి జోగిని గమనించకుండా పక్కకు వెళ్లాలని డిఎస్‌పి అనడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

బిసిల గెలుపు టిడిపితోనే..

• టిడిపి నేత అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిసిల గెలుపు టిడిపితోనేనని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. బిసిలకు రాజ్యాధికారం ఇచ్చి రారాజులను చేసింది ఎన్‌టి రామారావు అని అన్నారు. సిఎం జగన్ జిమ్మిక్కులు ఎన్ని చేసినా టిడిపి నుంచి బిసిలను దూరం చేయలేరని పేర్కొన్నారు. టిడిపి బిసి సాధికార సమితి అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యాన విశ్వబ్రాహ్మణ, నగరాలు, చాత్తాడ, శ్రీవైష్ణవి, శిష్టకరణాలు సాధికార సమితుల శిక్షణ తరగతుల కార్యక్రమం టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగింది.

ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. బిసిలు అభివృద్ధి చెందాలంటే చదువుతూనే సాధ్యమని, ప్రత్యేకంగా రెసిడెన్సియల్ స్కూళ్లను ఎన్‌టిఆర్ తీసుకొచ్చారని చెప్పారు. జగన్‌ను తరిమేస్తేనే బిసిలకు మేలు జరుగుతుందని అన్నారు. బిసిల్లో ఉన్న చీలికలు మనల్ని మరింతగా వెనక్కి నెడుతున్నాయని కొల్లు రవీంద్ర అన్నారు. టిడిపి, చంద్రబాబు ఎప్పుడూ బిసిలను అభివృద్ధి చేయడంపైనే దృష్టిపెట్టినట్లు ఎమ్మెల్సీ రామారావు అన్నారు.

'సంక్షేమం'లో చంద్రబాబు విఫలం : డొక్కా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో దళితులకు సంక్షేమ పథకాల అమలులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ విమర్శించారు. దళితులకు సంక్షేమ పథకాలు అందించి, వారికి సాధికారత కల్పించడంలో సిఎం వైఎస్ జగన్‌కు ఎవరూ సాటిరారని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దళితుల కోసం జగన్ ప్రభుత్వం రూ.53 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. దళితుల అభివృద్ధికి ఎవరు ఏం చేశారు? అనే విషయంపై బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. చంద్రబాబు, లోకేష్ దళిత వ్యతిరేకులని విమర్శించారు.

ఢిల్లీలో టిటిడి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలోని గోల్‌మార్కెట్ సమీపంలో టిటిడి ఆధ్వర్యాన వేంకటేశ్వర స్వామి ఆలయంలో మే 4 నుంచి 12 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు సన్నాహాలు ఊపందుకున్నాయి.

కోవిడ్ నిబంధనలు పాటిస్తూ బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు టిటిడి స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు.

పోలవరం పై పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గోదావరి నది వరదలతో కాళేశ్వరం, పోలవరం ప్రాజెక్టుల పరిధిలో వాటిల్లిన నష్టాలపై తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. గతేడాది గోదావరి నదికి వచ్చిన వరదలతో కాళేశ్వరం ప్రాజెక్టు పంపుహౌస్లు మునిగిపోవడం, మోటార్లు దెబ్బతినడం, కాళేశ్వరం, పోలవరం వెనుక జలాలతో పెద్దమొత్తంలో పంట నష్టం చోటుచేసుకున్న తీరుపై ఆయన సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ అరవింద్ కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం పిటిషన్ విచారణ చేపట్టింది. పిటిషనరు తరపున న్యాయవాది శ్రవణ్ కుమార్ వాదనలు వినిపిస్తూ.. ప్రతిఏటా గోదావరి నది వరదలతో నష్టం వాటిల్లుతోందని తెలిపారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ.. సంబంధిత రెండు రాష్ట్రాల్లోని హైకోర్టులను ఆశ్రయించాలని, ఇంత సుదీర్ఘ జాప్యం తర్వాత ఇక్కడకు (సుప్రీం కోర్టు) రావడం సరికాదన్నారు. అనంతరం పిటిషన్‌ను కొట్టివేశారు.

నిరుపేదలే కిడ్నీ రాకెట్ ముఠా టార్గెట్

ప్రజాశక్తి - మధురవాడ (విశాఖపట్నం)

విశాఖలో కిడ్నీ మాఫియా కలకలం నేపథ్యంలో రోజుకో కొత్త విషయం వెలుగుచూస్తోంది. నిరుపేదలే కిడ్నీ రాకెట్ ముఠా లక్ష్యంగా చేసుకుంది. డబ్బు ఆశ చూపించి కిడ్నీలు కాజేయడమే వీరి ప్రధాన వ్యాపారంగా మారింది. ఈ ముఠా విశాఖలోని వాంబే కాలనీని వ్యాపారంగా ఎంచుకుంది. ఈ కాలనీకే చెందిన వినయ్ కుమార్ కిడ్నీ అపహరణ కేసు మరువక ముందే అదే ముఠా ఇదే కాలనీకి చెందిన ఒక యువకుడి కిడ్నీని కూడా తీసుకుందనే వార్త శుక్రవారం స్థానికులను కలవరపెట్టింది. శ్రీను అనే యువకునికి ముఠా సభ్యులు డబ్బు ఎరచూపి మూడు నెలల కిందట కిడ్నీ తీసుకున్నట్టు సమాచారం.

మళ్లీ పెరిగిన కోవిడ్ కేసులు

- ఒక్కరోజులోనే 44 మంది మృతి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు మళ్లీ పెరిగాయి. గత 24 గంటల్లో 7,533 కొత్త కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. 44 మంది మరణించారు. మొత్తం కేసుల సంఖ్య 4.49కోట్లకు చేరింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 53,852 యాక్టివ్ కేసులున్నాయి. మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. కరోనా రికవరీ రేటు 98.69 శాతంగా ఉంది.

మరో రూ.8లక్షలు డిపాజిట్ చేయండి

- గౌతమ్ నవలఖాను ఆదేశించిన సుప్రీం

న్యూఢిల్లీ : ఎల్గార్ పరిషద్ – మావోయిస్టు సంబంధాల కేసులో ప్రస్తుతం గృహ నిర్బంధంలో వున్న కార్యకర్త గౌతమ్ నవలఖాను మరో రూ.8లక్షలు డిపాజిట్ చేయాల్సిందిగా సుప్రీం కోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఆయన భద్రత కోసం పోలీసు సిబ్బందిని అందుబాటులో వుంచుతున్నందుకు ఈ మొత్తం చెల్లించాల్సి వుందని పేర్కొంది. గృహ నిర్బంధంలో వుంచాల్సిందిగా గతేడాది నవంబరు 10న ఆదేశాలు జారీ చేస్తూ, తొలుత రూ.2.4 లక్షలు డిపాజిట్ చేయాలని ఆదేశించింది. మొత్తంగా ఇప్పటికి రూ.66లక్షల మొత్తం పెండింగ్‌లో వుందని అదనపు సొలిసిటర్ జనరల్ (ఎఎస్‌జి) ఎస్.వి.రాజు పేర్కొన్న తర్వాత జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ బి.వి.నాగరత్నలతో కూడిన బెంచ్ పై ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం నిర్బంధంలో వున్న ముంబయిలోని పబ్లిక్ లైబ్రరీని ఖాళీ చేయాల్సిన అవసరం వున్నందున తనను అక్కడ నుండి వేరే ప్రాంతానికి తరలించాల్సిందిగా కోరుతూ నవలఖా పిటిషన్ పెట్టుకున్నారు. దానిపై రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాల్సిందిగా అదనపు సొలిసిటర్ జనరల్‌ను కోర్టు ఆదేశించింది. 45 నిముషాల పాటు నడిచేందుకు అనుమతినివ్వాల్సిందిగా నవలఖా పెట్టుకున్న పిటిషన్‌పై మార్గదర్శకాలను కోరాల్సి వుందని ఎఎస్‌జి చెప్పారు. పోలీసులు కూడా నవలఖాతోపాటు నడవాల్సిన పరిస్థితి వస్తోందని ఆయన చెప్పారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ, "నడకకు ఆదేశాలు ఇవ్వండి, ఆయన ఒక రకంగా వారికి మంచే చేస్తున్నారు, వారు (పోలీసులు) మరింత ట్రిమ్‌గా తయారవుతారు. చాలామంది ఫిట్‌గానే లేరు." అని వ్యాఖ్యలు చేసింది.

మాలిక్ ఇంటికి సిబిఐ అధికారులు..

న్యూఢిల్లీ: జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఢిల్లీలోని నివాసానికి శుక్రవారం సిబిఐ అధికారులు చేరుకున్నారు. పుల్వామాలో జవాన్లపై ఉగ్రవాదుల దాడికి కేంద్ర హోం శాఖ నిర్లక్ష్యమే కారణమని, విమానాలను కూడా ఇవ్వలేదని ఆయన ఇటీవల విమర్శించిన నేపథ్యంలోనే ఈ విచారణ జరుగుతోందని పలువురు విమర్శిస్తున్నారు. 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 మధ్యకాలంలో జమ్ముకాశ్మీర్ గవర్నర్‌గా పనిచేసిన సమయంలో రెండు ఫైళ్లకు ఆమోదముద్ర వేసేందుకు తనకు రూ.300 కోట్ల ముడుపులు ఆశచూపారంటూ ఆరోపణలు చేసిన మాజీ గవర్నర్‌ను విచారిస్తున్నారు. ఆర్‌కెపురం ప్రాంతంలోని సోమ్ విహార్‌లోని ఆయన నివాసానికి ఉదయం 11.45 సమయంలో అధికారులు వచ్చారు. ఆరోపణలపై వివరణ కోరేందుకే సిబిఐ ఆయనను ప్రశ్నించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ కేసులో మాలిక నిందితుడు, అనుమానితుడు కాదని పేర్కొన్నారు. గత ఏడు నెలల కాలంలో సత్యపాల్ మాలిక్‌ను సిబిఐ ప్రశ్నించడం ఇది రెండోసారి. జమ్ముకాశ్మీర్ గవర్నర్‌గా పదవి నుంచి తప్పుకున్న తర్వాత గతేడాది అక్టోబర్‌లో ఆయన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేశారు. తాజాగా మరోసారి వివరణ కోరుతూ సిబిఐ అధికారులు నోటీసులు పంపారు. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. నిజాలు మాట్లాడి కొందరు వ్యక్తుల పాపాలను బయటపెట్టానని, అందుకే సిబిఐ అధికారులు తనను కలుసుకోవచ్చున్నారు. తాను రైతు కొడుకునని, భయపడే ప్రసక్తే లేదన్నారు. నిజంపైనే నిలబడతానంటూ ట్వీట్ చేశారు.

ఇమ్రాన్ ఖాన్‌కు ముందస్తు బెయిల్



ఇస్లామాబాద్ : తిరుగుబాటు కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు మే 3వ తేదీ వరకు ముందస్తు బెయిల్‌ను కోర్టు శుక్రవారం మంజూరు చేసింది. ప్రభుత్వ వ్యవస్థలు, ప్రజల మధ్య విద్వేషాన్ని వ్యాప్తిచేసినందుకు, వ్యవస్థలకు, వాటి ఉన్నతాధికారులకు తీవ్ర నష్టాన్ని కలగజేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలపై మాజీ ప్రధానిపై ఇస్లామాబాద్‌లోని రామ్నా పోలీసు స్టేషన్‌లో ఈనెల ప్రారంభంలో మేజిస్ట్రేట్ మజ్సూర్ అహ్మద్ ఖాన్ ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. మార్చి 19న లాహోర్‌లోని జమన్ పార్క్ నివాసం నుంచి ఇమ్రాన్‌ఖాన్ మాట్లాడుతూ, ఐఎస్ఐ సీనియర్ అధికారిపై పలు తీవ్రమైన ఆరోపణలు చేశారని, ఆయన పేరు ప్రతిష్టలను దెబ్బతీసేలా మాట్లాడారని ఎఫ్ఐఆర్ పేర్కొంది. ఇస్లామాబాద్ హైకోర్టులో ఇమ్రాన్‌ఖాన్ శుక్రవారం బెయిల్‌కోసం దరఖాస్తు చేశారు. కేసును విచారించిన ప్రధాన న్యాయమూర్తి అమర్ ఫరూక్ లక్ష రూపాయల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేశారు. ఈ కేసు విచారణ కోసం ఇమ్రాన్‌ఖాన్ లాహోర్ నుంచి ఇస్లామాబాద్ వచ్చారు. తమ నేతకు సంఘీభావంగా పెద్ద సంఖ్యలో పిటిఐ కార్యకర్తలు న్యాయస్థానం వద్దకు వచ్చారు.

న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గం

- రెజ్లర్లు స్పష్టం
- రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు
- సోషల్ మీడియాలో పెరుగుతున్న మద్దతు



మీడియాతో మాట్లాడుతున్న వినేశ్ ఫొగాట్, చిత్రంలో సాక్షి మాలిక్, భజరంగ్ పునియా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తమకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని ప్రకటిస్తూ.. కుస్తీ యోధులు తమ పోరాటాన్ని ఉధృతం చేశారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్, బిజెపి అధ్యక్షుడు బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఫిర్యాదుపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు చేపట్టిన ఆందోళన ఆరో రోజు కూడా కొనసాగింది. ప్రపంచ స్థాయిలో భారత్‌కు పతకాలు సాధించిన మహిళా అథ్లెట్లు రాత్రింబవళ్లు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. నిరసనకారులకు సంఘీభావంగా అనేక రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, కార్మిక సంఘాలు, హర్యానా గ్రామాల నుంచి ఖాప్ పంచాయతీ సభ్యులు జంతర్ మంతర్‌కు వచ్చి సంఘీభావం తెలుపుతున్నారు. సోషల్ మీడియాలోనూ మద్దతు పెరుగుతోంది. ఒలింపిక్ ఛాంపియన్ షూటర్ అభినవ్ బింద్రా రెజ్లరకు మద్దతు ప్రకటించారు.

విచారించిన సుప్రీం ధర్మాసనం

బ్రిజ్ భూషణ్‌పై ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని సుప్రీం కోర్టుకు ఢిల్లీ పోలీసులు తెలిపారు. అనంతరం ఢిల్లీ పరిధిలోని ఖన్నాట్ పోలీసు స్టేషన్‌లో బ్రిజ్ భూషణ్ వేధింపులపై రెండు కేసులను, ఎఫ్ఐఆర్‌లను నమోదుచేశారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని రెజ్లర్లు ప్రకటించారు. ఢిల్లీ పోలీసులపై తమకు నమ్మకం లేదని రెజ్లర్లు మీడియాకు బహిరంగంగానే చెప్పారు. 'ఆరు రోజుల నిరసన తరువాత ఇప్పుడు కేసు పెట్టవచ్చని అంటున్నారు. లొసుగులతో ఎఫ్ఐఆర్ సిద్ధం చేస్తున్నారు. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలన్న డిమాండ్‌లో ఎలాంటి మార్పు ఉండదు. ఆయనను పదవి నుంచి తొలగించాలి. ఆయన అధికార పార్టీ ఎంపి. దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉంది. నిష్పక్షపాత విచారణ జరగాలి. సుప్రీంకోర్టుపై మాకు పూర్తి నమ్మకం ఉంది" అని రెజ్లర్లు వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియా పేర్కొన్నారు. వివిధ రంగాల నుంచి తమకు లభిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. పిటి ఉష స్పందనపై రెజ్లర్లు విచారం వ్యక్తం చేశారు. ఓ మహిళ అయ్యుండి తోటి మహిళా రెజ్లర్ల సమస్యను ఉష పట్టించుకోలేకపోతున్నారని సాక్షి మాలిక్, వినేశ్ ఫొగాట్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో క్రమశిక్షణను ఉల్లంఘించడమేముందన్నారు. గతంలో తన అకాడెమీ విషయంలో ఉష స్వయంగా మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్న విషయాన్ని రెజ్లర్లు గుర్తు చేశారు. తాను పోలీసుల దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ వెల్లడించారు. తాను చట్టం నుంచి పారిపోవడం లేదని, తాను తన నివాసంలోనే ఉన్నానని చెప్పారు.

పిటి ఉష క్షమాపణ చెప్పాలి : ప్రజా సంఘాలు

"మల్లయోధుల నిరసన క్రమశిక్షణారాహిత్యంతో కూడుకున్నది. దేశ ప్రతిష్టను దిగజార్చింది" అని భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, ఎంపి పిటి ఉష చేసిన ప్రకటనను సిఐటియు, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించాయి. పిటి ఉష క్షమాపణ చెప్పాలని, ఐఒఎ అధ్యక్షురాలిగా కొనసాగే నైతిక హక్కు ఆమెకు లేదని పేర్కొన్నాయి.

ఎన్ఎఫ్‌పిఇ, ఎఐపిఇయు గుర్తింపు రద్దు

- కేంద్ర సమాచార శాఖ మంత్రిత్వ శాఖ నిర్ణయం
- పోస్టల్ సంఘాల రద్దును ఖండించిన సిఐటియు
- ప్రైవేటీకరణను వ్యతిరేకించినందుకే : యూనియన్ నేతలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతుల ఆందోళనకు ఆర్థిక సాయం చేశారనే కారణంతో దేశంలోని మెజారిటీ తపాలా ఉద్యోగుల మద్దతు ఉన్న ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐపిఇయు), నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ (ఎన్ఎఫ్‌పిఇ)ల గుర్తింపును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (సర్వీస్ అసోసియేషన్ గుర్తింపు) రూల్స్–1993 ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుబంధ కార్మిక సంఘం బిఎంఎస్ పోస్టల్ సంఘం భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (బిపిఇఎ) ఫిర్యాదుతోనే ఈ చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సిఐటియు ఖండించింది. 1920లో కలకత్తాలో ఏర్పాటైన ఎఐపిఇయు, దేశంలోని పురాతన యూనియన్‌లలో ఒకటి. ఎన్ఎఫ్‌పిఇ అనేది ఎఐపిఇయుతో సహా ఎనిమిది పోస్టల్ ఉద్యోగుల సంఘాలతో అనుబంధంగా ఉన్న రంగంలో అతిపెద్ద సమాఖ్య. 2021 మార్చి 31న రైతు ఉద్యమానికి రూ.30 వేలను ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ గ్రూప్ 'సి' ఖాతా నుంచి చెల్లించినట్లు కేంద్రం ఆరోపిస్తోంది. రాజకీయాలకు అతీతంగా రైతుల ఆందోళనకు సహాయ సహకారాలు అందించా లన్న సమాఖ్య వాదనను ప్రభుత్వం అంగీకరించలేదు. ఫెడరేషన్, దాని అనుబంధ సంస్థలు రూ.4,935 ఖర్చుచేసి సిపిఎం నుంచి పుస్తకాలు కొనుగోలు చేశాయని, సిఐటియుకి రూ.50 వేలు విరాళంగా ఇచ్చాయని ప్రభుత్వం ఆరోపించింది. దాదాపు రూ.17 లక్షల కోట్ల విలువైన ఆర్థిక సేవల వ్యాపారాన్ని కలిగి ఉన్న పోస్టల్ శాఖ కార్యకలాపాలను ప్రైవేటీకరించేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను ఎన్ఎఫ్‌పిఇ ప్రతిఘటించడంతో కేంద్రం వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల ఉద్యోగులు సమ్మెకు దిగారు. పదేళ్ల క్రితం, ఉద్యోగుల మధ్య జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో 75 శాతం ఓట్లతో ఎన్ఎఫ్‌పిఇ ఆమోదించబడింది. అప్పట్లో బిఎంఎస్‌కు ఐదు శాతం ఓట్లే వచ్చాయి. వచ్చే ఏడాది మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ జరగనుండగా, కేంద్రం ఈ చర్య తీసుకున్నట్లు ఎన్ఎఫ్‌పిఇ ప్రధాన కార్యదర్శి పికె మురళీధరన్ విమర్శించారు. పోస్టల్ శాఖలోని నాలుగున్నర లక్షల మంది ఉద్యోగుల్లో మూడు లక్షల మందికి పైగా ఉద్యోగుల మద్దతు ఎన్ఎఫ్‌పిఇకి ఉంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సాంప్రదాయ సంఘమని, గుర్తింపు రద్దుపై అన్ని స్థాయిల్లో గట్టిగా పోరాడుతుందని మురళీధరన్ తెలిపారు.

పనికిమాలిన కారణాలతో గుర్తింపు రద్దు : సిఐటియు

పనికిమాలిన కారణాలతో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ (ఎన్ఎఫ్‌పిఇ), ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ గ్రూప్–సి గుర్తింపును రద్దు చేసిన కేంద్ర ప్రతీకార చర్యలను సిఐటియు ఖండించింది. ఈ మేరకు శుక్రవారం సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ప్రకటన విడుదల చేశారు. రైతులు, తోటి శ్రామిక ప్రజలకు సంఘీభావం తెలియజేయడమే కాకుండా, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎన్ఎఫ్‌పిఇ తీవ్రంగా ప్రతిఘటిస్తోందని పేర్కొన్నారు. తపాలా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై ప్రభుత్వ ప్రతీకార చర్యలకు వ్యతిరేకంగా నిర్వహించే నిరసన పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు. ఎన్ఎఫ్‌పిఇ, ఎఐపిఇయులపై గుర్తింపు రద్దు ఉత్తర్వులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం, పోస్టల్ శాఖను సిఐటియు డిమాండ్ చేసింది.



రక్షణ భాగస్వామ్యం పట్ల నిబద్ధత

- పునరుద్ఘాటించిన భారత్, రష్యా

న్యూఢిల్లీ : షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) రక్షణ మంత్రుల సమావేశం సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రష్యా రక్షణ మంత్రి ఆర్మీ జనరల్ సెర్గి షోయిగుతో శుక్రవారం ద్వైపాక్షిక సమావేశం జరిపారు. రెండు దేశాల సైన్యాల మధ్య సంబంధాలు, పారిశ్రామిక భాగస్వామ్యంతో సహా ద్వైపాక్షిక రక్షణ సహకారానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు మంత్రులు చర్చించారని పత్రికా ప్రకటన పేర్కొంది. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంపై, దానికి మరింత ఊపునిచ్చేందుకు అవసరమైన మార్గాలపై చర్చించారని ప్రకటన తెలిపింది. ప్రాంతీయ శాంతి, భద్రతలకు సంబంధించిన అంశాలపై కూడా వారు చర్చించారు. ఇరు దేశాల మధ్య విశ్వాసం, పరస్పర గౌరవం కొనసాగుతుండడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. రక్షణ రంగ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా గల నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు. భారత్, రష్యాల మధ్య విశిష్టమైన, శాశ్వతమైన, కాల పరీక్షకు నిలిచిన సంబంధాలు నెలకొన్నాయని వారు పేర్కొన్నారు.

రాజ్‌నాథ్ అధ్యక్షతన ఎస్‌సిఒ సమావేశం

ప్రాంతీయ భద్రతా సవాళ్లు, సంబంధిత అంశాలపై ఎస్‌సిఒ సమావేశం చర్చించింది. ఈ సమావేశానికి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. సభ్య దేశాల మధ్య రక్షణ సహకారాన్ని పెంపొందించేందుకు ఎస్‌సిఒ చాలా కీలకమైన సంస్థగా భారత్ భావిస్తోందని సింగ్ తన ప్రారంభ ఉపన్యాసంలో పేర్కొన్నారు. ఎస్‌సిఒ సభ్య దేశాల మధ్య విశ్వాసం, సహకారం భావనను మరింత బలోపేతం చేయాలని భారత్ భావిస్తోందన్నారు. చైనా, రష్యా, తజకిస్తాన్, ఇరాన్, కజకస్తాన్ దేశాల రక్షణ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇక నాట్‌గ్రిడ్ నిఘా..!

కేంద్ర హోం శాఖ డేగ కన్ను..

రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేయటానికి పెగాసెస్ స్పైవేర్‌తో నిఘా పెడితే.. ఇపుడు దేశప్రజలపై నిఘా కోసం ప్రత్యేక టూల్‌ను కేంద్రం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే మత విభజన రాజకీయాలతో చేటు తెస్తోంది. ఇప్పుడు జనం కదలికలపై అడుగడుగునా నిఘా పెడుతూ వ్యక్తిగత గోప్యత హక్కును హరించేందుకు జాతీయ ఇంటటెలిజెన్స్ గ్రిడ్ (నాట్ గ్రిడ్)ను ముందుకు తెస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఈ చర్య పౌర స్వేచ్ఛకు మరణ శాసనం లాంటిదని రాజకీయ నాయకులు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు విమర్శిస్తున్నారు.



న్యూఢిల్లీ : విమానాశ్రయాలు, రైల్వేలు, పాన్ రికార్డులు, బ్యాంకులు, పాస్‌పోర్టులు, క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (సిసిటిఎన్ఎస్), టెలికం సర్వీస్ ప్రొవైడర్లు, వాహనాల రిజిస్ట్రేషన్ డేటా, జాతీయ జనాభా పట్టిక (ఎన్‌పిఆర్), ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ (ఒఎస్ఐఎన్‌టి), కార్పొరేట్ వివరాలు, ఇలా మరే ఇతర వివరాలైనా సరే, రియల్ టైమ్ సమాచారాన్ని అందించడం ద్వారా వ్యక్తుల, ఇతర సంస్థలపై నిఘాను పెంచడానికి జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (నాట్‌గ్రిడ్)ను సిద్ధం చేస్తున్నట్లు హిందూ దినపత్రిక తన వార్తా కథనంలో పేర్కొంది.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నాట్‌గ్రిడ్ అభివృద్ధిపరిచిన కేంద్రీకృత డేటాబేస్, ఆర్థిక, ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించి ఒక వ్యక్తి లేదా కంపెనీ తాలుకా అన్ని డిజిటల్ వివరాలను తీసుకుంటోంది. ఎక్కడన్నా అనుమానాస్పద లావాదేవీలను గుర్తించగల లక్షణాన్ని కూడా ఇది అంతర్గతంగా కలిగివుందని ఆ కథనం పేర్కొంది. ప్రయివేట్, ప్రభుత్వ, అధికార డేటాను ఉపయోగించి జరిపే ఈ నిఘా కార్యకలాపాలు రెండు దశల్లో అమలవుతాయి. మొదటి దశలో నాట్‌గ్రిడ్, సమాంతర టెలికం కంపెనీలతో, ఎన్నికల కమిషన్, ఎయిర్‌లైన్స్ డిజిటల్ డేటాబేస్‌లతో ఏకీకృతమవుతుంది. వీటిమధ్య సంబంధాలు నెలకొన్న తర్వాత, ఒక వ్యక్తి లేదా సంస్థకు సంబంధించిన పూర్తి, సమగ్ర వాస్తవిక సమాచారాన్ని 39 కేంద్ర, రాష్ట్ర సంస్థలకు నాట్‌గ్రిడ్ అందచేయగలుగుతుంది. పాన్ రికార్డులు, క్రెడిట్ కార్డు వివరాలతో సహా బ్యాంక్ సదుపాయాలు, పాస్‌పోర్టులు, కంపెనీ వివరాలు, రైల్వే సరుకు రవాణా, ఇమ్మిగ్రేషన్, వాహనాల రిజిస్ట్రేషన్, ఎన్‌పీఆర్ డేటా ఇవన్నీ ఇప్పటికే ఒక క్లిక్‌తో కేంద్ర, రాష్ట్ర సంస్థలకు అందుబాటులో వున్నాయి. ఇక రెండవ దశలో, డేటా విశ్లేషకులు, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి వెబ్ బేస్డ్ అప్లికేషన్లను సమన్వయ పరిచి, సంపూర్ణమైన డిజిటల్ సమాచారాన్ని జాతీయ భద్రతా ప్రయోజనాలకు అందించగలుగుతారని ఆ వార్తా కథనం పేర్కొంది. కేవలం అధీకృత ప్రభుత్వ కస్టమర్‌కు మాత్రమే ఈ డేటా అందుబాటులో వుంటుందని అధికారులు చెబుతున్నారు.

సరిహద్దుల వద్ద పరిస్థితి స్థిరంగా వుంది

- రాజ్‌నాథ్‌కు చెప్పిన చైనా రక్షణ మంత్రి

బీజింగ్ : భారత్, చైనా సరిహద్దుల వద్ద సాధారణంగా పరిస్థితులు సుస్థిరంగా వుంటాయని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉభయ పక్షాలు కూడా సరిహద్దు సమస్యపై సముచితమైన వైఖరి తీసుకోవాలని, సాధారణ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించింది. సరిహద్దు ఒప్పందాలను ఉల్లంఘించడం వల్ల ద్వైపాక్షిక సంబంధాల ప్రాతిపదిక తుడిచిపెట్టుకు పోయిందని భారత్ పేర్కొన్న నేపథ్యంలో చైనా పై రీతిన స్పందించింది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సమావేశం కోసం న్యూఢిల్లీలో వున్న చైనా రక్షణ మంత్రి జనరల్ లీ షాంగ్ఫూ గురువారం రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమయ్యారు. 2020 మే నుండి తూర్పు లడఖ్‌లో నెలకొన్న ప్రతిష్టంభనపై ఇరువురు మంత్రులు చర్చించారు. ప్రస్తుతమున్న ఒప్పందాలకు అనుగుణంగా సరిహద్దు సమస్యలన్నింటినీ పరిష్కరించుకోవాలని భారత్ పేర్కొంది. ద్వైపాక్షిక సంబంధాలపై, మిలటరీలపై ఉభయ పక్షాలు పరస్పరం అభిప్రాయాలు మార్పిడి చేసుకున్నారు. ప్రస్తుతం చైనా – భారత్ సరిహద్దు వద్ద పరిస్థితి స్థిరంగానే వుందని, మిలటరీ, దౌత్య మార్గాల ద్వారా ఉభయ పక్షాలు కమ్యూనికేషన్‌ను కొనసాగిస్తున్నాయని జనరల్ లీ అన్నారు. "ఉభయ పక్షాలు దీర్ఘకాలిక దృక్పథాన్ని తీసుకుని, సరిహద్దు సమస్యను సముచితమైన రీతిలో వుంచాలని, సరిహద్దుల వద్ద పరిస్థితిని సాధారణ స్థాయికి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సి వుందని పేర్కొన్నారు.

జియా ఖాన్ ఆత్మహత్య కేసులోసూరజ్ పంచోలి నిర్దోషి

- ముంబయి సిబిఐ ప్రత్యేక కోర్టు తీర్పు

ముంబయి : 2013 జియా ఖాన్ ఆత్మహత్య కేసులో నటుడు సూరజ్ పంచోలిని శుక్రవారం ముంబయిలోని సిబిఐ ప్రత్యేక కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. సరైన సాక్ష్యాధారలు లేని కారణంగా సూరజ్ పంచోలిని జడ్జి ఎఎస్ సయ్యద్ నిర్దోషిగా ప్రకటించారు. తమ తీర్పునకు వ్యతిరేకంగా బాంబే హైకోర్టులో అప్పీల్ చేసుకోవచ్చునని జియా ఖాన్ తల్లి రబియా ఖాన్‌కు తెలిపారు. యువతి ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరమైన సంఘటన అని, ఈ కేసులో నిందితుడికి వ్యతిరేకంగా ఎలాంటి బలమైన సాక్ష్యాధారాలు లేవని కోర్టు తెలిపింది. 2013 జూన్ 3న బాలీవుడ్ నటి జియా మృతదేహాన్ని గుర్తించారు.



'కామ్రేడ్‌గా నా జీవితం'

- శైలజా టీచర్ పుస్తకం ఆవిష్కరణ
- కమ్యూనిస్టుల జీవితం పూలబాట కాదు : విజయన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కమ్యూనిస్టుల జీవితం ఎప్పుడూ పూల బాట కాదని, ముళ్లను తొలగించి కష్టాలను అధిగమించడం ద్వారానే ముందుకు వెళ్లగలమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. శుక్రవారం నాడిక్కడ కేరళ హౌస్‌లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, కేరళ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కెకె శైలజ టీచర్ రచించిన 'మై లైఫ్ యాజ్ ఎ కామ్రేడ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకానికి మంజు సారా రాజన్ సహ రచయితగా ఉన్నారు. అనంతరం విజయన్ మాట్లాడుతూ ఒకవైపు ప్రజల సమస్యలకు పరిష్కారాలు వెతకడం సవాలు, మరోవైపు కమ్యూనిస్టు ఆలోచనలను రూపుమాపేందుకు ఇతర ప్రపంచ శక్తులు చేస్తున్న దాడిని ఎదుర్కొనే సవాళ్ల మధ్యే కమ్యూనిస్టుగా ఎదుగుతున్నారని తెలిపారు. రాజకీయ కార్యకర్తల ఆత్మకథలు కేవలం జీవిత గాథలు కావని, ఇది దేశ చరిత్రకు, ప్రజలకు దగ్గరగా ఉంటాయని అన్నారు. ఈ పుస్తకం చరిత్రకు, వర్తమానానికి అద్దం పట్టిందని అభివర్ణించారు. మశూచి విజృంభిస్తున్నప్పుడు రోగులకు పాలిచ్చేందుకు ముందుకొచ్చిన వ్యక్తి శైలజ అమ్మమ్మ ఎంకె కల్యాణిని అని కొనియాడారు. కోవిడ్ మహమ్మారిపై పోరాటంలో మనవరాలు శైలజ ముందంజలో ఉన్నారని కితాబిచ్చారు. పార్టీ నిర్మాణ వ్యవహారాల్లో చూపిన నాయకత్వ పటిమే ఆమెకు మంత్రి పదవి లభించేందుకు దోహదపడిందని విజయన్ అన్నారు.

సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా పుస్తకాన్ని అందుకున్నారు. పుస్తకాన్ని ప్రచురించడానికి ధైర్యం చేసినందుకు జగ్గర్‌నాట్‌ను బృందాకరత్ అభినందించారు. జస్టిస్ కురియన్ జోసెఫ్ మాట్లాడుతూ.. మహిళలు మరకలేని చేతులతో ప్రజాక్షేత్రంలో కొనసాగవచ్చనడానికి కెకె శైలజ ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణి అలీ, ఎంఎ బేబి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్, కేంద్ర కమిటీ సభ్యులు పికె శ్రీమతి, సిఎస్ సుజాత, మరియం దావలే, ఎస్.పుణ్యవతి, మంత్రులు కె రాధాకృష్ణన్, కెఎన్ బాలగోపాల్, పి రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

మీడియా ముందు పరేడ్ ఎందుకు?

- అతిక్ అహ్మద్, సోదరుడి హత్యలపై యుపి సర్కార్‌ని ప్రశ్నించిన సుప్రీం
- మూడు వారాల్లోగా సమగ్ర అఫిడవిట్ దాఖలుకు ఆదేశం

న్యూఢిల్లీ : పోలీసు కస్టడీలో వుంటుండగా, గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపి అతిక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రఫ్ హత్య జరిగిన తర్వాత తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాల్సిందిగా సుప్రీం కోర్టు శుక్రవారం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వారిద్దరిని అంబులెన్సులో నేరుగా ఆస్పత్రి గేటు వద్దకు తీసుకెళ్లకుండా మీడియా ముందు ఎందుకు పరేడ్ నిర్వహించారంటూ యుపి ప్రభుత్వ అటార్నీని నిలదీసింది. ఈ నెల 15న రొటీన్ మెడికల్ చెకప్ కోసం ప్రయాగ్‌రాజ్‌లోని మోతీలాల్ నెహ్రూ డివిజనల్ ఆస్పత్రికి రాత్రి 10.30గంటల సమయంలో పోలీసులు అతిక్ సోదరులను తీసుకురాగా, జర్నలిస్టుల పేరుతో వచ్చిన ముగ్గురు దుండగులు వారిద్దరినీ కాల్చి చంపారు. "వారిని ఆస్పత్రి ఎంట్రన్స్ వరకు నేరుగా తీసుకెళ్లకుండా మధ్యలో ఎందుకు పరేడ్ చేశారు? మేం వీడియో చూశాం' అంటూ జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంచ్ సీనియర్ న్యాయవాది ముకుల్ రోహాతగిని ప్రశ్నించింది. పైగా ఆ సమయంలో వారిని మెడికల్ చెకప్ కోసం తీసుకెళుతున్నట్లు ఆ దుండగులకు ఎలా తెలిసింది? ఏ ఆస్పత్రికి తీసుకెళుతున్నారో కూడా ఎలా తెలిసిందని వారు నిలదీశారు. దానిపై రోహాతగి స్పందిస్తూ, ప్రతి రెండు రోజులకోసారి వారిని వైద్య పరీక్షల నిమిత్తం తీసుకువస్తామని, అందుకు పోలీసు కస్టడీ అవసరమవుతుందని, తమకు తెలిసినంతవరకు ఆ దుండగులు వరుసగా మూడు రోజుల నుండి వస్తున్నారని చెప్పారు. వారిద్దరు పోలీసు కస్టడీలో వుంటుండగా హత్యకు గురి కావడాన్ని రోహాతగి సమర్ధించుకోవడానికి ప్రయత్నించారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ అతిక్, ఆయన సోదరుడు, కుమారుడు, మరో సహచరుడు హత్యలకు గురి కావడం, యుపి ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలను తెలియజేస్తూ మూడు వారాల్లోగా సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని సుప్రీం బెంచ్ ఆదేశించింది.

సూడాన్ నుంచి 754 మంది రాక

న్యూఢిల్లీ : సూడాన్ నుంచి 754 మంది భారతీయులు శుక్రవారం స్వదేశానికి చేరుకున్నారు. వీరిలో 392 మంది భారత వాయు సేనకు చెందిన సి–17 యుద్ధవిమానం ద్వారా న్యూఢిల్లీకి చేరుకున్నారు. మరో 362 మందిని బెంగళూరుకు మరో విమానం ద్వారా తీసుకొచ్చారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటి వరకూ 1,360 మందిని సూడాన్ నుంచి తీసుకొచ్చారు. అంతర్యుద్ధంతో అల్లాడుతున్న సూడాన్‌లో చిక్కుకున్న తమ దేశస్తులను అమెరికా, యూరప్‌సహా పలు దేశాలు ముందుగానే తరలించిన సంగతి తెలిసిందే. వాటికంటే కొంత ఆలస్యంగా భారతీయుల్ని స్వదేశం తీసుకుని రావడానికి 'ఆపరేషన్ కావేరి' కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం ప్రారంభించింది. తొలుత సూడాన్ నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా నగరానికి తీసుకొచ్చి అక్కడ నుంచి భారత్‌కు తీసుకొస్తున్నారు. ఈ నెల 26న తొలి దశలో 360 మందిని, ఈ నెల 27న రెండో దశలో 246 మందిని స్వదేశానికి తీసుకొచ్చారు.

ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

చాలానే ఉందన్నారు. ఎన్‌టిఆర్ నటించిన పాతాళభైరవినే తను చూసిన తొలిచిత్రం అని చెప్పారు. తామిద్దరం టైగర్ అనే చిత్రంలో నటించామని అన్నారు. తెలుగు ప్రజలు ఎన్‌టిఆర్‌ను బాలకృష్ణలో చూసుకుని ఆదరిస్తున్నారని చెప్పారు. ఈ సభను చూస్తుంటే రాజకీయాలు మాట్లాడాలనిపిస్తోందని, అనుభవం మాత్రం మాట్లాడొద్దని చెబుతోందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అని ప్రశంసలు కురిపించారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు గెలిస్తే దేశంలో ఎపి మొదటి స్థానంలో ఉంటుందని చెప్పారు. ఎన్‌టిఆర్ లిటరేచర్, సావనీయర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 'ఎన్‌టిఆర్ చారిత్రక ప్రసంగాలు', 'అసెంబ్లీ ప్రసంగాలు' పుస్తకాలను చంద్రబాబు నాయుడు, రజినీకాంత్ ఆవిష్కరించారు. సీనియర్ జర్నలిస్టు ఎస్ వెంకటనారాయణ, ఎన్‌టిఆర్ కుమార్తె లోకేశ్వరి, నిర్వహణ కమిటీ ఛైర్మన్ టిడి జనార్ధన్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, టిడిపి నాయకులు నిమ్మల రామానాయుడు, నక్కా ఆనంద్‌బాబు, మండలి బుద్ధప్రసాద్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వంగలపూడి అనిత, సంధ్యారాణి, కొనకళ్ల నారాయణ, కొల్లు రవీంద్ర, మంతెన రామరాజు, జలీల్ ఖాన్, బోండా, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎన్‌టిఆర్ కుమారులు మోహనకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రజినీకాంత్‌కు చంద్రబాబు తేనేటి విందు

శత జయంత్యుత్సవాల సభకు వచ్చిన రజినీకాంత్‌ను చంద్రబాబు తేనేటి విందుకు ఆహ్వానించారు. చంద్రబాబు తన నివాసంలో ఈ విందు ఏర్పాటు చేశారు. సభకు ముందు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి చేరుకున్న రజినీకాంత్‌కు సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, వెంకటనారాయణ కూడా ఉన్నారు.

దిక్కుతోచని అన్నదాతలు


(మొదటి పేజీ తరువాయి)

స్పష్టత రాలేదు. దీనికి సంబంధించి 48 వేల టన్నుల వరకు సేకరించాల్సి ఉంది. ధాన్యం సేకరణ లక్ష్యం, ప్రభుత్వ మార్గదర్శకాల కోసం రైతులు, జిల్లా అధికారులు ఎదురు చూస్తున్నారు.

ఆన్‌లైన్లో పేరు కనపడటం లేదంటున్నారు

మొత్తం 4.25 ఎకరాల్లో వరి సాగు చేసి ఇ–క్రాప్ చేయించాను. ఫిబ్రవరిలో 77 సెంట్ల భూమిలో పంట నూర్చి ఆర్‌బికె ద్వారా విక్రయించాను. ఇప్పుడు మిగిలిన 3.48 ఎకరాల్లో వరి నూర్చి అమ్మడానికి ఆర్‌బికె వద్దకు వెళితే ఆన్‌లైన్లో పేరు కనిపించడం లేదంటున్నారు.

–యలమర్తి చౌదరి, ధాన్యం రైతు, చిట్టూర్పు, ఘంటసాల మండలం, కృష్ణా జిల్లా



మీ కోసం

ఒకేసారి ఎక్కువ గుడ్లు పగిలిపోతే పెంకులన్నీ వేరుచేసి సొనలో కారం, ఉప్పు, అల్లం పేస్టు వేసి ఇడ్లీ కుక్కర్‌లో ఉడికించాలి. తర్వాత ముక్కలుగా చేసి ఫ్రై లేదా పులుసు పెట్టుకుంటే బాగుంటుంది.

జీవనసౌరభం

ఒక మేధావి శ్రమ ఫలితం కొన్ని లక్షల మంది సామాన్య ప్రజలకు ప్రయోజనంగా మారుతుంది.

చిలకపచ్చ కోరిక



గున్న మామిడి తోటలో కాకి ఒకటి కుటుంబంతో కలిసి హాయిగా బతుకుతుండేది. కొన్నాళ్లకు పక్క చెట్టు మీద ఒక చిలక వచ్చి చేరింది. పచ్చగా అందంగా ఉన్న చిలకను చూసి దానికి కూడా పచ్చగా అందంగా తయారవ్వాలన్న కోరిక పుట్టింది.

ఓ రోజు తన బాధను ఓ గద్దకు చెప్పుకుంది. గద్ద బాగా ఆలోచించి ఓ ఉపాయం చెప్పింది. 'ఎలాంటి వారినైనా అందంగా తయారు చెయ్యగల శక్తి నా స్నేహితుడికి ఉంది. తాను చెప్పినట్లు చేస్తే నువ్వు చిలకపచ్చగా మారతావు' అంది. ఆ మాటలకు కాకి సరేనంది. గద్ద వెంట హుషారుగా ఎగిరి వెళ్లింది.


కొద్ది దూరం వెళ్లి ఓ చెట్టుపై వాలాయి. కాకిని బయటనే ఉంచి మర్రిచెట్టు గుబురులో ఉన్న రెండో గద్ద దగ్గరకు వెళ్లింది. కొద్ది సేపటి తర్వాత బయటకు వచ్చి... 'నీవ్వు ఏమీ బాధపడకు. కొద్ది రోజుల్లో చిలకపచ్చ కాకిలా మారుస్తా' నంటూ మాయమాటలు చెప్పింది గద్ద.

అప్పటి నుంచి కాకి చేత బయట ఆహారం తెప్పించుకుంటూ చెట్టు తొర్రలోనే విశ్రాంతి తీసుకోసాగాయి గద్దలు రెండూ. కాకి చేత ఏవేవో ఆకు, పండ్ల రసాలు తాగించి పంపిస్తున్నాయి. ఆ రసాలు ఒంటికి పడక కాకి ఈకలు రాలి పోయి వికారంగా తయారయింది.

ఇదంతా గమనించిన కొంగ ఒకటి గద్దల మోసాన్ని బయటపెట్టాలనుకుంది. కాకిని చెట్టు మీదకు తీసుకెళ్లి గద్దలకు కనిపించకుండా వాటి మాటలు వినమని చెప్పింది. కాకి అమాయకత్వాన్ని వాడుకుంటూ తాము ఎలా సుఖపడుతున్నాయో చెప్పుకుని నవ్వుకోసాగాయి గద్దలు.

నిజం తెలుసుకున్న కాకి ఆ రోజు నుంచి మర్రిచెట్టు వైపు రావడం మానేసింది. ఎవరితోనో పోల్చుకోకుండా సంతృప్తిగా జీవించడం నేర్చుకుంది.

- నాగిరెడ్డి గౌతమి
బి. జె. పురం



అవి ఏవీ ?

చిన్నారులూ, పై వరుసలో ఉన్న చేపల్లో ఒకటి, కింది వరుసలో ఉన్న చేపల్లో మరొకటి ఒకే విధంగా ఉన్నాయి. అవి ఏంటో కనిపెట్టండి.

జవాబు : 2-8

నేను గీసిన బొమ్మ



మ్యాకల అశ్విత్,
6వ తరగతి,
జక్కాపూర్,
సిద్ధిపేట జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

దేశం : పరువూ ప్రతిష్ట ...!

మట్టైనా.. బురదైనా.. బరిలో నిలిచిందెవరైనా ఖాతరుచేయడం వాళ్లకు తెలియదు. తమ శక్తి సామర్థ్యాలన్నింటినీ రెండు చేతుల్లోకి తీసుకుని ఎందరో మల్లయోధులను మట్టిగరిపించారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఎన్నో బంగారు పతకాలను వశం చేసుకున్నారు. దేశానికి కీర్తిప్రతిష్టలు మోసుకొచ్చిన వారిగా వేనోళ్ల కీర్తింపబడిన వారంతా ఇప్పుడు.. ఒక్కసారిగా, ఉన్నపళంగా దేశాన్ని అప్రతిష్ట పాల్జేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎందుకని..? బరిలో దిగి పోరాడడమే కాదు.. బరి బయట.. తమపై జరిగిన లైంగిక వేధింపులకు ఎన్నాళ్లు బలౌతామని బయటికి రావడమే వారు చేసిన తప్పు. న్యాయం కోసం రోడ్డుపై బైఠాయించడమే వారు చేసిన నేరం.. దేశం.. పరువు.. ప్రతిష్ట.. పేరుతో ఎన్నాళ్లు ఈ సూటిపోటి మాటలు.. ఈసడింపు ధోరణులు.. ?



అత్యంత క్రూరంగా అత్యాచారం చేసిన నిందితులను నిర్దోషులుగా బయటికి సాగనంపినప్పుడు దేశ పరువు ఎక్కడుంది? విదేశాల నాయకులకు ఘనస్వాగతం పలికేందుకు మురికివాడలకు అడ్డుగా గోడలు కట్టినప్పుడు దేశ ప్రతిష్ట ఏమైంది? అభం శుభం తెలియని పసిపిల్లలను చిదిమేసిన కసాయిలను నెత్తినపెట్టుకుని ఊరేగినప్పుడు.. ఆత్మహత్యలు వంటి విషాదభరిత అంశాలపై జోకులు పేల్చినప్పుడు దేశం.. పరువు.. ప్రతిష్ట.. ఎక్కడ కొట్టుకుపోయాయి?



తనపై దాడి జరిగిందని చెప్పడానికే భయపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో... ఎన్నాళ్ల సంఘర్షణ ఫలితమో.. ఇంతమంది రెజ్లర్లు తమపై జరిగిన లైంగికదాడిని బయటపెట్టారు. వారికి నైతిక మద్దతు ఇవ్వాల్సిన తరుణంలో ఈ పద్ధతి సరికాదంటూ వారిని విమర్శించడం ఎంతవరకు సబబు.. నిరుపేద కుటుంబాల్లో పుట్టిన ఆడపిల్లలు ఆటలపై ఆసక్తితో క్రీడామైదానంలోకి అడుగుపెడితే అడుగడుగునా వారిని ఆంక్షలతో అదిమేస్తారా.. ఏం చేసినా నోర్మూసుకుని పడి ఉంటారులే అన్న ఈ ధోరణి ఇంకెన్నాళ్లు..?

ఒలింపిక్ విజేతలు వినేష్ ఫోగట్, భజరంగ్ పునియా, సాక్షి మాలిక్ నేతృత్వంలో ఓ బృందం తాము పలుమార్లు లైంగిక వేధింపులకు గురయ్యామని ఫిర్యాదు చేస్తే ఇంతవరకు దానిపై చర్య తీసుకోకపోవడంలో దేశ పరువు ఎక్కడ కూలబడిపోయింది? పైగా నెలల తరబడి న్యాయం కోసం పోరాడుతుంటే పరువు తీసేస్తున్నారని గగ్గోలు పెడుతున్నారు. మూడు నెలల క్రితం ఇచ్చిన ఫిర్యాదును గాలికొదిలేస్తే దేశ పరువుకేమీ నష్టం లేదా? 'బేటీ బచావో.. బేటీ పడావో..' నినాదాలు ఇవ్వడం కాదు.. మా ఫిర్యాదులపై స్పందించండంటూ దేశ ప్రధానిని బహిరంగంగా కోరడం బరితెగింపు కాదు.. వారి ఆవేదన తీవ్రత అది.



ఇప్పుడు ఇంత తీవ్ర ఆరోపణలు చేసినా.. సుప్రీం జోక్యంతో గాని, మూడునెలల తరువాత సదరు నిందితుడిపై ఎఫ్‌ఐఆర్ నమోదుకు సిద్ధం కాలేదు. సమస్య ఉందని చెప్పినప్పుడు ముసలికన్నీరు కార్చిన కమిటీ సభ్యులు ఆ తరువాత చర్యలు తీసుకోవడంలో ఇంత జాప్యం ఎందుకు చేశారు?

'దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చిన ప్రముఖ వ్యక్తులమైన మేము ఇచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపైనే ఇంతటి నిర్లక్ష్యం వహిస్తుంటే.. ఇక సాధారణ మహిళల సంగతేంటని ఆ రెజ్లర్లు అడుగుతున్న ప్రశ్నలకు దేశం పరువు పోదు.. 'అతను బాహుబలి.. అతనిపై ఇప్పటికే 84 కేసులు ఉన్నాయి. అంతటి వ్యక్తికి ఎదురు నిలుస్తున్నారా? అసలు కేసు ఎవరిపై పెడుతున్నారో మీకు తెలుసా.. మీ అందరి పేర్లు మా దగ్గర ఉన్నాయి.. మిమ్మల్ని వదిలిపెట్టం' అన్న బెదిరింపులు ఇవ్వడంలోనే దేశం పరువు గంగలో కొట్టుకుపోయింది. ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించి, ఎందరికో ఆదర్శప్రాయమైన పరుగుల రాణి పిటి ఉష తన తోటి అథ్లెట్లను 'దేశ పరువు తీసేస్తున్నారంటూ' దారుణంగా అవమానించడం వెనుక ఎన్నాళ్ల నుండో సమాజంలో పేరుకుపోయిన భావజాలం దాగుంది.



ఈ మధ్య కాలంలో ఇటువంటి ధోరణి బాగా కనబడుతోంది. అన్యాయం జరిగిందనో.. అక్రమం చేశారనో.. న్యాయం కోసమో.. నిజాన్ని బయటపెట్టడమో చేస్తే చాలు.. దేశ పరువుకు ముడిపెడుతున్నారు. మొన్న తమిళనాడు కళాక్షేత్రంలో నర్తకీమణులు తమపై లైంగిక దాడులకు పాల్పడిన వైస్ ఛాన్సెలర్‌పై చర్యలు తీసుకునేవరకు పోరాడారు. అప్పుడు కూడా కళాక్షేత్రం పరువు తీసేస్తున్నారని కొంతమంది ప్రబుద్ధులు గగ్గోలు పెట్టారు. చాన్నాళ్ల క్రితం 'మీటూ' ఉద్యమం అప్పుడు కూడా ఎంతోమంది ప్రముఖ వ్యక్తులపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చినప్పుడు కూడా ఇదే ధోరణి కనిపించింది.

అసలు వేధింపులే జరగలేదని బుకాయించిన వారు కూడా ఉన్నారు. ఎన్నో బెదిరింపులు, దాడులను లెక్క చేయకుండా న్యాయం జరిగేవరకు పోరాడిన బాధితులను అవమానిస్తూ.. వారిని మానసికంగా కుంగదీసేలా దేశ పరువుకు ముడిపెట్టారు.

అసలు దేశం.. పరువు.. ప్రతిష్ట అంటే ఏంటి..? ఎక్కడి నుంచి వస్తాయి? పరువు.. ప్రతిష్టలంటే.. ఆభరణాలుగా అలకరించుకునేవి కావు. దేశంలో ప్రతి పౌరుడికి సామాజిక, నైతిక భద్రత ఇవ్వడంలోనే దేశ పరువు నిలబడుతుంది. ప్రతి వ్యక్తీ, తన హక్కులను స్వేచ్ఛగా అనుభవించడంలోనే దేశ ప్రతిష్ట కనబడుతుంది. దేశ జనాభా అన్యాయానికి గురవ్వకుండా, అక్రమానికి బలవ్వకుండా కాపాడడంలోనే దేశ గౌరవం ఇనుమడిస్తుంది. దేశమంటే మట్టి కాదు; మనుషులు. పరువు పోవడం అన్నా, ప్రతిష్ట పెరగడం అన్నా మనుషుల ద్వారానే, మనుషుల చేతనే, మనుషుల కొరకే!



'మార్క్ ఆంథోని' ట్రైలర్ అదుర్స్

హీరో విశాల్, అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో చేస్తున్న కొత్త చిత్రం 'మార్క్ ఆంథోని'. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. టైం ట్రావెల్ కాన్సెప్ట్‌తో సినిమా తెరకెక్కినట్లు టీజర్‌తోనే మేకర్స్ స్పష్టం చేశారు. చిరంజీవి ఫోన్ అని చూపిస్తూ కాలాన్ని, సమయాన్ని మార్చగలిగే ఫోన్ ఇదని టీజర్‌లో వెల్లడించారు. అయితే అది గ్యాంగ్‌స్టర్ ముఠాలో మెయిన్ అయిన విశాల్, ఎస్.జే సూర్యలకు ఇది దొరకకూడదని మిగతా గ్యాంగ్‌స్టర్లు అనుకోవడం టీజర్‌లో చూపించారు. విశాల్ రెండు విభిన్న గెటప్స్‌లో అదరగొట్టాడు. ముఖ్యంగా 80లో పీరియడ్‌లో ఉన్న కాస్ట్యూమ్స్ కాస్త ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తున్నాయి. కామెడీ కూడా కనిపిస్తుంది. జీ.వి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో విశాల్‌కు జోడీగా రీతూవర్మ, అభినయ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. తమిళంతో పాటు, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను రూపొందించనున్నారు.



'ఖుషి' సమంత స్పెషల్ లుక్

సమంత, విజయ్ దేవరకొండ జంటగా నటిస్తున్న 'ఖుషి' సినిమా నుండి తాజాగా సమంత స్పెషల్ లుక్ విడుదల చేశారు. శుక్రవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఈ పోస్టర్‌లో ఐడీ కార్డుతో స్టూడెంట్ గెటప్‌లో సమంత కనిపిస్తోంది. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ 1న ఈ సినిమాను విడుదల చేయనున్నారు.

68వ ఫిల్మ్‌ఫేర్‌లో గంగూబాయి హవా




68వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో 'గంగూబాయ్ కథియావాడి, 'బదాయ్ దో' అవార్డులను గెలుచుకున్నాయి. అలియా భట్ నటించిన 'గంగూబాయి కథియావాడి' చిత్రం వివిధ విభాగాల్లో ఏకంగా పది అవార్డులను సొంతం చేసుకుంది. ఈ చిత్రం తర్వాత అత్యధిక అవార్డులను 'బదాయ్ దో' మూవీ సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ హోస్ట్‌గా వ్యవహరించారు. ఈ వేడుకకు ఆలియాభట్, జాన్వీకపూర్, భూమి పెడ్నేకర్, పూజాహెగ్డే, ఫాతిమా సనా ఖాన్, దియా మీర్జా, రకుల్ ప్రీత్‌సింగ్, సన్నీలియో వంటి పలువురు తారలు హాజరయ్యారు. ఉత్తమ నటుడిగా రాజ్‌కుమార్ రావ్, ఉత్తమ నటిగా అలియాభట్ నిలిచారు.

'ఓజీ' షూటింగ్‌లో ప్రకాష్‌రాజ్



పవన్ కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఓజీ'. పవన్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ముంబైలో ప్రారంభమైంది. షూటింగ్‌లో ప్రకాష్ రాజ్ జాయినైనట్లు చిత్రబృందం వెల్లడించింది. ఇందులో ఆయన కీలకపాత్ర పోషిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తుంది. దానయ్య ఈ సినిమాకు ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ సినిమా కోసం పవన్ వరసగా 60 రోజులు షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇక ఈ ఏడాది చివరి కల్లా టాకీ పార్ట్ పూర్తి చేసి వచ్చే ఏడాది ప్రథమార్థంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

జాస్మిన్‌గా ఆండ్రియా



తమిళ నటి ఆండ్రియా, వెంకటేష్ హీరోగా నటిస్తున్న 'సైంధవ్'లో కీలక పాత్ర పోషిస్తుంది. కాగా తాజాగా ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో ఆండ్రియా జాస్మిన్ పాత్రలో నటించనుంది. చేతిలో గన్ను పట్టుకుని ఇంటెన్సివ్‌గా చూస్తున్న పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఇన్నేళ్ల తర్వాత ఆండ్రియా తెలుగు సినిమా చేయనుండటంతో ఆమె ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఆండ్రియా తెలుగు ప్రేక్షకులకు సింగర్‌గానే ఎక్కువగా దగ్గరైంది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాను సైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. నిహారిక ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నాడు. వెంకటేష్‌కు జోడీగా రుహానీ శర్మ, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు.

48 గంటలు బ్రేక్ లేకుండా పనిచేశాం..



'ఈ సినిమా కోసం మొత్తం 75 రోజులు పనిచేస్తే అందులో 55 రోజులు నైట్ షూట్లే ఉంటాయి. ఓ సందర్భంలో 48 గంటల పాటు ఎలాంటి బ్రేక్ లేకుండా పనిచేశాం. ఇదొక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్. ఇందులో నా పాత్ర పూర్తి స్థాయిలో ఉంటుంది. నరేష్‌తో పాటు కథలోనే సాగిపోతుంది. ఎక్కడా డీవియేషన్ ఉండదు. పాత్ర కోసం సెట్స్‌కి వచ్చే ముందు చాలా హోమ్ వర్క్ చేసాను. కాలేజీ అమ్మాయిగా కనిపించినప్పుడు.. ఓ భర్తకి భార్య రోల్ పోషించినప్పుడు.. ఓ బిడ్డకు తల్లిగా కనిపించినప్పుడు ఆలోచనలు.. హావభావాల్లో స్పష్టమైన తేడాలుంటాయి. వాటన్నింటిపై ప్రత్యేక దృష్టి పెట్టి.. ఎంతో జాగ్రత్తగా చేసాను. కారు సీన్ రియల్ స్టంట్. అప్పుడు పెద్ద ప్రమాదం జరిగింది. అప్పుడే నరేష్ గాయపడ్డారు. నేను కిందపడ్డాను. ప్రమాదంతో నిండిన ఎపిసోడ్ అయినా అది మంచి అనుభవంగా మిగిలిపోయిందని' అంటున్నారు 'ఉగ్రం' సినిమా హీరోయిన్ మిర్నా మీనన్. ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా తాజాగా ఆమె ఈ సినిమా విశేషాలపై పైవిధంగా స్పందించారు.

120బంతుల్లో.. 257పరుగులు

- ఐపిఎల్‌లో రెండో అత్యధిక స్కోర్ నమోదు
- పంజాబ్‌పై 56పరుగుల తేడాతో లక్నో గెలుపు



మొహాలీ: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో లక్నో బ్యాటర్స్ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. మేయర్స్(54; 24బంతుల్లో 7ఫోర్లు, 4సిక్సర్లు), స్టొయినీస్(72; 40బంతుల్లో 6ఫోర్లు, 5సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 257పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో పంజాబ్ కింగ్స్ జట్టు 19.5ఓవర్లలో 201పరుగులకు ఆలౌటైంది. దీంతో లక్నో జట్టు 56పరుగుల తేడాతో గెలిచింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. ఫోర్లు, సిక్స్‌లతో మొహాలీ స్టేడియాన్ని హోరెత్తించారు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేయడంతో పాటు ఐపిఎల్‌లో రెండో అత్యధిక స్కోర్‌ను లక్నో జట్టు చేసింది. స్టోయినిస్, ఓపెనర్ కైల్ మేయర్స్, నికోలస్ పూరన్(45; 19బంతుల్లో 7ఫోర్లు, సిక్సర్) పంజాబ్ బౌలర్లను ఉతికారేశారు. ఆయుష్ బదొని(43) మెరుపు బ్యాటింగ్ తోడయ్యింది. అర్ష్‌దీప్ సింగ్ వేసిన 20వ ఓవర్లో దీపక్ హుడా(11) ఫోర్ కొట్టాడు. నాలుగో బంతికి షాట్ ఆడబోయి నికోలస్ పూరన్(45) ఎల్బీగా ఔటయ్యాడు. కనాల్ పాండ్యా(5) బౌండరీ బాదాడు. దాంతో, లక్నో ఐదు వికెట్ల నష్టానికి 257 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో రబాడ రెండు వికెట్లు తీశాడు. సామ్ కరన్, లివింగ్‌స్టోన్, అర్ష్‌దీప్ సింగ్ తలా ఒక వికెట్ తీశారు.

ఛేదనలో పంజాబ్‌కు మిడిలార్డర్ బ్యాటర్ అథర్వ థాడే(66) అర్ధసెంచరీకి తోడు సికిందర్ రాజా(36) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. యశ్ ఠాకూర్‌కు నాలుగు, నవీన్ ఉల్ హక్‌కు మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్టొయినీస్‌కు లభించింది. ఈ గెలుపుతో లక్నో జట్టు పాయింట్ల పట్టికలో రెండోస్థానానికి ఎగబాకింది.

పాయింట్ల పట్టిక

ఫ్రాంచైజీ	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	8	5	3	10	+0.93
లక్నో	8	5	3	10	+0.84
గుజరాత్	7	5	2	10	+0.58
చెన్నై	8	5	3	10	+0.37
బెంగళూరు	8	4	4	8	-0.13
పంజాబ్	8	4	4	8	-0.51
కోల్‌కతా	8	3	5	6	-0.02
ముంబయి	7	3	4	6	-0.62
హైదరాబాద్	7	2	5	4	-0.72
ఢిల్లీ	7	2	5	4	-0.96

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్



ఐపిఎల్‌లో నేడు..

కోల్‌కతా × గుజరాత్
(వేదిక: కోల్‌కతా; రా.3.30గం॥లకు)
ఢిల్లీ × సన్‌రైజర్స్
(వేదిక: ఢిల్లీ, రా.7.30గం॥లకు)



శ్రీలంక క్లీన్‌స్వీప్

ఐర్లాండ్‌పై రెండోటెస్ట్‌లో ఇన్నింగ్స్ 10పరుగుల తేడాతో గెలుపు

గాలే: రెండోటెస్ట్‌లోనూ శ్రీలంక గెలిచి టెస్ట్ రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 2 వికెట్ల నష్టానికి 54పరుగులతో ఐదో, చివరిరోజు ఆటను కొనసాగించిన ఐర్లాండ్ జట్టు 202 పరుగులకు ఆలౌటైంది. టెక్కర్(85), కెప్టెన్ ఆండ్రూ(46) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. రమేశ్ మెండీస్‌కమైదు, ఫెర్నాండోకు మూడు, జయసూరియకు రెండు వికెట్లు దక్కాయి. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 3వికెట్ల నష్టానికి 704పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేయగా.. ఐర్లాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 492పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ప్రభాత్ జయసూరియకు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ కుశాల్ మెండీస్‌కు లభించాయి. తొలిటెస్ట్‌లో శ్రీలంక జట్టు ఇన్నింగ్స్ 280పరుగుల తేడాతో ఐర్లాండ్‌పై గెలిచిన సంగతి తెలిసిందే.

సెమీస్‌కు చిరాగ్-సాత్విక్ జోడీ

క్వార్టర్స్‌లో ఓడిన సింధు, ప్రణయ్



దుబాయ్: ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల డబుల్స్‌లో చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి జోడీ సెమీస్‌కు దూసుకెళ్లగా.. సింగిల్స్ విభాగంలో భారత్ పోరు ముగిసింది. క్వార్టర్స్‌కు చేరి ఆశలు రేపిన పివి సింధు, హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ ఓటమిపాలయ్యారు. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్‌లో 8వ సీడ్ పివి సింధు 21-18, 5-21, 9-21తో 2వ సీడ్, కొరియాకు చెందిన సన్-యు-యంగ్ చేతిలో పోరాడి ఓడింది. తొలి సెట్‌ను కైవసం చేసుకున్న సింధు.. రెండు, మూడు సెట్‌లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఇక పురుషుల సింగిల్స్‌లో 8వ సీడ్ ప్రణయ్ రాయ్ 11-21, 9-13తో సునేయమ(జపాన్) చేతిలో వెనుకబడి ఉన్న దశలో గాయంతో మ్యాచ్ నుంచి వైదొలిగాడు. దీంతో సునేయమ విజేతగా నిలిచి సెమీస్‌కు చేరాడు. ఇక పురుషుల డబుల్స్‌లో చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ జోడీ 21-11, 21-12తో కేవలం 30 నిమిషాల్లోనే ఇండోనేషియా జోడీని చిత్తుచేసింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్-సిక్కిరెడ్డి జోడీ 18-21, 21-19, 15-21తో ఇండోనేషియా జోడీ చేతిలో పోరాడి ఓటమిపాలైంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68